ఆదివారం
గత వారం పై వరాన్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విద్యార్థులకు ఐబి సిలబస్ 2లో

షెడ్యూలు ప్రకారమే రాష్ట్రంలో ఎన్నికలు: మంత్రి అమర్నాథ్ 6లో

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

21-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 232, పేజీలు : 10+4 వెల : 6.50

## 33% 'నారీశక్తి'కి

# లోక్‌సభ ఆమోదం



**బిల్లుకు అనుకూలం - 454; వ్యతిరేకం - 2**

- కొత్త పార్లమెంటులో పాసైన తొలి చరిత్రాత్మక బిల్లు
- ఎనిమిది గంటలుపైగా సాగిన సుదీర్ఘ చర్చ
- మూడు దశాబ్దాలుపైగా పెండింగ్‌లో మహిళా రిజర్వేషన్
- ఒబిసి కోటా కోసం విపక్షాల పట్టు
- ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరిన అమిత్‌షా
- ఇక రాజ్యసభ ముందుకు బిల్లు
- డీలిమిటేషన్ తర్వాతే 33% రిజర్వేషన్ అమలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** మూడుదశాబ్దాలుగా అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లపై ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగసవరణ బిల్లుకు లోక్‌సభలో మెజార్టీ ఎంపిలు ఆమోదం తెలిపారు. నారీశక్తి వందన్ అధినియం 2023 పేరిట ప్రవేశపెట్టిన ఈబిల్లుపై చర్చలో సుమారు 60మందికిపైగా ఎంపిలు పాల్గొన్నారు. ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం ఈబిల్లును ఆమోదించినట్లు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాప్రకటించారు. కొత్తపార్లమెంటు భవనంలోజరిగిన మొట్టమొదటి లోక్‌సభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన తొలి బిల్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు 454మంది ఎంపిలు అనుకూలంగాను ఇద్దరు మాత్రమే వ్యతిరేకంగాను ఓట్లువేసారు. దీనితో ఈ చరిత్రాత్మక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లయింది. ఈ బిల్లుపై మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులను సభ్యులందరికీ అందించారు. ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్‌కుమార్‌సింగ్ సభ్యులందరికీ వివరించారు. బిల్లుకు మద్దతిస్తున్నట్లయితే ఎస్ అని ఆకుపచ్చ స్లిప్‌పై రాయాలి. వ్యతిరేకిస్తే ఎరుపురంగు స్లిప్‌పై నో అని రాయాలని చెప్పారు. తర్వాత జరిగిన ఓటింగ్‌లో మొత్తం 454 మంది సభ్యులు బిల్లుకు మద్దతిచ్చారు. ఓటింగ్‌కు కొద్దిసేపటిముందే ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభలోకి వచ్చారు. అంతకుముందు న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌లోక్‌సభలో బిల్లునుప్రవేశపెట్టారు. ఈ బిల్లుతోపాటే రాజ్యాంగసవరణ బిల్లును కూడాప్రవేశపెట్టి మంత్రి బిల్లు ఆవశ్యకతను వివరించారు. ప్రతిపక్షాల పరంగా బిల్లుపై చర్చను ప్రారంభించిన సోనియా గాంధీ ఈబిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమద్దతు ఇస్తోందని, దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ కలలు నేటికి సాకారం అయ్యాయని చెప్పారు. ఒబిసికేటగిరి మహిళలకు కూడా ఈ రిజర్వేషన్‌లో భాగం చేయాలని డిమాండ్ చేసారు.అంతకుముందు డిఎంకె నుంచి కణిమోజి, ఎన్సీపీనుంచి సుప్రియా సూలే, టిఎంసినుంచి

≫2

### నెరవేరిన రాజీవ్ కల

#### - బిల్లుపై సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో బుధవారం చర్చ సాగింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ దీనిపై చర్చను మొదలుపెట్టి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున

≫2

## ప్రభుత్వ ఉద్యోగులకు

# జిపిఎస్ అమలు

**పదవీ విరమణ నాటికి ఇంటిస్థలం కేటాయింపు**

**రాష్ట్ర కేబినెట్ సంచలన నిర్ణయం**

**జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సావాకం పేరుతో కొత్త పథకం**

**పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం**

**బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇంటిస్థలం మంజూరు**

**వైద్యవిధాన పరిషత్ సవరణ బిల్లుకు ఓకే**

**కురుపాం ఇంజినీరింగ్ కళాశాలల్లో 50శాతం సీట్లు గిరిజనులకే**

**వైద్యరంగంలో జీరో వేకెన్సీ పాలసీ అమలు: సిఎం జగన్**



**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సంచలనాత్మక నిర్ణయాలను తీసుకుంది. సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం ఎపి కేబినెట్ ఇంచుమించు 50వరకు అజెండా అంశాలు ప్రధానంగా చర్చించి.పలు తీర్మానాలను ఆమోదించింది.ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎస్ అమలుతో పాటు పలువరాలు,సివిల్స్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన వారికి రూ.50వేలు,మెయిన్స్ ఉత్తీర్ణులైతే రూ.లక్ష వరకు ఇవ్వాలని నిర్ణయించారు.ఇందు కోసం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది.ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం కచ్చితంగా పెన్షన్ అమలు చేసే విధంగా జిపిఎస్‌ను కేబినేట్ ఆమోదించింది.ఈ విధానాన్ని అనుసరించి ఉద్యోగి పదవి విరమణ చేసే నాటికి ఇంటి స్థలం లేని వారికి తప్పనిసరిగా నివేశ స్థలం కేటాయింపును ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుంది.రిటైర్ట్ ఉద్యోగులకు,వారి పిల్లలు కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారు.పిల్లల చదువులు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఉండి ప్రయోజనాలు అందే విధంగా చర్యలు తీసుకుంటుంది. ఇందుకు మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలి

≫2

## ఆర్డీఎఫ్, మావోయిస్టులపై

# మరో యేడాది నిషేధం

**గుంటూరు, వైజాగ్ జిజిహెచ్‌లలో 350 పోస్టుల భర్తీ**

**రాష్ట్ర సమాచార మంత్రి చెల్లుబోయిన వేణు**



సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన వేణు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంవలో ఆర్డీఎఫ్, కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టుపై మరో ఏడాదిపాటు నిషేధాన్ని విధించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్(వేణు) తెలిపారు. క్యాన్సర్ రోగులకు మరింత మెరుగైన,అత్యాధునీక వైద్యసేవలను అందించేందుకు వీలుగా గుంటూరు, విశాఖ ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు, గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టు కార్యక్రమాలను ప్రభుత్వం కంట్రోలు చేసిందన్నారు. ఆ సంస్థ రిక్రూట్‌మెంట్‌లు లేవన్నారు. ఆ పార్టీప్రభావం పూర్తిగా నియంత్రించేందుకు వీలుగా ఈ పార్టీపై నిషేదాన్ని పొడిగించామన్నారు. సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎపి స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) బిల్లుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు.

గుంటూరు,వైజాగ్ జిజిహెచ్‌లో 350 పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు.గత ప్రభుత్వం విధానాల కారణంగా వైద్య,ఆరోగ్యసేవ రంగాల్లో సేవలు నిర్వీర్యం అయ్యాయన్నారు.ఆరోగ్యశ్రీతో పాటు పలు ప్రయోజనాలు రోగులకు అందలేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యరంగంలో పలు సంస్కరణలను తెచ్చిందన్నారు. ఇంటికి అతి సమీపంలో వైద్యసేవలను అందిస్తూ విలేజ్‌క్లినిక్‌లు అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.అంతే కాకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటి ముంగిటకే వైద్య సేవలు మరింత విస్తృతం కానున్నాయన్నారు.53వేల ఉద్యోగాలను వైద్య,ఆరోగ్యశాఖలో ఇప్పటి వరకు ఇచ్చామన్నారు.ఒక్క ఖాళీలేకుండా నిర్ణయం తీసుకున్నామన్నారు.

కాకినాడ బల్క్ డ్రగ్ పార్కును నక్కపల్లిలో ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు.కేంద్రం సూచించిన స్థలంలో ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు, ఎపిహైకోర్టులో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ఆమోదం మంత్రి వర్గంలో లభించిందన్నారు. ఎపి జీఎస్టీ

≫2

## దసరా నుంచే

# 'విశాఖ పాలన'

### స్పష్టం చేసిన సిఎం జగన్

### 'జమిలి'పై కేంద్రానికి మద్దతు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో పరిపాలనా రాజధాని అంశంపై సిఎం జగన్ స్పష్టత నిచ్చారు.దసరా నుంచి కార్య నిర్వాహక రాజధాని వ్యవహారాలు అమలులోకి వస్తాయని వెల్లడించారు.ఈ సారి విజయదశమికి వైజాగ్‌నుంచి తన కార్యకలపాలు ఆరంభమవుతాయని తెలిపారు. విశాఖ నుంచి తన విధులు నిర్వహిస్తానని సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. ఇది ఎప్పుడనే అంశంపై సందిగ్ధత కొనసాగింది. బుధవారం తన అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో సిఎం జగన్ మాట్లాడుతూ విశాఖనుంచి దసరానుంచి తన కార్యక్రమాలను నిర్వహిస్తానని స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి విశాఖలో కార్యాలయాల నిర్ధారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.వన్ నేషన్,వన్ ఎలక్షన్‌పై సిఎం జగన్ స్పందిస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మంత్రులను ఆదేశించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంపై సిఎం జగన్ మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా చంద్రబాబు అవినీతి స్కాంలపై చర్చిద్దామని స్పష్టం చేసారు.

అసెంబ్లీ సమావేశాలను అందరు సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. జమిలీ ఎన్నికలు వచ్చినా పర్వాలేదు. అలాగైనా ఎన్నికలు వచ్చే ఏడాది ఉంటాయోమో, ఆదిశలో కష్టపడండి, మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు.జనంతో కలిసి ఉండటానికి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి.మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు. గడప,గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచివచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచి చొరవ

≫2




## నేటినుంచి

# అసెంబ్లీ

**విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతాయి.ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి అయిదురోజుల పాటు ఈ సమావేశాలు జరుగనున్నాయి.ఈ సమావేశాలు నిర్ణయించాలనే విషయంపై బిఎసి సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ, శాసన మండలి ఉదయం తొమ్మిదిగంటలకే ప్రారంభమవుతాయి. జిపిఎస్‌తో సహా వివిధ కీలక బిల్లులపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.ఇప్పటికే ఈ సమావేశంలో ప్రతిపాదించి,ఆమోదించే అంశాలకు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్

≫2


## చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై

# తీర్పు నేటికి వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబును తమకు అయిదురోజుల పాటు విచారించేందుకు తమ కస్టడీకి అప్పగించాలన్న సిఐడి పిటిషన్‌పై తీర్పును విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 21వ తేది ఉదయం 11.30గంటలకు వెల్లడించనున్నది.ఈ కస్టడీ పిటిషన్‌పై బుధవారం ఎసిబి కోర్టు విచారణ నిర్వహించింది. చంద్రబాబు, సిఐడి తరుపు న్యాయవాదులు సుదీర్ఘసమయం పాటు కోర్టులో తమ,తమ వాదనలు విన్పించారు. వాదనలు పూర్తయిన తరువాత తీర్పును గురువారం ప్రకటిస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధించి అన్ని కీలకాధారాలున్నాయని సిఐడి తరఫున ఎఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఎసిబి కోర్టులో వాదనలు విన్పించారు.ఈ కేసుతో ప్రమేయంఉన్న ప్రతి ఒక్కరిని మరింత విచారించాల్సి వుంది. ఈకేసులో రికవరీకంటే కుట్ర కోణాన్ని వెలికి తీయడం ముఖ్యం,ఇందుకు చంద్రబాబును కస్టడీలోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారిస్తేనే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఎఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వివరించారు.చంద్రబాబు తరఫున సిద్ధార్ధ్ లూథ్రా, సిద్ధార్ద్ అగర్వాల్‌లు కోర్టులో తమ వాదనలు విన్పించారు. చంద్రబాబును కోర్టులో హాజరు పరిచిన సెప్టెంబరు10న సీఐడీ కస్టడీ కోరలేదన్నారు.మరుసటి రోజు అంటే సెప్టెంబర్11న కస్టడీకి

≫2



చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్, ప్రజ్ఞాన్

## రేపు చందమామకు

# సూర్యోదయం

### మన రోవర్, ల్యాండర్‌లు నిద్ర లేస్తాయా?

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** జాబిల్లిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగించిన చంద్రయాన్-3 సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టనుందా?. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన శివశక్తి పాయింట్ వద్ద మన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు మేల్కొంటాయా? అన్నది ఇప్పుడు ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో కీలక ఘట్టంగా మారింది. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగడంతోనే మనం అంతరిక్ష పరిశోధనలో సరికొత్త రికార్డు సాధించాం. ఒక లూనార్ డే అంటే 14 రోజుల పాటు జాబిల్లి దక్షిణ ధ్రువం మీద చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఎంతో విలువైన సమాచారాన్ని అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందజేశాయి. అయితే 14 రోజుల అనంతరం చంద్రునిపై చీకటి రోజు రావడంతో ల్యాండర్, రోవర్‌లను నిద్రావస్థలోకి చేర్చారు. మరో లూనార్‌డే అంటే 15 రోజుల చంద్రుడిపై చీకటి రోజు మరో కొన్ని గంటల్లో ముగియనుంది. శుక్రవారం ఈ ఆసక్తికర సంఘటనల కోసం ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఎదురు చూస్తున్నారు. చంద్రుని మీద నిద్రపోతున్న చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్‌ను, ప్రజ్ఞాన్ రోవర్‌ను మళ్లీ నిద్ర లేపేందుకు భారత అంతరిక్ష పరిశోశన సంస్థ ప్రయత్నించనుంది. దీనితో సెప్టెంబర్ 22న చంద్రునిపై సూర్యోదయం కోసం భారత శాస్త్రవేత్తలు ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. మరో 14 రోజుల పాటు ఈ రెండు అన్నదమ్ముల వంటి పరికరాలు పనిచేస్తే అది ఒక సరికొత్త చరిత్ర కానుండగా, మరింత విలువైన సమాచారాన్ని భూకేంద్రాలకు అందించే అవకాశం ఉంది. అలా కాకుండా ఉంటే చంద్రుని దక్షిణ ధ్రువంపై మన ప్రజ్ఞాన్, విక్రమ్‌లు భారతరాయబారులుగా అక్కడే ఉండిపోతాయి.

≫2



## తిరుమలలో మరో

# చిరుత బందీ

### నడకదారిలో మళ్లీ ఎలుగుబంటి సంచారం

**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో బుధవారం ఉదయం మళ్లీ ఓ చిరుత బందీ అయ్యింది. ఇప్పటికే పట్టుబడిన ఐదు చిరుతల్లో రెండింటిని రెండు రోజుల క్రిందట వదలిపెట్టిన విషయం విదితమే. మరో మూడు చిరుతలు తిరుపతి ఎస్వీజూలో ఉన్నాయి. కాగా గత నెలలో తిరుమలకు వస్తున్న ఆరేళ్ల లక్షిత బాలికపై దాడిచేసి, దారుణంగా చంపితినిన ఘటనాస్థలిలోనే ఈ చిరుతను ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులు బుధ

≫2



మహిళాబిల్లు లోక్‌సభ ఆమోదం పొందడంతో పాట్నాలో బిజెపి మహిళా మోర్చా కార్యకర్తల ఆనందోత్సాహాలు



మహిళాబిల్లు ఆమోదంతో ఢిల్లీలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సంబరాల దృశ్యం

# లోక్‌సభ ఆమోదం

కాకోలిఘోష్ దస్తీదార్, తదితరులు ఈ బిల్లును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్దిపొందేందుకు మాత్రమే ఇపుడు హడావిడిగా తీసుకువచ్చారని, 2014నుంచి అధికారంలో ఉన్న బిజెపి అప్పుడే ఎందుకు తీసుకురాలేకపోయిందని ప్రశ్నలు సంధించారు. అలాగే ఒబిసి కేటగిరీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ రూపొందించాలని డిమాండ్‌చేసారు. ప్రతిపక్ష మహిళా సభ్యులు సంధించిన విమర్శలకు కేంద్రమంత్రి స్మృతి ఇరాని జవాబిచ్చారు. యుపిఎ ప్రభుత్వం 2010లో ఈ బిల్లును ప్రవేశపెట్టినా విఫలం అయిందని, అయినా మాదే విజయం అని చెపుతుంటారని, ఈ బిల్లు ఎప్పుడు వచ్చినా ఆ బిల్లు మాదేనని కొందరు చెపుతుంటారని స్మృతి ఇరాని పేర్కొన్నారు. కులాలవారీగా కోటా డిమాండ్‌చేసిన కాంగ్రెస్ దేశాన్ని పక్కదోవ పట్టించాలనిచూస్తోందని అన్నారు.

బిల్లుపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా విపక్షాల ప్రశ్నలకు ధీటుగా స్పందించారు. గత ప్రభుత్వాలు అమలుచేయలేనిమహిళా రిజర్వేషన్ తమ ప్రభుత్వం అమలుచేస్తోందని, దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తమ ప్రభుత్వమే మహిళా రిజర్వేషన్, మహిళా సాధికారతకు పాటుపడుతోందని, బహుశా భవిష్యత్తులోకూడా మరే పార్టీ, ప్రభుత్వం కూడా చేయలేని కార్యాచరణ బిజెపి ప్రభుత్వం అమలుచేసిందన్నారు.

ఒబిసి కోటాపై స్పందిస్తూ సాక్షాత్తూ దేశప్రధాని నరేంద్రమోడీయే ఒబీసి అభ్యర్థి అని ఒబిసిలకు ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చినప్రాధాన్యం గతంలో మరే ఇతర పార్టీ కూడా ఇవ్వలేదని విపక్ష విమర్శలను తిప్పికొట్టారు. జెడియు, ఆర్జేడి, ఎస్పీ పార్టీలప్రతినిధులు కేవలం ఓటు బ్యాంకు స్వార్థం కోసమే ఈ బిల్లును తెచ్చారని, 2024 ఎన్నికలనుంచే ఎందుకు అమలుచేయరని ప్రశ్నించారు. మహిళా సంక్షేమపం, సాధికారతపై చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లను తక్షణమే అమలులోకి తీసుకురావాలని వారు డిమాండ్‌చేసారు.

# నెరవేరిన రాజీవ్ కల

ఈ నారీ శక్తివందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ సమర్ధిస్తోంది. ఇది నాకు చాలా ఉద్వేగభరిత క్షణం ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నా భర్త రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారు. కానీ అది రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఆ తర్వాత మాజీ ప్రధాని పివి నరసింహారావు హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్లును అమల్లోకి తీసుకురాగలిగింది. దానిఫలితమే, స్థానికసంస్థల్లో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది మహిళలు ప్రాతినిధ్యం వహించగలిగారు అని సోనియా గాంధీ తెలిపారు.

ఈ బిల్లు ఆమోదం పొందాలని మేం ఆకాంక్షిస్తున్నాం. అయితే కొన్ని ఆందోళనలు కూడా ఉన్నాయి. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎంత కాలం వేచిచూడాలి. ఈ బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలి. ఆలస్యమైతే మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి. చట్టం సమర్ధ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలి అని సోనియాగాంధీ కోరారు.

# 'విశాఖ పాలన'

చూపించారన్నారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలుగుతున్నాం, ఉద్యోగుల సూచనలు, వారి తెలిపిన సవరణలకు అనుగుణంగా జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

వేల మంది ఒప్పంద ఉద్యోగులకు క్రమబద్ధీకరించామన్నారు. మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే, దానికి కారణం చేస్తామన్న పనులు 99శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.

చంద్రబాబు ఎత్తులు, జిత్తులు జనం నమ్మరన్నారు. మీరు చేయాల్సిందల్లా మనం చేసిన, చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు. వాటిని కుడా సమన వ్యయంతో తట్టుకోవాలన్నారు. స్కామ్‌ల్లో జైలుకు వెళ్లిన వారి గురించి ప్రజలకు తెలుసునన్నారు. నేరం చేసి, దానికి కుడా రాజకీయ ప్రచారం కోసం వినియోగించుకోవాలని ఆలోచించే వారికి భంగపాటు తప్పదన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 237404
2nd Prize Rs.7000/- 79785
3rd Prize Rs.3500/-
01742 05942 10426 25182 58395
59006 68667 69106 85750 91004
4th Prize Rs.200/-
0779 0959 1543 2226 2475 2739 5210
5897 6105 8141
5th Prize Rs.100/-
0488 1306 1839 3702 4216 5697 6670
7053 7953 8357
6th Prize Rs.50/-
0002 1132 2572 4197 5892 7380 8572
0052 1174 2837 4239 5977 7481 8847
0096 1403 2843 4334 6010 7692 8866
0142 1478 2903 4347 6151 7728 8993
0251 1514 3015 4397 6244 7735 9138
0279 1530 3067 4575 6247 7767 9233
0435 1886 3107 5005 6410 7848 9443
0470 1985 3245 5321 6601 7928 9595
0475 1996 3520 5409 6642 7941 9736
0642 2152 3703 5462 6722 8034 9892
0698 2181 3709 5533 6868 8061
0711 2206 3719 5535 6950 8213
0833 2366 3850 5548 7238 8226
1043 2377 3898 5757 7261 8268
1079 2408 4119 5864 7325 8400

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 486321
2nd Prize Rs.7000/- 84244
3rd Prize Rs.3500/-
04734 09522 23627 33511 39277
48098 75081 81624 92738 95332
4th Prize Rs.200/-
0470 2112 4903 7395 7614 7681 7710
7907 8046 9752
5th Prize Rs.100/-
0289 0621 1193 7337 7594 7602 8390
8603 9761 9895
6th Prize Rs.50/-
0019 1612 3261 4658 6128 7565 8877
0027 1755 3265 4686 6172 7625 8920
0154 2030 3389 4809 6268 7637 9059
0216 2054 3401 5014 6303 7686 9118
0230 2121 3540 5043 6630 7770 9205
0279 2194 3692 5044 6750 7842 9292
0347 2545 3977 5167 6875 7856 9538
0705 2679 4076 5242 6876 8126 9649
0786 2726 4205 5703 7138 8231 9731
0809 2849 4223 5723 7185 8361 9966
1048 3074 4248 5828 7251 8530
1051 3133 4259 5865 7436 8540
1065 3140 4414 5972 7462 8661
1182 3185 4448 5993 7514 8704
1468 3199 4635 6121 7539 8718

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 631953
2nd Prize Rs.7000/- 30309
3rd Prize Rs.3500/-
08962 13221 31763 39351 43983
52844 62092 68989 79117 98538
4th Prize Rs.200/-
0814 0910 1375 1492 1797 1826 3933
5953 6020 9298
5th Prize Rs.100/-
0979 1705 2492 5021 5528 5979 6252
7237 7703 8797
6th Prize Rs.50/-
0007 1895 2773 4198 6001 6979 9040
0017 1958 2853 4364 6076 7214 9126
0049 1981 3141 4385 6133 7302 9166
0434 2189 3142 4408 6141 7335 9281
0469 2243 3157 5102 6148 7374 9291
0548 2340 3255 5195 6195 7607 9595
0669 2428 3367 5305 6307 7755 9682
0681 2491 3424 5450 6366 7823 9689
0686 2498 3722 5479 6401 7883 9918
1347 2530 3764 5500 6526 8449 9939
1467 2531 3776 5622 6536 8610
1670 2571 3782 5712 6677 8852
1811 2598 3825 5884 6789 8995
1854 2753 3862 5937 6900 9013
1877 2766 3879 5949 6951 9017

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 544138
2nd Prize Rs.7000/- 20599
3rd Prize Rs.3500/-
01247 02105 20202 23482 40610
42340 55854 62648 81901 89000
4th Prize Rs.200/-
1267 1310 2325 3394 3624 4203 4671
9035 9089 9853
5th Prize Rs.100/-
0630 0746 1812 2894 3212 4036 4453
5743 7341 9765
6th Prize Rs.50/-
0105 1476 2896 4001 5351 7398 8796
0117 1513 2966 4220 5475 7446 8885
0291 1605 3109 4528 5535 7465 8949
0324 1678 3201 4627 5581 7510 8984
0415 1687 3204 4629 5636 7528 9333
0475 1935 3275 4827 5731 7666 9380
0592 2140 3298 4838 5825 7727 9510
0623 2293 3335 4850 5844 7729 9683
0945 2382 3442 4899 6149 7868 9768
0949 2502 3600 4961 6374 7948 9835
1071 2542 3627 4985 6513 8035
1123 2638 3637 5009 6601 8044
1179 2749 3725 5066 6625 8362
1377 2770 3841 5076 6661 8419
1395 2862 3905 5088 6696 8652

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 767200
2nd Prize Rs.7000/- 00441
3rd Prize Rs.3500/-
12237 15242 27921 45697 53484
62467 72429 75835 94597 95583
4th Prize Rs.200/-
0019 0151 1919 2860 3053 3742 3814
7181 7635 9105
5th Prize Rs.100/-
0528 1438 2379 4136 5238 5466 5733
6625 7322 9666
6th Prize Rs.50/-
0035 1720 3178 4281 6182 7931 8769
0266 1747 3268 4305 6467 7953 8845
0296 1888 3272 4440 6539 7970 8856
0329 1940 3333 4495 6739 8046 9318
0345 1999 3538 4612 6810 8057 9381
0352 2081 3597 4644 6908 8062 9519
0456 2172 3754 4672 7045 8085 9536
0737 2268 3756 4782 7094 8139 9579
0771 2319 3778 4821 7211 8195 9625
0929 2373 3818 5101 7617 8263 9900
1084 2408 3876 5233 7661 8293
1289 2487 3997 5354 7708 8433
1335 2493 4022 5404 7783 8557
1441 2687 4147 5561 7832 8611
1502 2697 4268 5959 7868 8653

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 638162
2nd Prize Rs.7000/- 05631
3rd Prize Rs.3500/-
03977 24759 27894 30122 33106
43359 72091 74418 98810 99378
4th Prize Rs.200/-
0901 5691 6130 6251 7224 8133 8919
9615 9774 9956
5th Prize Rs.100/-
1079 3249 4337 4634 7031 7281 7663
8070 9210 9242
6th Prize Rs.50/-
0108 1181 2913 4647 6442 7788 9056
0267 1330 2925 4710 6509 7869 9180
0300 1549 2946 4757 6526 7884 9275
0498 1592 3187 4837 6636 8008 9334
0567 1671 3374 5056 6680 8219 9498
0635 1853 3477 5125 6819 8324 9644
0660 2123 3490 5450 6824 8469 9651
0681 2150 3508 5747 6845 8569 9697
0848 2234 3695 5754 7090 8663 9762
0858 2285 3853 5878 7138 8667 9854
0933 2356 3886 5949 7311 8668
0941 2636 4019 5957 7328 8696
0964 2672 4238 6062 7422 8750
0980 2802 4355 6137 7448 8857
1114 2877 4403 6415 7711 8936

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 457438
2nd Prize Rs.7000/- 83368
3rd Prize Rs.3500/-
17019 23968 25317 28245 63509
71159 77482 78021 78144 87734
4th Prize Rs.200/-
1243 1583 3108 3895 3951 7182 9064
9431 9490 9691
5th Prize Rs.100/-
0266 3300 3752 3906 5447 6399 7127
7470 8964 9347
6th Prize Rs.50/-
0277 2357 3528 4868 6268 7577 8923
0390 2364 3578 4882 6307 7752 8946
0852 2365 3613 5023 6352 8013 8974
1066 2391 3621 5172 6429 8022 8980
1112 2435 3709 5211 6439 8097 9044
1202 2503 3898 5243 6469 8107 9192
1239 2619 3999 5269 6637 8175 9375
1275 2727 4115 5371 6714 8226 9555
1287 2728 4133 5488 6715 8441 9847
1471 2828 4249 5692 6738 8487 9913
1518 2899 4455 5946 6927 8604
1643 3056 4495 5992 6952 8693
1807 3082 4616 6048 7209 8738
1942 3294 4643 6196 7465 8795
2006 3433 4834 6200 7467 8885

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 351505
2nd Prize Rs.7000/- 75889
3rd Prize Rs.3500/-
02287 02634 20843 26015 42161
55065 55258 75739 87805 96012
4th Prize Rs.200/-
2543 2577 6148 6815 6886 7072 7778
8276 8697 9392
5th Prize Rs.100/-
0493 1231 1375 1883 3297 5544 6040
6792 8111 9289
6th Prize Rs.50/-
0076 1295 2909 4358 6468 7982 9236
0194 1324 3053 4464 6495 8057 9334
0257 1559 3058 4591 6596 8095 9360
0377 1588 3079 4603 6746 8278 9515
0400 1620 3307 4736 6869 8282 9615
0620 1707 3446 4930 6974 8352 9729
0709 1752 3457 5034 7050 8382 9851
0844 1937 3534 5160 7139 8575 9882
0885 2056 3656 5235 7171 8602 9927
0913 2073 3799 5236 7207 8665 9968
0916 2279 3856 5441 7263 8897
0987 2520 3929 5632 7369 8906
1202 2597 4020 5687 7415 8923
1229 2729 4156 6002 7797 9177
1232 2832 4259 6180 7915 9178

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 174329
2nd Prize Rs.7000/- 62148
3rd Prize Rs.3500/-
05380 14096 19250 33418 49801
64460 67572 74748 76392 87201
4th Prize Rs.200/-
0477 2094 2528 2677 3622 4701 5112
6250 8096 9916
5th Prize Rs.100/-
3066 4425 4680 4920 5545 5644 5657
6706 9663 9998
6th Prize Rs.50/-
0005 1346 2730 3942 5289 6874 8474
0029 1423 2955 4206 5378 6991 8591
0074 1701 3075 4249 5625 7028 8902
0249 1710 3175 4276 5705 7155 8955
0274 1829 3327 4288 5775 7421 9191
0379 1847 3366 4320 5819 7444 9397
0390 2281 3374 4474 5844 7525 9516
0443 2334 3438 4517 5883 7640 9595
0530 2372 3544 4673 5907 8097 9616
0658 2403 3615 4699 6124 8160 9866
0685 2419 3692 4704 6225 8182
0941 2456 3754 4864 6275 8374
1255 2604 3865 4992 6295 8376
1260 2654 3889 5154 6645 8403
1292 2676 3910 5208 6735 8466

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 647112
2nd Prize Rs.7000/- 38700
3rd Prize Rs.3500/-
07323 12062 16646 52057 53203
63828 69694 75835 89946 94470
4th Prize Rs.200/-
1489 1561 4741 4909 6354 6507 7415
7601 8600 9206
5th Prize Rs.100/-
1754 2038 4027 4248 4457 4940 5196
5827 6159 8060
6th Prize Rs.50/-
0020 1588 3361 5009 6601 7557 8940
0100 1940 3394 5366 6765 7723 8946
0192 1972 3749 5488 6813 7899 9286
0224 1979 4043 5494 6849 7957 9314
0274 2043 4062 5648 6855 7991 9381
0286 2110 4198 5766 6924 8043 9389
0367 2147 4254 5849 6983 8116 9656
0470 2189 4424 5853 7010 8210 9679
0643 2402 4449 5948 7100 8249 9956
0672 2624 4509 6127 7131 8286 9962
0693 3019 4553 6248 7301 8572
0790 3158 4686 6276 7339 8658
0811 3221 4846 6283 7404 8701
0995 3225 4898 6293 7405 8815
1013 3323 4969 6298 7435 8841

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 863208
2nd Prize Rs.7000/- 96615
3rd Prize Rs.3500/-
17822 28913 39610 41304 52123
52838 63605 63789 85234 85667
4th Prize Rs.200/-
1651 1899 2967 3643 3970 6154 6332
8116 9008 9862
5th Prize Rs.100/-
1313 3602 4239 5002 5134 5796 6836
7931 9468 9735
6th Prize Rs.50/-
0021 1490 2927 5078 6452 7773 8898
0070 1498 3237 5153 6475 7925 9114
0118 1543 3466 5260 6482 8008 9490
0142 1685 3649 5278 6489 8091 9561
0303 1703 3708 5302 6636 8158 9720
0354 1738 3747 5320 6706 8182 9751
0414 2058 3763 5348 6714 8322 9772
0462 2091 3858 5389 6987 8464 9863
0468 2484 3914 5751 7139 8476 9879
0775 2515 3956 6027 7179 8500 9998
0893 2575 4361 6073 7398 8532
1001 2637 4562 6118 7462 8613
1124 2707 4583 6132 7469 8688
1249 2798 4726 6172 7701 8716
1438 2874 4769 6416 7721 8807

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 449967
2nd Prize Rs.7000/- 73763
3rd Prize Rs.3500/-
16363 27204 27985 38415 49698
51904 62296 73512 84541 95661
4th Prize Rs.200/-
1306 2017 3989 4087 5573 6220 8179
8488 9274 9834
5th Prize Rs.100/-
0733 1960 2763 3355 3769 5172 5483
5731 6824 9298
6th Prize Rs.50/-
0127 1079 2986 4435 5905 7758 9165
0172 1209 3088 4579 6133 7860 9170
0247 1766 3103 4739 6199 7865 9194
0452 1854 3240 4772 6205 7893 9325
0525 1911 3467 4873 6266 7930 9650
0571 1963 3569 4992 6268 8049 9718
0613 1976 3745 5079 6272 8150 9733
0655 2083 3836 5081 6336 8268 9805
0718 2233 3866 5274 6445 8308 9866
0883 2600 3978 5543 6546 8373 9914
0921 2613 3992 5589 6563 8379
0936 2620 4299 5675 6587 8566
0944 2645 4311 5685 6728 8972
1041 2780 4359 5722 7040 9133
1050 2819 4426 5806 7416 9155

# సూర్యోదయం

**నిద్ర లేచే శక్తి ఉందా?**

ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు మళ్లీ నిద్ర లేచి స్లీప్ మోడ్ నుంచి యాక్టివేట్ అవుతాయా అన్నది ఇప్పటికి ప్రశ్న. అయితే వాటి బ్యాటరీలు పూర్తిగా ఛార్జ్ చేసి ఉన్న కారణంగా అది జరిగే అవకాశం లేకపోలేదని కొందరు శాస్త్రవేత్తలు ఆకాంక్షిస్తున్నారు. బ్యాటరీ కూడా పూర్తిగా ఛార్జ్ చేసి ఉందని చెబుతున్నారు. ఇస్రో అనుకున్నట్లు ల్యాండర్, రోవర్ యాక్టివేట్ అయితే మన శాస్త్రవేత్తలు సృష్టించిన ఇస్రో భూకేంద్రాల పనితీరు ప్రపంచానికి ఆశ్చర్యం కలిగించక మానదు. ఒకవేళ యాక్టివేట్ కాకుండా ఇవి రెండూ స్లీప్ మోడ్‌లోనే ఉంటే భవిష్యత్తులో అయినా అవి పనిచేసే అవకాశాలు ఉన్నాయా అన్నది మరో ప్రశ్న. చంద్రుడి మీదకు వెళ్లే ఇతర దేశాల రోవర్లు మన ప్రజ్ఞాన్ నుంచి ఏమైనా రహస్య సమాచారాన్ని సేకరిస్తాయా వంటి ప్రశ్నలు కూడా లేకపోలేదు. మొత్తంమీద ప్రస్తుతం చంద్రయాన్-3 పరిశోధన ఇంకా కొనసాగుతుందా, ఆగిపోతుందా అన్న దాని మీద విశేషమైన చర్చలు, నమ్మకాలు కొనసాగుతున్నాయి.

# అసెంబ్లీ

ప్రోత్సాహకం పేరుతో కొత్త పథకం, పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి . బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇళ్లస్థలం మంజూరుకు, వైద్యవిధాన పరిషత్ సవరణ బిల్లుకు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణ బిల్లుకు ఆమోదం, కురపం ఇంజినీరింగ్ కళాశాలల్లో 50శాతం సీట్లు గిరిజనులకే కేటాయింపు తదితరంశాలపైన ఏపీ వైద్యరంగంలో జీరో వెకెన్సీ పాలసీని అమలు వంటి అంశాలపై అసెంబ్లీలో చర్చ జరుగుతుంది. చంద్రబాబుపై వచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఆరోపణలుపైన ఈ సమావేశంలో చర్చిస్తారు. తొలుత ఈ సమావేశాలకు దూరంగా ఉండాలనుకున్న టిడిపి సభ్యులు, సమావేశాలకు హాజరవ్వాలని టిడిపిఎల్‌పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# తీర్పు నేటికి వాయిదా

కోరుతూ మెమో ఎలా దాఖలు చేస్తారని కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. పాత అంశాలతో ఎలా కస్టడీకి అడుగుతున్నారన్నారు. ఈ కేసు న్యాయ స్థానం విచారణలో ఉండగా సీఐడీ అధికారులు రాష్ట్ర పరిధి దాటి ఏ విధంగా మీడియా సమావేశాలు పెడతారని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత తీర్పును రేపు వెల్లడిస్తామని న్యాయమూర్తి ప్రకటించారు.





బుధవారం న్యూఢిల్లీలో జాతీయ మానవహక్కుల సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# సిఎం జగన్‌కు వైరల్ ఫీవర్

## అధికారిక కార్యక్రమాలు రద్దు

**విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌కు వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం మంత్రి మండలి సమావేశంలో సిఎం జగన్ కొంత అలసటగా కన్పించారు. అయినప్పటికి ఆయన ఉత్తేజంగా, ఉల్లాసంగా ఉండేందుకు కన్పించారు. అయితే జర్వం తీవ్రం కావడంతో ఆయనను వ్యక్తిగత సహాయక సిబ్బంది వైద్యులను పిలిపించి పరీక్షలు చేయించారు. దీంతో ఆయనకు వైద్యం అందించిన వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సిఎం జగన్‌కు సూచించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన అన్ని అపాయింట్‌మెంట్లును అధికారులు రద్దు చేసారు. ముఖ్యమంత్రి జ్వరం నుంచి కొలుకుంటున్నారని వైద్యులు వెల్లడించారు.

# చిరుత బందీ

వారం తెల్లవారుజామున పట్టుకోవడం విశేషం. ఇప్పటికే చిరుతల బారినుండి రక్షణకు కాలినడక భక్తులకు ఊతకర్రలు అందించిన విషయం కూడా తెలిసిందే. అటవీమార్గంలో చిరుత సంచారం గమనిస్తూ బోనులు ఏర్పాటుచేయడంతో చిరుత బందీ అయింది. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలోనే ఎలుగుబంటి సంచారాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. దీంతో ఇప్పుడు నడకమార్గంలో మళ్లీభక్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పుడు పట్టుబడిన చిరుత లక్షితను చంపిందా? అనే కోణంలో నమూనాలు పరిశీలించనున్నారు.

# యేడాది నిషేధం

చట్ట సవరణకు నిర్ణయం తీసుకుందన్నారు. మంత్రివర్గ నిర్ణయాన్ని అనుసరించి తొమ్మిదిమంది జీవిత ఖైదీలకు క్షమాబిక్షపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. విశాఖలో అయిదు ఎకరాల స్థలంలో భారీ సమావేశ ప్రాంగణ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవినీతి కుంభకోణాలకు సంబంధించి సిఐడి నమోదు చేసిన కేసులు గమనిస్తే ఆయన ప్రజలను ఎంతగా మోసగించారో అర్దమవుతుందన్నారు. విశాఖలో పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయాలనే నిర్ణయం ఎప్పుడో జరిగిందన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జిపిఎస్ అమలు

పింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ మన ప్రభుత్వానికి ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకం. వారందరిస్తున్న సహకారంతోనే సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. వారికి మనం అండగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సీపీఎస్‌ను రద్దు చేస్తానని వారికి వాగ్దానం చేసామన్నారు. ఈ విషయంలో ఎంతో కసరత్తు చేసాం. సీపీఎస్‌ను రద్దు చేసామన్నారు. ఇందుకు ప్రత్యామ్నయం జిపిఎస్‌ను తీసుకుని వచ్చామన్నారు. ఈ విధానాన్ని సిపిఎస్ ఉద్యోగసంఘాల నేతల ముందు ఉంచామన్నారు. వారి సూచనలను మేరకు జిపిఎస్‌లో పలు సవరణలు తీసుకుని వచ్చామన్నారు. రిటైర్డ్ చిరు ఉద్యోగులకు తాము తీసుకున్న ఈ నిర్ణయం వలన చిరుద్యోగులకు మంచి జరుగుతుందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం కేబినేట్‌లో కీలకామోదం లభించింది. 10వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మంచి జరుగుతుంది. వారి విషయంలో గతంలో పెట్టిన పరిమితులను తీసివేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖలో విలీనం చేసారు, ఈ నిర్ణయానికి సంబంధించి కొన్ని సవరణలు చేసారు. సదరు సవరణ బిల్లును మంత్రిమండలి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణ బిల్లుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో సంయుక్త సర్టిఫకేషన్ ఉండేలా చట్టసవరణ, ఇందులో చదువుతున్న విద్యార్థుల డిగ్రీలకు జాయింట్ సర్టిఫికేషన్, ప్రైవేటు యూనివర్శిటీల్లో కుడా నాణ్యత ఉండేలా చర్యలు, ఈ మార్పు వలన పిల్లలకు మంచి జరుగుతుంది. ఇంతకు ముందు ఉన్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, కొత్తగా ఏర్పాటు చేసే విశ్వవిద్యాలయాలకు ప్రపంచంలోని టాప్ 100 విశ్వవిద్యాలయాలతో టై అఫ్ ఉండేలా చట్టసవరణ, దీని వలన జాయింట్ సర్టిఫికేషన్‌కు వీలు కలుగుతుంది. ఇప్పుడు నడుస్తున్న ప్రైవేటు కాలేజీలు యూనివర్శిటీలుగా మారితే వచ్చే అదనపు సీట్లలో 35శాతం సీట్లు కన్వీనర్ కోటాలోకి వస్తాయి. దీని కారణంగా విద్యార్థు మంచి ప్రయోజనం లభిస్తుంది. ఈ బిల్లుకు ఏపీ కేబినేట్ ఆమోద ముద్రవేసింది. కురపం ఇంజినీరింగ్ కాలేజీలో కచ్చితంగా 50శాతం సీట్లు గిరిజనులకు కేటాయించాలనే ప్రతిపాదన, పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం మంత్రిమండలిలో ఆమోదం లభించింది. అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు చట్టసవరణకు ఆమోదం లభించింది. భూదాన్, గ్రామదాన్ చట్టసవరణ బిల్లుకు, దేవాదాయ చట్టసవరణకు బిల్లు కేబినేట్ ఆమోదించింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఈ నెల 30 నుంచి ఆరోగ్యశిబిరాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్‌ను అమలు చేయాలని నిర్ణయించారుమన రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు కమ్యూనికేషన్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు వీలు చేకూరుతుంది. బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇళ్లస్థలం మంజూరుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వైద్యరంగంలో జీరో వెకెన్సీ పాలసీని అమలు చేయాలని ఎపి మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే దిశలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిమండలి సమావేశంలో సిఎం జగన్ కీలకంగా వ్యాఖ్యానించారు. వైద్యరంగం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఏ ఆస్పత్రిలోనైనా ఖాళీని గుర్తిస్తే వెంటనే భర్తీ చేయాలని నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. విద్యావిధానంలో మనం తీసుకుంటున్న మార్పులు పేద విద్యార్థులకు మంచి జరుగుతుందన్నారు. మంత్రి మండలి సమావేశంలో మరిన్ని బిల్లులకు ఆమోదం లభించింది.



సిఎం జగన్ సమక్షంలో ఐబీ సంస్థతో ఎంవోయూ కార్యక్రమ దృశ్యం

# విద్యార్థులకు ఐబి సిలబస్

**విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం విద్యార్థులకు ఐబీ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. అంతర్జాతీయంగా మన రాష్ట్ర ప్రభుత్వ బడిపిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఐబీ సిలబస్ ప్రవేశంపై ఇప్పటికే మార్గదర్శక ప్రణాళిక తయారీకి సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. ఐబీ సిలబస్‌ను ప్రవేశపెట్టే నిర్ణయానికి ఈ రోజు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతర పరిణామాల్లో భాగంగా ఐబీ సంస్థతో సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో ఐబీ సంస్థతో ఎంవోయూ కార్యక్రమం జరిగింది, ఐబీ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఏంఒయూ చేసుకుంది. ఎంవోయూపై ఐబీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మాట్ కాస్టెల్లో, ఏపీ మాట కాస్టెల్లో, ఏపీ విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ సంతకాలు చేసారు, సింగపూర్, వాషింగ్టన్ డీసీ, జెనీవా. యూకేల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ఐబి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**21-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
షష్ఠి మ.2.14; అనూరాధ మ.3.35
వర్జ్యం రా.9.10-10.46
దుర్ముహూర్తం ఉ.9.59-10.47
మరల మ.2.50-3.38
శుభ సమయం: ఉ.5.00-5.45
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** చెక్కులను అందుకుంటారు. ఆదర్శాలకు ప్రాముఖ్యతనిస్తారు. ఇష్టాగోష్టులు సాగిస్తారు.

**వృషభం:** ఆనందోత్సాహాలతో కాలం గడుపుతారు. పెండింగ్ బిల్స్ మంజూరు. లౌక్యంగా వ్యవహరించి లాభపడతారు.

**మిథునం:** దీర్ఘాలోచనలు సాగిస్తారు. ఫోన్ సంభాషణలు ఎక్కువగా సాగిస్తారు. అనుకూలమైన బదిలీ లభిస్తుంది.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. వ్యాపారస్తులకు ఊరట లభిస్తుంది. నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు.

**సింహం:** నలుగురిని కలుపుకుని పనులు సానుకూలపరచుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** జమా ఖర్చులను సరిచూసుకుంటారు. వాహన యోగం. వస్తు భద్రత పట్ల జాగ్రత్త అవసరం.

**తుల:** మీకు ఇష్టం లేని పనుల నుండి తప్పుకుంటారు. చాకచక్యంతో వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** కోపాన్ని అదుపులో ఉంచుకుంటారు. ప్రయోజనాలను పరిరక్షించుకుంటారు.

**ధనుస్సు:** అమ్మకాలకు సంబంధించిన చర్చలు ఊపందుకుంటాయి. రోజువారీ ప్రయాణాల్లో స్వల్ప ఒడుదుడుకులు.

**మకరం:** అందరూ వున్నా మిమ్మల్ని మీరు ఒంటరిగా భావిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా మర్గా ఉంటారు.

**కుంభం:** ఆశించిన రుణాలు అందుకుంటారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**మీనం:** వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు. గృహోపకరణాలు అమ్మే వ్యాపారులకు అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## భద్రతలో మీకు తోడుగా!

### మాడ వీధుల్లో చిన్నారులు, వృద్ధులకు జియోట్యాగ్

**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల వాహనసేవల వీక్షణకు విచ్చేస్తున్న చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం పోలీసుల సహకారంతో పిల్లలు, వృద్ధులకు ప్రత్యేకంగా చేతులకు జియోట్యాగ్ వేస్తున్నారు. బుధవారం ఉదయం సింహవాహనసేవలో మాఢవీధిలో ఉన్న పిల్లలకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిల్లల చేతికి ట్యాగ్ వేసి దానిపై పిల్లల పేర్లు, తల్లిదండ్రుల వివరాలు, ఫోన్‌నంబర్ ఉండేలా చూస్తున్నారు. టిటిడికి పోలీసుసేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వివిధ ప్రదేశాల్లో భక్తులకు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులకు సేవలందిస్తున్నారు. అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారు. శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో, రద్దీగా వుండే ప్రదేశాల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ట్యాగ్‌లను కడుతున్నారు.

## బిగ్‌బాస్ షోపై తాజా పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** బిగ్‌బాస్ షో నిలుపుదల చేయాలని ఏపీ హైకోర్టులో దాఖలైన తాజా పిటిషన్ డిస్పోజ్ అయింది. ఇదే అంశంపై ఇప్పటికే రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. బిగ్‌బాస్-7 షోను నిలిపివేయాలని ఏపీ హైకోర్టులో ఈ ఏడాది జూలైలో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బిగ్‌బాస్ నిర్వాహకులకు, ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న చలనచిత్ర నటుడు అక్కినేని నాగార్జునకు ఏపీ హైకోర్టు నోటీసులు కుడా జారీ చేసింది. ఇప్పుడు అదే విషయంపై మరో ఫిల్ దాఖలైంది. తాజాగా దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పటికే దాఖలైన పిటిషన్లుతోనే అనుబంధ పిటిషన్‌ను ఫిర్యాదుదారు వేసుకోవచ్చని న్యాయస్థానం సూచించింది.

బిగ్‌బాస్ షో నట్టింట్లో అశ్లీలతను సృష్టిస్తోందని ఆ షోను నిలిపివేయాలని పిటిషన్లు హైకోర్టు విచారణలో ఉన్నాయి. షోకు సంబంధించి ముందస్తుగా వీడియోలను పరిశీలించాలని పిటిషనర్లు కోరారు. సీపీఐ నారాయణ సైతం బిగ్‌బాస్‌షోపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ రియాల్టీ షోపై హైకోర్టు కూడా గతంలో కీలకవ్యాఖ్యలు చేసింది. నిర్వహాకులకు చురకలు వేసింది. నిర్వహాకులకు నోటీసులు జారీ చేసింది.

## 'గోవిందకోటి'కి తొలిఅడుగు

### కోటి నామాలు రాసే పుస్తకాలు వితరణ



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంతోబాటు హిందూ సనాతన ధర్మం వ్యాప్తికి 'గోవిందకోటి' రాసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 25ఏళ్లలోపు యువత 'గోవిందకోటి' రాస్తే వారి కుటుంబంలో ఆరుమందికి విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. ఇందుకు అవసరమైన కోటినామాలు రాసే పుస్తకాలను భక్తులకు అందించేందుకు బుధవారం ఉదయం తొలి అడుగు పడింది. తిరుపతిలోని వినాయకసాగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు గోవింద కోటి రాస్తున్నట్లుగా తీర్చిదిద్దారు. ఈ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఇక్కడ గోవిందకోటి నామాలు రాసే పుస్తకాలను భక్తులకు వితరణ చేశారు. అంతేగాక తిరుపతిలోని వినాయకసాగర్‌లో వినాయక మండపం చుట్టూ గోవిందకోటి నామం రాయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వకండి టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి జరిగే గరుడసేవకు అలంకరించే గొడుగులను చెన్నై నుండి తిరుమలకు తీసుకువచ్చే సమయంలో గొడుగుల ఊరేగింపులో భక్తులు కానుకలు ఇవ్వరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టిటిడికి చేరవని, కానుకలతో టిటిడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. బ్రహ్మోత్సవాల సమయంలో ఏటా తమిళనాడు చెన్నై నుండి గొడుగులు హిందూ సంస్థలు తీసుకురావడం పరిపాటి. ఈ గొడుగులు నేటి సాయంత్రం తిరుమలకు చేరుకుంటాయి.

# చంద్రబాబు అరెస్ట్‌ను బిజెపికి ముడి పెట్టడం సరికాదు

### ఆయుష్మాన్ భారత్ ఎపిలో అమలు కాకపోవడం దురదుష్టకరం

### ఏలూరు పర్యటనలో బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శలు



ఏలూరు నగరంలోఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును పంపిణీ చేస్తున్న పురందేశ్వరి

**ప్రభాతవార్త-ఏలూరు:** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడి అరెస్టును బిజెపికి ముడి పెట్టడం సరికాదని, చంద్రబాబు అరెస్టు విధానాన్ని బిజెపి ఆది నుండి ఖండిస్తూనే వుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న మద్యం పాలసీ అక్రమాలపై సిబిఐకి లేఖ రాస్తానన్నారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 73వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా పురందేశ్వరి బుధవారం ఏలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఖండ్రికగూడెం ప్రాంతంలో గల సుఖీభవ కళ్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల కోసం కేంద్రం అందుబాటులోనికి తీసుకువచ్చిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడికి వెళ్లినా వైద్య సహాయం పొందవచ్చన్నారు. అలాగే ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. పేదలకు ఉపయోగకరంగా వుండే ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో మద్యంలో జరుగుతున్న కుంభకోణాన్ని వెలికితీయాల్సిన అవసరం వుందన్నారు. చంద్రబాబుపై బిజెపి కేసు పెట్టలేదని, అందువల్ల చంద్రబాబు అరెస్టును బిజెపికి ఆపాదించడం సరికాదన్నారు. పొత్తుల విషయం కేంద్ర అధిష్టానం దృష్టిలో వుందని, సహజంగా ఎన్నికలకు మూడు నెలల ముందే పొత్తులపై పార్టీ అధిష్టానం దృష్టి సారిస్తుందని, పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానికి నేతలంతా కట్టుబడి వుంటామని స్పష్టం చేశారు.

ప్రధాని మోడీ జన్మదినం రోజు ప్రారంభించిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతివృత్తుల వారికి లబ్ధి పొందే గొప్ప అవకాశం కలిగిందని, ఇందుకోసం మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రూ.13 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సకాలంలో ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వెళ్లే అనేక ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయడంలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి వుందని, పోలవరం ప్రాజెక్టు కేంద్రానికి అప్పగిస్తే నిర్వాసితులకు న్యాయం జరిగేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నప్పటికీ నివేదికల ఆధారంగా కేంద్రం ఎప్పటికప్పుడు సకాలంలో నిధులు విడుదలచేస్తూనే వుందని వివరించారు. కాగా రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఏలూరు జిల్లాకు వచ్చిన పురందేశ్వరికి కలపర్రు టోల్‌ప్లాజా వద్ద బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బిజెపి మహిళా మోర్చారాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బిజెపి జిల్లాధ్యక్షుడు విక్రమ్ కిషోర్‌లతో పాటు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# కోడికత్తికేసు: ఎన్ఐఎ కోర్టులో వాదోపవాదాలు

## తదుపరి విచారణ 29కి వాయిదా



**జగదాంబ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** విశాఖపట్నంలోని ఎన్ఐఎ -ఎడిజె కోర్టులో బుధవారం కోడికత్తి కేసుపై విచారణ జరిగింది. విచాణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. అనంతరం జనుపల్లి శ్రీనివాసరావు వేసిన బెయిల్ పిటీషన్‌పై నేడు అనగా గురువారం వాదనలు వింటామని జడ్జి చెప్పినట్టు.. నిందితుడి తరుపు న్యాయవాది సలీం తెలిపారు. విచారణ అనంతరం నిందితుడు శ్రీనివాసరావు తరుపు న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ 'కోడికత్తికేసు విచారణను ఈనెల29కి వాయిదా వేశారు. శ్రీనివాస్ బెయిల్ పిటిషన్‌పై జడ్జినేడు వాదనలువింటా మన్నారు. సిఎం జగన్ ఖచ్చితంగా కోర్టుకుహాజరుకావాలనీ, విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజు వైఎస్సార్సీపి నాయకులపై కూడా కేసునమోదయ్యిందన్నారు. కానీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదన్నారు. న్యాయవాదిగా వైఎస్సార్సీ నాయకులపై నమోదైన కేసుపై కూడా కోర్టులో విచారణ జరగాలనీ డిమాండ్ చేస్తున్నాననిస్పష్టం చేసారు. శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరినట్టు చెప్పారు. ప్రతివాదిగా ఉన్న ఎం జగన్‌నేరుగా కోర్టుకుహాజరుకాలేనంటున్నారని తెలపడంతో వీడియో మోడ్ ద్వారా విచారించాలని కోర్టును అభ్యర్థించానని న్యాయవాది సలీం అన్నారు.

**దళిత సంఘాల ఆగ్రహం:**

కోడికత్తికేసులో నిందితుడు దళితుడు కావడం వల్లఇబ్బంది పెడుతున్నారని దళిత సంఘం నేత బూసి వెంకటరావు అన్నారు. సుమారు ఐదు ఏల్లనుంచి కోర్టుకుహాజరుకావడానికి జగన్ తాత్సరం చేస్తున్నారన్నారు. మాకు న్యాయస్థానాలు మీద పర్తి నమ్మకం ఉందనీ, జనుపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# వలంటీర్లు దేవుళ్లు, సచివాలయ ఉద్యోగులు వరప్రసాదులు

## రెండు వ్యవస్థలు రెండు కళ్లు: జగనన్నకు చెబుతాంలో ఎంఎల్ఎ



జగనన్నకు చెబుతాం కార్యక్రమాల్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** వాలంటీర్లు నాకు కనిపించే దేవుళ్లు, సచివాలయ ఉద్యోగులు వరప్రసాదులు ప్రభుత్వానికి రెండు వ్యవస్థలు రెండు కళ్లు అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం 'జగనన్నకు చెబుతాం' కార్యక్రమాలను భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. జగనన్న పాలన విన్నూత్న పథకాలతో సంస్కరణలతో ముందుకు నడిపిస్తున్నానన్నారు. ప్రజల సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారానికి అధికారులతో 'జగనన్నకు చెబుతాం' కార్యక్రమాలను నిర్వహించుటకు ఆదేశించారన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు తన కంటికి దేవుళ్లుగా కనబడుతున్నారని సచివాలయ ఉద్యోగులు వర ప్రసాదంగా భావిస్తున్నామని కరోనా కష్టకాలంలో వారందించిన సేవలు ఎలా అబివర్ణించేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంశల వర్షం కురిపించారు.

**క్షేత్ర స్థాయిలో పరిశీలనకే జగనన్నకు చెబుతాం:**

నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రజల ఇళ్లకు ఆర్థిక సంపదను పంపిణి చేసామని అలాగే ఇంకా ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోవటానికి క్షేత్ర స్థాయిలో ప్రజలు ఏం కోరుకుంటున్నారు., తెలుసుకొని అక్కడికక్కడే వివరాలున మోదు చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు మండల స్థాయిలో సమస్యలకు సంబంధించి తెలుసుకొని పరిష్కరించేందుకు చక్కటి వేదికను జగనన్న ఏర్పాటు చేసారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1902 కాల్ సెంట ర్లను సిఎం ఏర్పాటుచేసి ప్రజలకు న్యాయం అందుబాటులో ఉంచారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం జగనన్న అనునిత్యం శ్రమిస్తున్నారని అందులో భాగంగానే గ్రామ సచివాలయాలు వాలటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి పేద ప్రజలపై తనకున్న ప్రేమను చాటుకున్నారని వివరించారు. కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు మరువలేనిదని వాలంటీర్లు సేవలు మరువరానిదన్నారు. సచివాలయ సిబ్బంది కూడా ప్రజలతో ప్రేమగా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూరని మునుముందు కూడా వారు ఎంతో ప్రజా సేవ చేయాలని ప్రజా సేవ చేయటం ద్వారా మీరు మీకుటుంబసభ్యులు చల్లగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, ముత్యాల పార్థసారధి, నాని, కొల్లూరు హరి నాయుడు ఆర్‌డిఓ కె.యస్‌రామారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు శ్రీకాళహస్తి ఎంపిడిఓరఫీఖాన్, రెవెన్యూ, హౌసింగ్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

# ఇస్రోకు దండిగా నిధులిచ్చి ప్రోత్సాహించాలి :ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక బ్లాక్‌బస్టర్ సినిమా నిర్మాణానికయ్యే బడ్జెట్ కంటే తక్కువ ఖర్చుతో చంద్రయాన్ 3 ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టి అంతరిక్షప్రయోగాల్లో భారత కీర్తి పతాకాన్ని ఎగరేసిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కు దండిగా నిధులు కేటాయించి ప్రోత్సాహించాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. భారత అంతరిక్షయాత్రలో మహోజ్వల ఘట్టం-చంద్రయాన్ విజయం అన్న అంశంపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రతీ ఒక్కరూ అభినందనీయమన్నారు. భారత అంతరిక్ష కార్యక్రమాల కోసం కేవలం రెండు బిలియన్ డాలర్ల బడ్జెట్ మాత్రమే ఉందన్నారు. అదే అమెరికాకు చెందిన నాసాకు 62 బిలియన్ డాలర్ల బడ్జెట్ ఉందన్నారు. అంటే ఇస్రో బడ్జెట్ కంటే అది 31 రెట్లు అధికమన్నారు. అంతరిక్ష ప్రయోగాల బడ్జెట్‌కు కోతలాని ఆయన ప్రశ్నించారు. భారత అంతరిక్ష ప్రయోగాలలో అంగారక గ్రహంపై పరిశోధనల కోసం ఇస్రో చేపట్టిన మంగళయాన్ మిషన్ అత్యంత తక్కువ వ్యయంతో పూర్తయిందన్నారు. ఇంత తక్కువ వ్యయంతోనే ప్రపంచం అబ్బురపడే అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్న ఇస్రోకు దండిగా నిధులు సమకూర్చితే ఇంకా ఎలాంటి అద్భుతాలు సృష్టించగలదో నిరూపిస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌లో అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలకు కేటాయించిన మొత్తంలో 8శాతం కోత పెట్టడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. వైజ్ఞానిక మేధను చెరబట్టిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీది విజయసాయి రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేకమంది సైంటిస్టులను వేధింపులకు గురిచేసిందని ఆయన ఆరోపించారు. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాల రంగంలో దేశం ఆశించింత పురోగతిని సాధించలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఆవిష్కరణలకు పేటెంట్లు తెస్తే డబ్బే డబ్బు అని ఆయన చెప్పారు. 1962నుంచి అంతరిక్ష పరిశోధలను తమ పార్టీ ఎంతో ప్రోత్సాహించిందని కాంగ్రెస్ చెబుతుంటే 2014 నుంచి మేము అందించిన సహకారంతోనే ఇస్రో ఇన్ని ఘన విజయాలు సాధించిందని బిజెపి చెప్పుకుంటోందన్నారు. వీళ్లద్దరి మధ్య అనేక వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికినట్లు చెప్పుకునే ముఖ్యమైన మూడో వ్యక్తి ఉన్నారని, ఆయన ఎపి మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని ఆయన వ్యాఖ్యానించారు. ఐటీ విప్లవం తీసుకువచ్చానని, కంప్యూటర్, సెల్‌ఫోన్‌ను తానే కనిపెట్టానని ఆయన ఇప్పటికే వందల సార్లు ప్రకటించుకున్నారన్నారు. ఆయన ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా ఆ పేటెంట్‌లను వినియోగించుకుంటున్న ఐటీ కంపెనీలు, కంప్యూటర్ తయారీ కంపెనీలు, సెల్‌ఫోన్ కంపెనీల నుంచి వేల కోట్ల రూపాయల రాయల్టీ కింద రాబట్టవచ్చని ఆయన కేంద్రానికి సూచించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఎక్కడున్నామని ఒక్కసారి అవలోకన చేసుకోవాలని అన్నారు. ఇస్రో స్థాపనకు కేవలం నాలుగేళ్ల ముందు ఏర్పాటైన నాసా ఇప్పటివరకు వేయికి పైగా అంతరిక్ష ప్రయోగాలు చేపడితే ఇస్రో కేవలం 200 మిషన్లు మాత్రమే పూర్తి చేయగలిగిందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే మనం మరిన్ని మిషన్లు చేపట్టాలని అప్పుడే అంతరిక్ష వాణిజ్యంలో మన దేశం ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. అంతరిక్ష వైజాఞనిక రంగంలో వలసలు నిలవరించాలన్నారు. దేశీయంగా పెరుగుతున్న అంతరిక్ష కార్యక్రమాల అవసరాలకు తగినట్లుగా మానవ వనరులను సమకూర్చుకోవాలంటే ఇలాంటి సంస్థలు దేశంలో మరిన్నింటిని స్థాపించాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. దేశంలో ఉద్యోగ అవకాశాలు లేక ప్రతీ ఏటా వేలాది మంది ఇంజనీర్లు, సైంటిస్టులు పలు దేశాలకు వలసపోతున్నారన్నారు. వందలాది మంది ఐఐటి గ్రాడ్యుయేట్లు ఉద్యోగావకాశాలు కోసం అమెరికా వంటి దేశాలకు వలస పోతున్నారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు కల్పించి ఈ వలసలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ఆయన ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.




# సింహవాహనంపై 'యోగనరసింహుడు'

**తిరుమల, సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరునికి కన్నుల పండువగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం ఉదయం దేవదేవుడు అనంతతేజోమూర్తిగా యోగనరసింహుడి అలంకారంలో మలయప్పస్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతులందుకున్న మలయప్ప ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులను కరుణించారు. సింహవాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు.

సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహరూప దర్శనంతో అనేకశక్తులు చైతన్యవంతులవుతాయి. ఆలయంలో యోగనరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమలదారిలో లక్ష్మీనరసింహుడై వున్నాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్‌ఒ నరసింహ కిశోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు.

## ముత్యపుపందిరిపై కాళీయమర్దన కృష్ణుడు



**తిరుమల,సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకృష్ణుని అవతారమే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఏడుకొండల్లో ఆవిర్భవించిన స్వామిచల్లని దేవుడు. భక్తులపాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. తిరుమలలో స్వామివారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం రాత్రి మలయప్పస్వామి కాలీయమర్ధన కృష్ణుడి అలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించారు. ముత్యాలు విలువైనవి. చల్లదనాన్ని ప్రసాదిస్తాయి. తెల్లనికాంతులీనుతుంటాయి. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, సివిఎస్‌ఒ నరసింహ కిశోర్ పాల్గొన్నారు.

## తామర,తులసి గింజలతో స్నపన తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం మధ్యాహ్నం గోవిందుని ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి విశేష స్నపన తిరుమంజనం జరిపించారు. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వేదపండితుల వేదమంత్రోచ్చరణలు, సూక్తాలు పఠిస్తుండగా ఆలయ అర్చకులు, జీయంగార్లు ఉత్సవమూర్తులకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీపనైవేద్యం, ఛత్రచామర వ్యజన దర్పణాధి నైవేద్యంతోబాటు సుగంధ ద్రవ్యాలు కలగలిపిన స్నపనం నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుంచి 3గంటల వరకు వేదోక్తంగా జరిపించారు. అనంతరం రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలు, తామర, తులసి గింజల మాలలు ఉత్సవర్లకు అలంకరింప జేశారు. తమిళనాడు తిరుపూర్‌కు చెందిన రాజేం దర్ ఈ మాలలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

"e" Procurement Short Tender Notice No.: 22/2023-24/CE/SE(P-II)/EE(PD-I)/DB/GVMC, Dt: 20.09.2023

Tender Notice No.: 22/2023-24/CE/SE(P-II)/EE(PD-I)/DB/GVMC, Dt: 20.09.2023

Number of Works : 03, Value of Works : Rs.9.16 Crores

Tender Opening Dt: 20.09.2023, Closing Date : 29.09.2023

*Note :* Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o the EE(PD-I) Cell No.: 98483 08824.

For Commissioner



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

తాడేపల్లిగూడెం బ్రాంచ్, అమృత హాస్పిటల్ ఎదురుగా,

ఫైర్ స్టేషన్ దగ్గర, కె.ఎన్. రోడ్డు, తాడేపల్లిగూడెం - 534101. ఫోన్ : 08818-227737

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/ వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 06-10-2023న బ్యాంక్ ఆఫ్ బరోడా, తాడేపల్లిగూడెం బ్రాంచ్ ఆవరణలో మ॥3-00 గం॥లకు** బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (**RBI** నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (**KYC**) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు **తేది: 06-10-2023, మ॥3.00 గం॥లకు** వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

| వ. నెం | ఖాతా నెంబరు | ఖాతాదారుల పేర్లు | ఎన్‌పిఏ/ఓవర్ డ్యూ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| 1 | 37140600008759 | రజని గురాల | 29.06.2023 | 1,31,529/- +వడ్డీ | 48.00 |
| 2 | 37140600009474 | యరమనేడి కరుణ | 06.06.2023 | 78,936/- +వడ్డీ | 25.8 |

తేది : 20-09-2023 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

వార్త


మనసులో మాలిన్యం ఉన్నప్పుడు మెదడు ఎంత బాగా పనిచేస్తున్నా ఏమి ప్రయోజనం.

- యూంగ్

# 'నారీశక్తి'కి వందనం!

సామాజికంగా సమగ్రాభివృద్ధి సాధనకు రాజకీయ అధికారమే ఎంతో కీలకమని భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో స్పష్టం చేశారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళాశక్తిని రాజకీయ అధికారంవైపు ఎదగకుండా అడ్డుకోవడానికి కారణం పురుషాధిక్య భావజాలం అనేది వాస్తవం. ఎట్ట కేలకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళాలోకం ఆకాంక్షను నెరవేరుస్తూ లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధి నియమ్' బిల్లును కేంద్రప్రభుత్వం మంగళ వారం లోక్‌సభలో ప్రవేశపెట్టి బుధవారం చర్చ అనంతరం ఆమోదింపచేసింది. బిల్లుకు వ్యతిరేకంగా కేవలం రెండు ఓట్లు మాత్రమే రాగా, అనుకూలంగా 454 ఓట్లు వచ్చాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో రెండోరోజు పార్లమెంటు నూతన భవనంలో ఉభయసభలు కొలువుదీరిన తొలిరోజే కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మహిళా రిజర్వేషనకు సంబంధించి రాజ్యాంగం (128వ సవరణ బిల్లును 2023 దిగువసభలో ప్రవేశపెట్టారు. అంతకంటే ముందు సోమవారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమోదముద్ర వేశారు. బిల్లుపై బుధవారం నుండి చర్చ ప్రారంభమైంది. గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటు నూతన భవనంలో లోక్‌సభ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి బిల్లుగా ఇది రికార్డుకెక్కింది. పదిహేనేళ్లపాటు అమలులో ఉండే ఈ రిజర్వేషన్‌లో వెంటనే కాకుండా 2026లో జరగనున్న నియోజకవర్గాల పునర్‌విభజన (డీ లిమిటేషన్) తర్వాత అమలులోకి తేవాలని నిర్ణయించారు. అది పూర్తయి రిజర్వేషన్ అమలులోకి రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. అన్ని ఆటంకాలు దాటుకొని చట్ట ప్రకారం ఆమోదముద్రలు పడితే 2029లో పార్లమెంటులో ఈ రిజర్వేషన్ చట్టప్రకారం కోటా అమలు అయ్యే అవకాశం ఉంది. అయితే 2026 డీలిమిటేషన్ పూర్తయితే ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశాలున్నాయి. అయితే 2024 ఎన్నికల నుండే ఈ బిల్లును అమలు చేయాలని బుధవారం లోక్‌సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయ అధికారాల్లో సగంపాలు ఇవ్వాలనే డిమాండ్ ఏనాటినుంచో ఉంది. అనేక చర్చలు, సుదీర్ఘ అధ్యయనాల తర్వాత 1996లో మొట్టమొదటిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లు పార్ల మెంటు ముందుకు వచ్చింది. దాదాపు రెండున్నర దశాబ్దాలకుపైగా అది రకరకాల ఆటంకాలను ఎదు ర్కొంటూ వ్యూహాలు, ప్రతివ్యూహాలతో అటకెక్కించారనే చెప్పొచ్చు. కొన్నిపార్టీలు ఈ రిజర్వేషన్లపై ప్రత్యక్షంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తుంటే మరికొన్ని పైకి మద్దతు తెలుపుతున్నట్లు చెబుతున్నా లోపాయికారీగా మోకాలడ్డుతూనే ఉన్నాయి. దేవగౌడ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి 11వ లోక్‌సభలో ఆ తర్వాత 1998 డిసెంబరులో అటల్‌బిహారీ వాజ్‌పేయి హయాంలో 12వ లోక్‌సభలో అనంతరం 1999 డిసెంబరులో వాజ్‌పేయి హయాంలోనే 13వ లోక్‌సభలో చర్చకు తెచ్చారు. 2008 మన్మోహన్ సింగ్ కాలంలో రాజ్యసభ ముం దుకువచ్చింది. తర్వాత దాన్ని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్య సభ ఆమోదించింది. అయితే ఈ పాత బిల్లుకు 2014 లోనే కాలం చెల్లిందని న్యాయశాఖామంత్రి అర్జున్ మేఘ్వాల్ చెప్తున్నారు. దీన్ని విపక్ష సభ్యులు వ్యతిరేకించారు. ఆ వాదనను తోసిపుచ్చుతూ అందుకే ఇప్పుడు కొత్తగా 128వ రాజ్యాంగ సవరణ బిల్లు 2023ను కొత్త పేరుతో లోక్‌సభలో ప్రవేశపెట్టినట్లు న్యాయశాఖమంత్రి వెల్ల డించారు. ఈబిల్లు చట్టరూపం దాలిస్తే ప్రస్తుతం 543 మంది సభ్యులున్న లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం 181కి చేరుతుంది. మూడింటరెండొంతులు మెజార్టీ స్పష్టంగా ఉన్నా ఇంతకాలం ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆ బిల్లువైపు చూడలేదనే చెప్పొచ్చు. మేనిఫెస్టోలో కూడా మహిళా రిజ ర్వేషన్ అమలు చేస్తామని కేంద్రపెద్దలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఇన్నాళ్లకు ఈ బిల్లును గట్టెక్కిం చేందుకు మోడీ ప్రభుత్వం నడుం కట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. వాస్తవంగా భారత దేశ ఎన్నికల్లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం క్రమక్రమంగా రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతున్నది. మొన్న 2019 లోక్‌సభ ఎన్నికల్లో 67.2శాతం పురుష ఓటర్లు పోలింగ్‌లో పాల్గొ నగా మహిళలు దాదాపు అదే స్థాయిలో (67శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికలసంఘం ప్రకటించింది. మహిళా ఓటర్లు నిర్ణయాత్మక పాత్రలో ఉన్నారనే విషయం ఎన్నో రాష్ట్రాల ఎన్నికల్లో స్పష్టమైంది. ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ 2016 తమిళనాడు ఎన్నికల్లో జయలలిత గెలవడానికి మహిళా ఓటర్లు మూలం. 2019సంవత్సరానికి ముందు దాదాపు మూడింటరెండు వంతులు రాష్ట్రాల్లో పురుషులకన్నా మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2019 నాటికి స్త్రీ పురుషులు సరిసమానంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇలామహిళల ఓటింగ్ శాతం యేడాదియేడాదికి పెరుగుతున్నా పదవుల విషయంలో మాత్రం పురోగతిలేదనే చెప్పొచ్చు. ఓట్ల శాతంలో నాలుగోవంతుకు కూడా చేరుకోలేదు. ఏదిఏమైనా ఈ మహిళా బిల్లు పూర్తిగా అమలులోకి వస్తే విధానాల రూపకల్ప నలోనూ నారీశక్తి భాగస్వామ్యానికి ప్రాధాన్యత లభిస్తుంది. ఈబిల్లును గతంలోలాగా కుంటిసాకులతో అటకెక్కించకుండా అన్నిపార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలిపి పట్టాలెక్కించాలి.

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

గురువు లేని బడి, దేవుడు లేని గుడి, మనసులేని మనషి సమానం.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### మహిళా బిల్లు ఆమోదం!

చట్టసభల్లో మహిళలకు 33శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు ఉద్దేశించిన రిజర్వేషన్ బిల్లుడ్రాఫ్టని కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం అభినందనీయం. ఇక పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడమే తరువాయి. ఏళ్లనాటి కలనిజం కాబోతుందని ఆలోచించడానికి ధైర్యం చాలడం లేదు. ఎందుకంటే ఇదే రకం తంతు 26 ఏళ్లగా మళ్లీమళ్లీ జరుగుతూవచ్చింది. కాబట్టి బిల్లు అన్ని అవరోధాలను దాటి చట్టంగా రూపుదిద్దుకుంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకథ విన్నప్పుడల్లా ఉట్టిమీద చేపల కూర కథ గుర్తుకు వస్తుంది. ఇంట్లో అందరూ పక్కా శాఖాహారులే. అయితే ఉట్టి మీద చేపలకూర మాయం అవుతుంది. ఎలానో అంతు పట్టదు. ఇదీ అంతే. పార్లమెంట్‌లో బిల్లు పాస్ కావడానికి అవసరమైన సంఖ్యాబలం ఎప్పుడూ ఉంటుంది. బలమైన అధికార, ప్రతిపక్షాలు ఇరువైపులా బిల్లుపట్ల సానుకూలంగా ఉంటాయి. కానీ ఒక్కసారి కూడా పాస్‌కాదు. 2010లోమాత్రం రాజ్యసభలో పాస్‌అయినా లోక్‌సభ మొహంచూడలేకపోయింది. వాస్తవానికి గట్టిగా అనుకుంటే ఇట్టే అమలులోకి రావాల్సిన చట్టం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చట్టం చుట్టంకాదు

స్కిల్ ఆర్థికనేరం రుజువైనందున ప్రతిపక్ష నేత నారాచంద్ర బాబు నాయుడు జైలు జీవితం గడుపుతున్నారు. తప్పు చేసిన వారుఎప్పటికైనా శిక్షనుఅనుభవించక తప్పదు. పదేపదే మేము అధికారంలోకి వస్తేఎవ్వరినీ వదలమంటూ వీధిరౌడీల్లా పరుష పదజాలం ఉపయోగిస్తూ, శాంతికి భంగం కలిగించే విధంగా ప్రజలను రెచ్చగొడుతూ, మాట్లాడే ఈ ద్వయం ప్లస్, రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్రం రెండుగా విడిపోయి చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నప్పుడు జనాలునమ్మకంతో జగనన్నకు పట్టం కట్టారు. 40కిపైగా సంక్షేమ పథకాలతో పాలనను పరుగులు తీయిస్తూ ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా ఉన్నారు. వచ్చేఎన్నికల్లో కూడా సిఎం కావడం తథ్యం.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### బెల్టు షాపులను నియంత్రించాలి

రాష్ట్రంలోప్రతిగ్రామంలో మరీముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ మధ్యనే ప్రతి వైన్‌షాపులకు రెండు లక్షల రూపాయలను టెండర్ వేసిపొందడం జరిగింది. బెల్ట్‌షాపుల వలన వైన్స్ షాపులు గిరాకీతగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఉండే విధంగా బెల్ట్‌షాపులను రద్దు చేయాలి.

-ఆర్. రవీందర్, జనగాం

### ప్రపంచశాంతిని కోరుకోవాలి

శాంతి ఉన్న ప్రదేశం సకల సౌభాగ్యాలతో విలసిల్లుతుంటుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ వేదికలపైన అనేకసార్లు భారత దేశం తనవాణిగా వినిపించింది. వినిపిస్తూనే ఉంది. శతాబ్దాల కాలంక్రితం అలెగ్జాండర్‌లా దేశాలపైదండెత్తి సామ్రాజ్య విస్తరణ చేయాలనుకునే సంస్కృతి నుండి దేశాలు బయటపడ్డా ఇప్పటికీ చైనా, పాకిస్థాన్ లాంటి దేశాలు కక్షపూరిత ధోరణి కావచ్చు. ఐక్యరాజ్యసమితి ద్వారా అనేక మార్గదర్శ కాలు రూపొందించబడినా అగ్రరాజ్యాల బేఖాతరువలన అవి పూర్తిగాఅమలుకు నోచుకోవడంలేదు. ప్రస్తుతం ఆక్రమణ ధోరణి కంటే ఆధిపత్య ధోరణికి ప్రాధాన్యత పెరిగిపోయింది. చంద్రయానం, సూర్య యానంఅంటూ అంతరిక్షంలోకి దూసుకుపోతున్న ఈ కాలంలో కూడా సంకుచితమైన ఆలోచనలతో ప్రగతి నిరోధకంగా తయారైన యుద్ధకాంక్షకుగాని, ఉగ్రవాద చర్యలకు గాని పూనుకోకుండా శాంతిసంక్షేమంకోసంప్రజలందరూప్రపంచశాంతిని కోరుకోవాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ఉపాధ్యాయులకు స్కూళ్లో తంబ్ వేయడం లేకపోతే ప్లాట్లు అమ్ముకోవడానికో, బీమాచేసుకోవడానికో వారంతా వెళ్లిపోతారంటూఉపాధ్యాయులపట్లఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి ధర్మానప్రసాదరావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ సంఘాలతో మరింత ప్రమాదమని, స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించినా మెచ్చుకోరని, సిఎం జగన్మోహన్‌రెడ్డి మాత్రం వాళ్ల దృష్టిలో పిచ్చోడని, మంచిని గమనించకపోతే ఎలాఅని, ఇంత అన్యాయంగా టీచర్లు ఉంటే ఎలాఅని, సమాజం ఎప్పుడు బాగుపడుతుందని టీచర్ల పిల్లలను మాత్రం ప్రైవేట్ స్కూల్‌లో చేర్పిస్తారని అన్నారు. మీడియాలో ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను మంత్రి వెంటనే ఉపసంహరించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### కాలికేయుల పాలన పోవాలి!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్రరాష్ట్రం వంటి తెలుగు రాష్ట్రాలను ఏలిన ఏముఖ్యమంత్రి కూడా పదవిలో లేనప్పుడు జైలుకెళ్లలేదు. అప్పటి పాలకులు ప్రతిపక్ష నాయకులను సమాన స్థాయిలో గౌరవించేవారు. నేటి విభజిత ఆంధ్ర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత కక్షలో భాగంగా తాను 16 నెలలు రిమాండ్ ఖైదీ గాజైలులో ఉన్నందున అదేతరహాలో కనీసం16 రోజులైనా చంద్రబాబునాయుడు జైలులోపెట్టాలని అధికార అహంతో జైలుకు పంపించారు.

-తిప్పినేని రామదాసప్పనాయుడు, మేడ్చల్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆరు గ్యారంటీలతో అధికారం చేజిక్కేనా?

**తెలంగాణ రాష్ట్ర శాసన సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఇంకా సుదూర ప్రయాణం మిగిలి ఉందనేవాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వశ్రేణులు గ్రహించాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలు కాంగ్రెస్‌లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉండవచ్చు. కానీ కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోరులో ఒక జాతీయ పార్టీ గెలిచింది. కానీ తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఒక బలమైన ప్రాంతీయ పార్టీని గెలవాలి అనే రాజకీయ సమీకరణాలను గుర్తుంచుకోవాలి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నచోట జాతీయ పార్టీలు గెలుపుకోసం ఎంతగా శ్రమించాలో కాంగ్రెస్ లాంటి గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలియని రాజకీయం కాదు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై బలమైనముద్ర వేయబోతున్నాయని చెప్పడంలో సందేహంలేదు.**

శ్రీరామ్

మరొక రెండు నెలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభకు మూడోసారి ఎన్నికలు జరగబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసేవే. కాబట్టి ఈ ఎన్నికలలో గెలుపుని అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ బిజెపిలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలని బిఆర్ఎస్ ముందుకెళుతుంటే కాంగ్రెస్, బిజెపిలు మొదటిసారి గెలిచి తెలంగాణలో పాగా వేయాలని రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన పార్టీగా గెలుపుని అందుకోవటంలో కాంగ్రెస్‌పార్టీ భంగపడింది. రెండో శాసనసభ ఎన్నికలలో బలమైన అధికార బిఆర్ఎస్‌ని ఓడించడానికి ఐదు పార్టీలతో మహాకూటమి ఏర్పాటు వ్యూహం కూడా బెడిసి కొట్టి పరాజయం పాలైంది. కానీ మూడోసారి జరగబోయే శాసనసభ ఎన్నికలలో విజయతీరాలకు చేరడానికి తన రాజకీయ వ్యూహాన్ని కాంగ్రెస్ పార్టీ మార్చుకున్నట్లుగా కనిపిస్తుంది. బలమైన అభ్యర్థులను రంగంలోకి దించడంతోపాటు తెలంగాణ సెంటిమెంటుని సంక్షేమ పథకాలతో ఓటర్లను తనవైపునకు తిప్పుకొని విజయం సాధించాలనే ఎత్తుగడలతో ముందుకెళుతున్నట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సంక్షేమం. దేశంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుపరిస్థితులు ఎదురైనప్పుడు గెలుపుకోసం ఇందిరాగాంధీ ఇచ్చిన గరీబ్‌హటావో నినాదంతోపాటు 20సూత్రాల ఆర్థిక పథకం కాంగ్రెస్‌ని ఒడ్డున పడేశాయి. కర్ణాటక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఐదు గ్యారంటీలు కీలకపాత్ర పోషించాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు కోసం ఒకవైపు ఆయా వర్గాలను ప్రసన్నం చేసుకోవడానికి డిక్లరేషన్‌లను ప్రకటిస్తూ తుక్కుగూడ సభ నుండి మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం లాంటి ఆరు గ్యారంటీలను ప్రకటించారు. ఈ ఆరు గ్యారంటీల ద్వారా మహిళలు, రైతులు, వృద్ధులు, పేదలు, యువ ఓటర్లను ఆకర్షించాలనేది కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడగా కనిపిస్తుంది. ముఖ్యంగా మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా మహిళలకు ప్రతినెల 2500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం లాంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకునే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్‌లలో కాంగ్రెస్‌పార్టీ హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటలో ఇలాంటి హామీలతో మహిళా ఓట్లను ఆకర్షించగలిగాయి. అధికారంలోకి రాగలిగాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోటియాభైలక్షల మహిళా ఓటర్లను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి గ్యారంటీ మహిళా ఓట్లను ఆకర్షించగలిగితే కాంగ్రెస్ విజయ అవకాశాలు మెరుగుపడతాయి. గృహజ్యోతి గ్యారంటీ ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ కూడా ఓటర్లపై ప్రభావం చూపెట్టబోతుంది. 2004లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతులకు ఉచిత విద్యుత్ హామీ నాడు కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చిన విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అలాగే ఇందిరమ్మ ఇండ్లు గ్యారంటీలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్లస్థలం ఇస్తామనే హామీ ఉద్యమకారులపై పడితే పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రయోజనాలు పొందని ఉద్యమకారులు కాంగ్రెస్ వైపునకి మొగ్గితే బిఆర్ఎస్‌కి రాజకీయంగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. తెలంగాణ ఇచ్చిన పార్టీ ఇమేజ్‌తోపాటు డిక్లరేషన్లు గ్యారంటీలు సంక్షేమ అజెండా కాంగ్రెస్




పార్టీని విజయతీరాలకు చేరుస్తుందని బలంగా విశ్వసిస్తుంది. 2019 లోక్‌సభ ఎన్నికల తరువాత వరుస ఓటమితో కుదేలైన కాంగ్రెస్ పార్టీ హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సాధించిన విజయంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. అయితే కర్ణాటక విజయంలో ఐదు గ్యారంటీలతోపాటు సిద్ధరామయ్య డికె శివకుమార్ జోడి, సునీల్ కనుగోల్ సెందిల్ ఎన్నికల వ్యూహాలు, రాహుల్ ప్రియాంక గాంధీల ప్రచారం బిజెపిపార్టీ పాలన అవినీతితోపాటు కాంగ్రెస్ పార్టీ కలిసి కట్టుగా పనిచేయడం కాంగ్రెస్ పార్టీకి విజయం దక్కేలా చేశాయి. కాంగ్రెస్‌పార్టీ విజయ పరంపర కర్ణాటక నుండి తెలంగాణ మీదుగా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల వరకు కొనసాగి 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి బలాన్ని పెంచుకుంటే తప్ప మళ్లీ కాంగ్రెస్‌కి పూర్వవైభవం దక్కదు. కాబట్టి కాంగ్రెస్ గెలిచి తీరాలని కాంగ్రెస్ అదినాయకత్వం భావిస్తుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో బలమైన అధికార బిఆర్ఎస్‌ని కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎదుర్కొని గెలిపించే నాయకత్వం ఎక్కడ అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2004లో 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, డి శ్రీనివాసుల జోడి సమిష్టి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించిన విధంగానే ఇప్పుడు కాంగ్రెస్ సమిష్టిగా ఎన్నికలలో పోరాడి గెలవగలదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కాలంలో చేరికలతో కాంగ్రెస్‌పార్టీ తన పూర్వపు బలాన్ని కొంత పెంచుకోగలిగినా అది ఖమ్మం, నల్గొండ మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలకే పరిమితమైందనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు వ్యక్తపరుస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, మెదక్ చేవెళ్ల లాంటి ఐదు లోక్‌సభ నియోజక వర్గాల పరిధిలోని దరిదాపు 35శాసనసభ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీకి గెలుపు అవకాశాలు లేవని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు తన నివేదికలో చెప్పినట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అంత సులభం కాదనే వారు లేకపోలేదు. గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. దాని కార్యక్రమాలు పెరిగినాయి. రాహుల్ గాంధీ జోడోయాత్ర తరువాత కాంగ్రెస్ పార్టీ కొంత నాయకత్వ సమస్య నుండి బయటపడగలిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ తన పాత సంప్రదాయ రాజకీయపద్ధతుల నుండి బయటపడకపోతే ఈతరం యువ ఓటర్లను ఆ పార్టీ చేరుకోలేకపోవచ్చు. దేశంలో మోడీని రాష్ట్రంలో కెసిఆర్‌ని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే కాంగ్రెస్ కూడా నూతన రాజకీయ వరవడిని అలవర్చుకోవాలి. డిక్లరేషన్లు, గ్యారంటీలు ప్రకటించడమే కాదు. వాటిని ప్రజలలోకి తీసుకెళ్లి ఓట్ల రూపంలో మలిచే యంత్రాంగాన్ని కాంగ్రెస్ తయారు చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు సాధించగలుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి త్రిముఖపోటీ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటు కాంగ్రెస్ ఇటు బిజెపిలో మధ్య చీలిపోతే సునాయాసంగా గెలుస్తామని బిఆర్ఎస్ భావిస్తున్న తరుణంలో గెలుపుకోసం కాంగ్రెస్ రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలే ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను మలుపు తిప్పుతాయనడంలో సందేహంలేదు. ఇక్కడ గెలిచిన పార్టీకి రాజకీయంగా సానుకూలమైన వాతావరణం కలుగుతుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ రణక్షేత్రాన్ని తలపించబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసన సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఇంకా సుదూర ప్రయాణం మిగిలి ఉందనేవాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వశ్రేణులు గ్రహించాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలు కాంగ్రెస్‌లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉండవచ్చు. కానీ కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోరులో ఒక జాతీయ పార్టీ గెలిచింది. కానీ తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఒక బలమైన ప్రాంతీయ పార్టీని గెలవాలి అనే రాజకీయ సమీకరణాలను గుర్తుంచుకోవాలి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నచోట జాతీయ పార్టీలు గెలుపుకోసం ఎంతగా శ్రమించాలో కాంగ్రెస్ లాంటి గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలియని రాజకీయం కాదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై బలమైనముద్ర వేయబోతున్నాయని చెప్పడంలో సందేహంలేదు. ●

# మరో ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

రామ కిష్టయ్య సంగనభట్ల

అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్యరాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి యేటా సెప్టెంబరు 21ని ప్రపంచశాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తొలి ప్రపంచ శాంతిదినాన్ని 1982 సెప్టెంబర్‌లో నిర్వహించారు. 2002లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవ నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగింది. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజికాభివృద్ధి, మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని, ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరువాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భవించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచయుద్ధాన్ని నివారించడంలో విఫలమగుటచే దానికి ప్రత్యామ్నాయంగా 1945లో ఐక్యరాజ్యసమితి స్థాపించ బడింది. ప్రతిసభ్య దేశమూ ఐ.రా.స సాధారణసభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐరాస చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐరాస సభ్యత్వం రావాలంటే ఐరాస భద్రతా సభ ఆమోదంపై ఐరాస సాధారణ సభ తీర్మానంజరగాలి. నియమాలప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హతకలిగిఉంటాయి. కాని ఐరాసా ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్యదేశాలకు (బెలారస్, భారతదేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు. అంతేకాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటివిడియో కన్వెన్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్నిదేశాలు కూడా మరికొన్ని ఐరాస సభ్యదేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐరాస సభ్యత్వం కలిగి లేవు. 1945లో ఐరాస ఏర్పడినప్పుడు 51 మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదావారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమించింది. ఉదాహరణకు సోవియెట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది. ప్రస్తుతం 193దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. యుద్ధాలు జరగకుండా చూడడం, అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడం, దేశాలమధ్య స్నేహసంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించేటట్లు చేయడం, సాంఘిక అభివృద్ధి సాధించి మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు. అయితే ప్రపంచాన్ని వణికిస్తున్న తీవ్రవాదాన్ని నివారించడంలో సమితి విఫలం అయింది. ఐక్యరాజ్యసమితిలోని అగ్రరాజ్యాల ఆధిపత్యం కొనసాగుతుండటం చిన్న దేశాలకు శాపంగా మారుతున్నది. అగ్రరాజ్యాల చేతిలో ఉన్న ఐరాస తన లక్ష్యాలను నెరవేర్చలేకపోతున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ఐరాస బలహీనపడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. 76 ఏళ్లపాటు ప్రపంచ శాంతికి అవిరళమైన కృషి చేసిన ఐరాస మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూడాలి. ఆ దిశగా కృషి చేస్తూ మానవాళిని కాపాడగలదని ఆశిద్దాం. ●

# కుల, చేతివృత్తులకు భరోసా విశ్వకర్మ యోజన

డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల

దేశంలోని కులవృత్తులను, చేతివృత్తులను బలోపేతం చేయడానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లాంటి ఒక బృహత్తరమైన పథకాన్ని విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రారంభించిన గురు-శిష్య పరంపరను లేదా చేతులు, పనిముట్లతో పనిచేసే చేతివృత్తులు, కళాకారులచే సాంప్రదాయ నైపుణ్యాల కుటుంబ ఆధారిత అభ్యాసాన్ని బలోపేతం చేయడం, పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న కొత్త కేంద్ర ప్రభుత్వ పథకం. దేశంలో పేద మధ్యతరగతి సంప్రదాయ చేతివృత్తి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారుస్తుందనే విధంగా ఉంది. భారతదేశంలోని ఈ చేతివృత్తులు, కళాకారులు, వ్యవసాయ కార్మికుల తర్వాత అతిపెద్ద ఉపాధి సమూహం. మనదేశంలో వ్యవసాయేతర రంగంలో 2030 నాటికి దాదాపు 90 మిలియన్ల కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయని అంచనా. ఆ దిశగా సూక్ష్మ, చిన్నసంస్థల పాత్రను పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశంలో 200 మిలియన్లకుపైగా జీవనోపాధి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చేతివృత్తుల ఆర్థికవ్యవస్థతో ముడిపడి ఉంది. 50 శాతం కంటే ఎక్కువ మంది చేతివృత్తుల కళాకారులు మహిళలు, అట్టడుగు వర్గాలకు చెందినవారు ఉన్నారు. పనికి ఆహార పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఒక విప్లవాత్మకమైన విధానాన్ని తీసుకొచ్చి ఉపాధిని కల్పిస్తే, ఈ విశ్వకర్మ పథకం కూడా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేతి వృత్తులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక పరిపుష్టికి దోహదం చేసేలాఉంది. ఎందుకంటే మహాత్మాగాంధీ వంద రోజుల ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమలు జరిగి దేశంలో ఉన్న ప్రజలందరికి వేతన ఉపాధి అందించి దోహదపడింది. ఆ తరువాత దేశంలో అంతటి ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పథకంగా ఈ పథకం దాదాపు ముప్పైలక్షల కుటుంబాలను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగితే తప్పకుండా దేశ చేతివృత్తుల, హస్తకళల ప్రజల ఆర్థిక స్థితిగతులు మారుస్తుంది. విశ్వకర్మ యోజన అనేది సాంప్రదాయక చేతిపనులు, నైపుణ్యాలలో నిమగ్నమై ఉన్న వ్యక్తులకు ఆర్థిక సహాయం అందించడానికి రూపొందించబడిన భారత ప్రభుత్వ దూరదృష్టితో కూడిన కార్యక్రమం. ఈ పథకం హస్తకళాకారులకు బలమైన మద్దతు వ్యవస్థను అందించడానికి, భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో కూడా దోహదపడుతుంది. చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం విశ్వకర్మ యోజన గొడుగు కింద, దేశవ్యాప్తంగా 18 చేతివృత్తుల కులాల సాధికారత కోసం 13వేల కోట్ల రూపాయల ప్రత్యేక కేటాయింపులను కేటాయించారు. ఈ యోజన ద్వారా దాదాపు 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ పథకం హస్తకళాకారులకు రూ. మూడు లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందచేస్తుంది. వారి కళాత్మక కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఆర్థిక పరిమితులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అనుకూలమైన వడ్డీ రేట్లతో దశలవారీ రుణ పంపిణీ ప్రారంభ దశలో ఈ పథకం చేతివృత్తుల వారికి ఐదుశాతం వడ్డీరేటుతో రూ.ఒక లక్షవరకు రుణాలను అందచేస్తుంది. ఈ వడ్డీరేటు ప్రస్తుత మార్కెట్ రేట్లకంటే గణనీయంగా తక్కువగా ఉంది. కళాకారులు అధిక వడ్డీఛార్జీల భారం లేకుండా క్రెడిట్‌ని పొందగలుగుతారు. తదుపరి దశలో ఈ పథకం ఐదు శాతం వడ్డీ



రేటును కొనసాగిస్తూ రూ. 2లక్షల వరకు క్రెడిట్ మద్దతును అందిస్తుంది. సమగ్ర నైపుణ్యం పెంపుదల వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఈ యోజన అధునాతన శిక్షణా కార్యక్రమాల ద్వారా చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంపొందించడంపై పనిచేసేలా ఉంది. ప్రధాన మంత్రి ఈ పథకం కింద సాంప్రదాయ కళాకారులకు సమగ్ర శిక్షణా కార్యక్రమం ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి అమూల్యమైన అవకాశాన్ని అందుకుంటారని, ఈశిక్షణ వడ్రంగులు, టైలర్లు, బుట్టలు అల్లేవారు, క్షురకులు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరులు, మిఠాయిలు చేసేవారు, చెప్పులు కుట్టేవారు, ఇతరుల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి వారికి అధునాతన సాంకేతికతలు, జ్ఞానంతోసాధికారత కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని పెంపొందించడం ద్వారా ఉపాధి కల్పించడం దీని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం కింద వివిధ శిక్షణా కార్యక్రమాల మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. దీనివల్ల చేతివృత్తిదారులు ఎలాంటి ఆర్థికభారం లేకుండా నాణ్యత శిక్షణ పొందగలుగుతారు. సాంప్రదాయ కళాకారుల ఆదాయాలను పెంచడం, సాంప్రదాయ కళలు, చేతిపనుల రంగంలో కొత్త ఉద్యోగాలు, అవకాశాలను సృష్టించడం, భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, ప్రచారం చేయడం, అలాగే సాంప్రదాయ భారతీయ కళలని, చేతిపనులను ప్రపంచ మార్కెట్లో మరింత పోటీగా మార్చడం లక్ష్యాలుగా పెట్టుకొని పనిచేసే గ్రామీణ స్థాయిలో సాంప్రదాయ వృత్తులలో కొత్త అవకాశాలని సృష్టించవచ్చు. నేటి ఆధునిక కాలంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధి అవకాశాల కోసం ఎక్కువగా నగరాలకు వలస వస్తున్న ఈ తరుణంలో కులవృత్తులపై ఆధారపడిన వారికి ఇతర వృత్తులపై ఆధారపడకుండా సొంత వృత్తిని కొనసాగించడానికి దోహదపడుతుంది. అలాగే చేతివృత్తుల వారికి సులభంగా రుణాలు అందేలా చూడటం, నైపుణ్యాన్ని మెరుగుపరచడం అధునాతన సాంకేతికతలు, పరిజ్ఞానంతో కళాకారులను సన్నద్ధం చేయడం, ఆధునిక సాధనాలను కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం అందించడం, డిజిటల్ లావాదేవీలను స్వీకరించడానికి చేతివృత్తుల వారిని ప్రోత్సహించడం, చేతివృత్తుల వారి చేతి పనులను సమర్థవంతంగా మార్కెటింగ్ చేయడంలో వారికి సహాయం చేయడం లాంటివి ఇందులో ప్రధానంగా ఉన్నా వారికి ఈఅంశాలపై పూర్తి అవగాహన కల్పించాలి. అప్పుడే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయి. ఈ పథకం పునాది కేంద్ర మద్దతుతో నిర్మించబడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం దానిసమర్థవంతమైన అమలులో కీలకం. అందుకు రాష్ట్రప్రభుత్వాలు సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా 18 కులాలకు సంబంధించిన వారికి మూడులక్షల రూపాయలవరకు ఎటువంటి షూరిటీలేకుండా లోన్లు మంజూరు చేయడంవల్ల వారికి కొంత ఆర్థికంగా సహాయం చేసినట్లు అవుతుంది. అదేవిధంగా వారు కులవృత్తులలో నూతన ఉత్పత్తులను తయారు చేయడానికి కావలసిన శిక్షణను కూడా ఇవ్వడం వల్ల వారు కొంత ఆర్థికంగా ఎదిగి పేదరిక సూచి కంటే మెరుగైన స్థానంలోకి వెళ్లే అవకాశాలున్నాయి. విదేశీ ఉత్పత్తులు కాకుండా స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులకు ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం పలు కులవృత్తులకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల నగదు ప్రకటిస్తున్నారు. కానీ లబ్ధిదారుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అదే విధంగా వారికిస్తున్న ఆర్థికసహాయం చాలాతక్కువ. ఏదిఏమైనా కులవృత్తులను ప్రోత్సహించడానికి దేశంలో ఉన్న పేద మధ్యతరగతి వెనుకబడిన బిసివర్గాలను సాంప్రదాయక కులవృత్తులపై ఆధారపడుతున్న వారిని ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం తప్పకుండా సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నారు. ●

# పిల్లలకు ఫుల్ ఫేర్



## రైల్వేకు రూ.2800 కోట్ల ఆదాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** రైళ్లలో చిన్నారుల ప్రయాణానికి సంబంధించి సవరించిన నిబంధనల కారణంగా భారతీయ రైల్వేకు రూ.2800 కోట్లు అదనపు ఆదాయం సమకూరింది. సవరించిన నిబంధనలు అమల్లోకి వచ్చి ఏడేళ్ల కాగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.560 కోట్లు వచ్చినట్లు రైల్వే శాఖ పేర్కొంది. ఈ మేరకు ఆర్‌టిఐ దరఖాస్తుకు రైల్వే శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సమాచారం ఇచ్చింది. రైళ్లలో ఒకప్పుడు 5-12 ఏళ్ల చిన్నారులకు సపరేట్ బెర్త్ ఎంచుకున్నా టిక్కెట్ ధరలో సగం మాత్రమే వసూలు చేసేవారు. 2016 మార్చి 31న కొత్త నిబంధనలను రైల్వే శాఖ ప్రకటించింది. సపరేట్ బెర్త్/సీటు ఎంచుకుంటే పెద్దల్లానే పూర్తి టిక్కెట్ ధర వర్తిస్తుందని తెలిపింది. ఒకవేళ సపరేట్ బెర్త్ వద్దనుకుంటే హాఫ్ టిక్కెట్ వర్తిస్తుంది. ఈ నిబంధనలు 206 ఏప్రిల్ 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 2016–17 నుంచి 2022–23 వరకు వేర్వేరు ఆర్థిక సంవత్సరాల్లో రైల్వే శాఖకు ఎంత మొత్తం ఆదాయం సమకూరిందీ ఆర్‌టిఐ దరఖాస్తుకు రైల్వే శాఖ సమాధానం ఇచ్చింది. గడచిన ఏడేళ్లలో ఫుల్ ఫేర్ చెల్లించి సపరేట్ బెర్త్/సీటును వినియోగించుకుని 10 కోట్ల చిన్నారులు ప్రయాణించినట్లు రైల్వే శాఖ తెలిపింది. 3.6 కోట్ల మంది మాత్రమే హాఫ్ టిక్కెట్ ధర చెల్లించినట్లు పేర్కొంది. అంటే రైళ్లలో ప్రయాణించే చిన్నారుల్లో 70శాతం మంది ఫుల్ టిక్కెట్ చెల్లించే ప్రయాణిస్తున్నట్లు వెల్లడైందని ఆర్‌టిఐ కార్యకర్త చంద్రశేఖర్ గౌర్ పేర్కొన్నారు. దూర ప్రయాణాలు చేసే వారు సపరేట్ బెర్త్ వినియోగించుకుంటున్నారని, దీనివల్ల రైల్వేకు అదనపు ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

## తక్షణమే అమలుకురావాలి
## ఒబిసి మహిళలకూ కల్పించాలి
## లోక్‌సభలో బిల్లుపై చర్చలో సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** లోక్‌సభలోప్రవేశపెట్టినమహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తున్నదని పార్టీ పార్లమెంటరీ విభాగం చీఫ్ సోనియాగాంధీ ప్రకటించారు. అయితే ఈ కోటాను తక్షణమే అమలుచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఒబిసి మహిళలకు సైతం రిజర్వేషన్లు ఉండాలని రానున్న కొత్తచట్టంలో ఈ అంశాన్ని కూడా జోడించాలని ఆమె డిమాండ్‌చేసారు. ప్రతిపక్షం వైపునుంచి మహిళా బిల్లుపై చర్చను ప్రారంభించిన సోనియా మాట్లాడుతూ ఈ బిల్లు తీసుకురావడంలో జరిగిన జాప్యం వల్ల భారతీయ మహిళలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. దివంగత ప్రధాని తన భర్త రాజీవ్‌గాంధీ కన్నకలలు పాక్షికంగా మాత్రమే సాకారంఅయ్యాయన్నారు. ఈ బిల్లు పూర్తిగా ఆమోదం పొందితే తన భర్త కలలు సిద్ధించినట్లవుతుందని అన్నారు. బిల్లు ఆమోదించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే తమకు ఆందోళన కూడా ఉందని, గడచిన 13 ఏళ్లుగా భారతీయ మహిళలు రాజకీయ అవకాశాలకోసంఎంతో ఎదురుచూస్తున్నారని, ఇపుడు వారిని మరికొంతకాలం వేచి ఉండాలని చెపుతున్నారని, రెండు, నాలుగు, ఆరు, లేదా నిమిదేళ్లు ఇలా ఎంతకాలం అనికాంగ్రెస్ పార్లమెంటరీచీఫ ్ ప్రశ్నించారు. భారతీయ మహిళల పట్ల ఈ వై ఖరి సమం జ సమేనా అ ని ఆమె ప్ర శ్నించా రు. ఈ బిల్లును వెంటనే అమలుకు తీసు కు రావా ల న్న ది కాం గ్రెస్ పార్టీ డిమాండ్ అని పూర్తి గా అమ లు చేయ డంతోపాటు ఎస్సీ,ఎస్టీ ఒబిసి మహిళ కలలు కూడా సాకారం అయ్యేటట్లు రిజర్వేషన్లలో పొందుపరచాలని కోరారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బిల్లులో ఈరిజర్వేషన్లు 15 ఏళ్లపాటు కొనసాగుతాయని, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కొనసాగుతాయని, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపరిధిలోనే మహిళా రిజర్వేషన్లు ఉంటాయని అన్నారు. నారీశక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లును తక్షణమే అమలుకు తీసుకురావాలని, అన్ని అడ్డంకులను దాటేటట్లు చర్యలు చేపట్టి అమలుచేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలిపారు. పొగవరుని పొయ్యిలనుంచి కిచెన్లనుంచి ప్రకాశవంతమైన స్టేడియంలవరకూ భారతీయ మహిళల ప్రయాణం సుదీర్ఘమైనదని అన్నారు. చివరకు తాము అనుకున్న లక్ష్యాలకు చేరారని సోనియా కొనియాడారు. భారతీయ మహిళలు సహనానికి ఓర్పునకు మారుపేరని సముద్రమంత విశాలమైన మనసు ఉన్నవారని ఆమె కొనియాడారు. తన సొంత ప్రయోజనాలకోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఎప్పుడూ తప్పులు చేయదని, హిమగిరుల వంటి సమున్నత స్థానం సాధించారని, సంక్లిష్టసమయాల్లో భారతీయ మహిళచ్చే నైతిక మద్దతు ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఒకమహిళ ఓర్పును సహనాన్ని అంచనావేయడం కష్టమని, అవిశ్రాంతంగా పనిచేస్తుందని, అలుపు అనేది ఆమెకు తెలియదని సోనియా పేర్కొన్నారు. ఈ బిల్లుప్రవేశపెట్టిన రోజు తనకు ఎంతో కీలకమైన రోజని, తన జీవితభాగస్వామి రాజీవ్‌గాంధీ మొట్టమొదటిసారి రాజ్యాంగ సవరణను తెచ్చి మహిళలను ప్రోత్సహించే బిల్లును తెచ్చారని, ఫలితంగానే స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందన్నారు. అయితే రాజ్యసభలో ఏడు ఓట్లతోనే వీగిపోయిందని, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పివినరసింహారావు హయాంలో అది ఆమోదం పొందిందన్నారు. ఈ బిల్లుసవరణ కారణంగానే నేడు దేశంలో 15 లక్షల ఎన్నికైన మహిళాప్రతినిధులు స్థానిక సంస్థల్లో ఉన్నారన్నారు.తొలుత సభాకార్యకలాపాలుప్రారంభం కాగానే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ బుధవారం ఈ బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టారు. మహిళా సాధికారతకు నిర్దేశించిన ఈ బిల్లును రాజకీయాలకు అతీతంగా ఆమోదించాలనికోరారు. దీనితోపాటు రాజ్యాంగసవరణ బిల్లును కూడా లోక్‌సభలోప్రవేశపెట్టారు. కొత్తపార్లమెంటు భవనంలోప్రవేశపెట్టిన మొట్టమొదటి బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లుకావడం విశేషం. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో ఈ రిజర్వేషన్లద్వారా 33శాతం అమలుకు వస్తుందని అన్నారు. జనాభా గణన, పునర్విభజన ప్రక్రియ పూర్తయినతర్వాతనుంచి ఈ రిజర్వేషన్లు అమలుకువస్తాయన్నారు.

# కెనడా నిప్పుతో చెలగాటమాడుతోంది

## భారత్‌పై ఆరోపణలకు అమెరికా నిపుణుల హెచ్చరిక

**ఒట్టావా, సెప్టెంబరు 20:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై పలు దేశాలు స్పందిస్తున్నాయి. అమెరికాలోని కొంతమంది నిపుణులు ట్రూడో తీరును తీవ్రంగా ఖండించారు. కెనడా చర్య సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. అటు ఈ వ్యవహారంపై స్పందించిన ఆస్ట్రేలియా భారత్‌పై కెనడా ఆరోపణలు ఆందోళనకరమని పేర్కొంది. భారత్, కెనడా మధ్య చోటు చేసుకున్న పరిణామాలపై వాషింగ్టన్‌లో హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ ఖలిస్తానీ ఉద్యమాన్ని లాభార్జనగా చూస్తున్న కొంత మంది చేతుల్లో ట్రూడో కీలుబొమ్మగా మారారు. ఖలిస్థానీ నేత హత్యలోకి భారత్‌ను లాగుతూ అతడు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఇది రాజకీయంగా ట్రూడోకు దీర్ఘకాలంలో లాభం చేకూరుస్తుందేమోగానీ, నాయకత్వ లక్షణం మాత్రం కాదు. ఈ వ్యవహారంలో అమెరికా నేతలు ఎట్టిపరిస్థితుల్లో జోక్యం చేసుకోకూడదని భావిస్తున్నాం. ఎందుకంటే కెనడా నిప్పుతో చెలగాటమాడుతోంది అని ట్రూడో తీరుపై మండిపడ్డారు. భారత్‌పై కెనడా ఆరోపణలు ఆందోళనకరం. అయితే ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మా భాగస్వామ్య పక్షాలతో కలిసి తాజా పరిణామాలను మేం సునిశితంగా పరిశీలిస్తున్నాం. మా ఆందోళనలనుభారత్‌తో కూడా పంచుకున్నాం. దీనిపై ఇంతకంటే మేం మాట్లాడలేం అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ విలేకరులతో అన్నారు. అటు బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపి తన్మన్‌జీత్ సింగ్ కూడా దీనిపై ట్విటర్ వేదికగా స్పందించారు. కెనడా వ్యాఖ్యలు ఆందోళనకరం. దీనిపై యుకె ప్రభుత్వంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. న్యాయం జరగాలి అని పేర్కొన్నారు. ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్‌తీవ్రంగా ఖండించింది. ఇదే సమయంలో భారత రాయబారిపై కెనడా బహిష్కరణ వేటు వేయగా, బదులుగా భారత్ ఆ దేశ రాయబారిని బహిష్కరించింది. దీంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

# ప్రస్తుతం 81 మంది ఉన్నాం

## త్వరలో 181 అవుతాం

## బిజెపి ఎంపి హేమామాలిని



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాను మద్దతిస్తున్నట్లు బిజెపి ఎంపి హేమామాలిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళల కోసం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయంతో సెప్టెంబరు 19 చారిత్రాత్మక రోజుగా మారింది. నూతన పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ మొదటి బిల్లు త్వరలోనే ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నాం. ప్రస్తుతం 81 మంది మహిళా ఎంపిలున్నారు. ఈ బిల్లు తర్వాత మా సంఖ్య దాదాపు 181 అవుతుంది. దీంతో మహిళా ప్రాతినిథ్యం పెరుగుతుంది. మహిళలకు ఆకాశమే హద్దు. కాబట్టి మరింత ఉత్సాహంతో ప్రజా జీవితంలో పని చేసేందుకు వారు ముందుకురావాలి అంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కొత్త పార్లమెంట్ భవనంలో లోక్‌సభ మొదటి సమావేశంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడంతో పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతునిస్తున్నట్లు అగ్రనాయకురాలు సోనియాగాంధీ తెలిపారు. ప్రస్తుతం ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది.

# 'హిందుస్థాన్' ఆస్తులు జప్తుచేసిన ఇడి



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హిందూస్థాన్ ఇన్‌ఫ్రాకాన్‌కు సంబంధించిన 71.48 కోట్ల స్థిరాస్తులను జప్తుచేసింది. అవినీతికి సంబంధించిన కేసులో ఈడీ వెంటనే కంపెనీస్థిరాస్తులను స్తంభింపచేసింది. వ్యవసాయేతర భూములు, నివాసిత భవనాలు వంటివి కర్ణాటకలోని మైసూరు, బెంగళూరు నగరాల్లో ఉన్నట్లు ఈడీ ప్రకటన విడుదలచేసింది. దక్షిణ కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్రాంతంలోకూడా ఉన్నాయని ఈడీ వివరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలో ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పిన ఈడీ తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని వెల్లడించింది.

# సియాచిన్‌లో కూడా లేడీ నర్సులేనా?

## సైన్యంలో పురుషులను నర్సులుగా ఎందుకు నియమించరు: హైకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సైన్యంలో పురుష నర్సుల నియామకాలపై నిషేధం వెనుక ఉన్న హేతుబద్ధతను ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. సాయుధ దళాలలో లింగ సమానత్వం గురించి మాట్లాడుతూ సియాచిన్‌లో మహిళా అధికారిని నియమించగలిగినప్పుడు ఒక పురుషుడిని కూడా సైన్యంలో నర్సుగా ఎందుకు నియమించకూడదని నిలదీసింది. సైన్యంలో కేవలం మహిళలకే నర్సులుగా అవకాశం కల్పించే మిలిటరీ నర్సింగ్ సర్వీస్ ఆర్డినెన్స్ 1943, మిలిటరీ నర్సింగ్ సర్వీస్ రూల్స్ 1944ను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్రశర్మ, జస్టిస్ సంజీవ్ నరులతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ సైన్యంలో ఈ సంప్రదాయం దీర్ఘకాలం నుంచి కొనసాగుతోందని తెలిపారు. అయితే లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పుడే చట్టాన్ని తీసుకొచ్చిందని ఆమె అన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ ప్రకటనకు మద్దతు తెలిపిన ధర్మాసనం అవును, పార్లమెంటులో ఒకవైపు మీరు మహిళలకు సాధికారత గురించి మాట్లాడుతున్నారు. మరోవైపు మీరు పురుషులు నర్సులుగా చేరలేరు అని చెబుతున్నారు. అయితే ఒక మహిళ అయితే సియాచిన్‌లో విధులు నిర్వర్తించినప్పుడు, పురుషుడిని నర్సుగా ఎందుకు నియమించకూడదు అని ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మహిళలు చేరేందుకు సుప్రీంకోర్టు అనుమతించిందని, లింగవివక్ష తగదని పదే పదే చెబుతోందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని భాటి ధర్మాసనానికి తెలిపారు. ఇదిలా ఉండగా పిటిషన్ వేసిన ఇండియన్‌ప్రొఫెషనల్ నర్సుల సంఘం తరఫున న్యాయవాది అమిత్ జార్జ్ మాట్లాడుతూ ఇప్పుడు అన్ని ఆసుపత్రుల్లో పురుష నర్సులు ఉన్నారు. ఒక వర్గాన్ని మినహాయించే పద్ధతికి సైనిక వ్యవస్థలో కూడా చోటు లేదని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని అన్నారు. అనంతరం తదుపరి విచారణను నవంబరుకు వాయిదా వేసింది. అంతకుముందు ఈ విషయంలో కేంద్రం వైఖరిని తెలియచేయాలని ధర్మాసనం కోరింది. నర్సింగ్ శిక్షణ పొంది, అర్హత కలిగిన అనేక వేల మంది పురుషులు దేశంలో ఉన్నారు. సైన్యం నర్సింగ్‌కార్ప్స్‌లో వారికి అవకాశం కల్పించకపోవడం అన్యాయం. రాజ్యాంగ విరుద్ధం ఇది వారి ఉపాధి, వృత్తిపరమైన పురోగతిని కోల్పోయేలా చేస్తోంది అని నర్సుల సంఘం తన అభ్యర్థనలో పేర్కొంది. దీని వల్ల సైన్యం, దేశం నిబద్ధత కలిగిన నిపుణుల సమూహాన్ని కూడా కోల్పోతోందని తెలిపింది.



# లోక్‌సభ ఎన్నికల కోసమే హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లు

## టిఎంసి కాకోలిఘోష్ దస్తీదార్, జెడియు రాజీవ్‌రంజన్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావిడిగా బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకురావడం కేవలం రాజకీయ జిమ్మిక్కులేనని, మహిళలపై ప్రేమతో కాదని, కేవలం రాజకీయ లబ్ధికోసమేనని టిఎంసి, జెడియులు విమర్శించాయి. లోక్‌సభలో ఈ చర్చపై జెడియు నేత రాజీవ్‌రంజన్‌సింగ్ మాట్లాడుతూ ఈ బిల్లు కేవలం ఓటుబ్యాంకు జిమ్మిక్కు మాత్రమేనని అన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచేందుకు ఈ బిల్లును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము సిద్ధమేనని,మేం మద్దతిస్తున్నట్లు తెలిపారు. మహిళకు సంపూర్ణ సాధికారత చేకూరాలనే కోరుతున్నామన్నారు. 2024 ఎన్నికలంటే బిజెపికి భయం పట్టుకుందని, ఇండియా కూటమి ఆవిర్భావంనుంచీ కూడా భయం మొదలయిందని, అందుకనే మహిళా ఓటుబ్యాంకుకోసం బిజెపి ఈ జిమ్మిక్కులు చేస్తోందన్నారు. ఇదే బిల్లుపై టిఎంసి ఎంపి కాకోలి ఘోష్ దస్తీదార్ మాట్లాడుతూ బిజెపి 2024 ఎన్నికలనుంచే అమలుచేయాలన్న చిత్తశుద్ధితో లేదని 2014లో ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదని, హడావిడిగా ఇప్పుడే తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని టిఎంసి ఎంపి కాకోలి ఘోష్ దస్తీదార్ విమర్శించారు. కనీసం వచ్చేఏడాది జరిగే పార్లమెంటు ఎన్నికలనుంచి అయినా అమలుచేసే చిత్తశుద్ధి బిజెపిలో కనిపించడంలేదన్నారు. అందులోనూ ఈ బిల్లు షరతులతో కూడిన బిల్లుగా ఉందని, వివాదాస్పద నియోజకవర్గాలపునర్విభజన, జనాభా గణన తర్వాతనే అమలుచేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, దీనివల్ల భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో బలం తగ్గుతుందని, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు బలం పెరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. పునర్విభజన కసరత్తు బిజెపికి బలంచేకూర్చేందుకేనని, ఎందుకంటే పార్టీ ఎక్కువ మంది ఎంపిలను హిందీ బెల్ట్‌నుంచే పొందుతుందని ఆందోళన వ్యక్తంచేసారు. జనాభా నియంత్రణలో విఫలం అయిన రాష్ట్రాలనుంచే ఎక్కువమంది ఎంపిలు వస్తారని, ఈరాష్ట్రాలు ఇప్పటికీ మహిళా సాధికారతలో వెనుకబడే ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్; సిపిఐ వంటి పార్టీలు కూడా ఇదే ఆందోళన వ్యక్తంచేసాయి. ప్రస్తుత బిల్లును ఆమోదించినప్పటికీ కూడా ప్రభుత్వ వైఖరి చూస్తుంటే 2034నాటికి మాత్రమే అమలవుతుందన్న ఆందోళన కాకోలి వ్యక్తంచేసారు.దేశం పేరు, నగరాల పేర్లు మార్చడానికి ఉన్న ప్రాధాన్యతలు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘనులపై చర్యలు తీసుకోవడంలో లేదని, బిజెపి మహిళా ఎంపిలు ఈ దిశగా ఎందుకు ఆలోచించడంలేదని, వారి దృక్పథం మారాలని కోరారు. తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, దేశప్రతిష్ఠను విశ్వవ్యాప్తంచేసిన రెజ్లర్లు జంతర్‌మంతర్‌లో ఆందోళన చేస్తే ఇప్పటికీ చర్యలు



లేవని, ఈ వేధింపులకు పాల్పడిన వ్యక్తి ఈరోజు మనమధ్య సభలో ఉన్నారని టిఎంసి ఎంపి విమర్శించారు. ఇదేనా మహిళలపట్ల మనకున్న గౌరవం, ఇదేనా మహిళా సంక్షేమానికి బిజెపి ఇచ్చే ప్రాధాన్యం అని కాకోలి ఘోష్‌ప్రశ్నించారు. హత్రాస్, ఉన్నావ్‌లలో మహిళలపై హత్యాచారాలుజరిగాయని, చిన్నారి ఆశీఫాను రాళ్లతో కొట్టిచంపారని, రజ్లర్లపైనా చేయిచేసుకున్నారని ఇదేనా మహిళలకిచ్చే గౌరవం అని ప్రశ్నించారు. మహిళా సాధికారతపై మాట్లాడుతున్న పార్టీ 16 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,దురదృష్టం ఏమిటంటే పార్టీపరంగా ఈ 16 రాష్ట్రాల్లో ఒక్కరు కూడా మహిళాముఖ్యమంత్రి లేరని గుర్తుచేసారు. మాపార్టీ అధినేత్రి మమతా బెనర్జీ మహిళలకు ముందే గుర్తింపు తెచ్చారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా మారాష్ట్రంలో మహిళాప్రాతినిధ్యం ఉందన్నారు. రాజ్యసభలో 33శ్శాతానికిపైగా ఉన్నామని, పార్లమెంటరీ విధానంతోనే మేం అమలుచేసామని టిఎంసి సుమారుగా 40శాతం మహిళ సభ్యులను కలిగి ఉందని అన్నారు. జాతీయ నేరరికార్డులబ్యూరో గణాంకాల్లోకూడా బెంగాల్‌లో అతితక్కువ నేరాలు మహిళలపై నమోదయ్యాయన్నారు. అదే ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా అత్యాచారంకేసులున్నాయని, 56వేలుగా నమోదయితే రాజస్థాన్‌లో 40వేలు,మహారాష్ట్రలో 39వేల కుపైగా కేసులునమోదయిన అంశాన్ని దస్తీదార్ గుర్తుచేసారు.

# మహిళా రిజర్వేషన్‌లో దక్షిణాదికి తక్కువ? ఉత్తరాదికి ఎక్కువా!

## చర్చకు దారితీసిన కుటుంబ నియంత్రణ వ్యవస్థ


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు జనాభా గణన, శాస్త్రీయ పునర్విభజన లింకు పెట్టడంతో జనాభా గణన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదన్న వాదనలు వినవస్తున్నాయి.మహిళా రిజర్వేషన్‌పై పార్లమెంటులో చర్చ జరుగుతున్న నేపథ్యంలో పునర్విభజన జరిగిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సీట్లు మాత్రమే మహిళలకు అందుతాయని, ఎందుకంటే ఆ రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ చట్టబద్ధంగా కొనసాగుతోందని, అదే ఉత్తర భారత దేశంలో మహిళల జనాభా ఎక్కువ ఉన్నందున తమకు ఎక్కువ సీట్లు వస్తాయని, దక్షిణాదికి తక్కువ ప్రాతినిధ్యం వస్తుందన్న ఆందోళనలు పెరిగాయి. ప్రభుత్వం ఈ ఆందోళనను గమనించి అవసరమైన మేరకు చర్యలుతీసుకుంటుందని ఎంపిల్లోనే చర్చలు బయలుదేరాయి. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల అనంతరం నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి రిజర్వేషన్లు అమలుచేస్తారు. ఇందుకు సంబంధించి డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలి. అన్ని పార్టీలప్రతినిదులతో కొనసాగుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# అప్పు చెల్లించలేదని చిరు వ్యాపారిని నగ్నంగా ఊరేగించిన కమిషన్ ఏజెంట్

**లక్నో, సెప్టెంబరు 20:** తీసుకున్న రుణం చెల్లించలేదని ఓ చిరు వ్యాపారిపై కొందరు వ్యక్తులు తమ ప్రతాపం చూపించారు. అతడిని తీవ్రంగా గాయపరిచి అనంతరం నగ్నంగా ఊరేగించారు. ఈ అమానవీయ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకొంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నోయిడాకు చెందిన ఒక వ్యక్తి వెల్లులి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే వ్యాపరాంలో పెట్టుబడి కోసం నెల క్రితం మార్కెట్లో కమీషన్ ఏజెంట్ సుందర్ నుంచి రూ.5,600లను అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఏజెంట్ వచ్చి తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగాడు. ఆ చిరు వ్యాపారి తన వద్ద ఉన్న రూ.2,500లను అతడికి ఇచ్చాడు. మిగిలిన డబ్బు చెల్లించేందుకు కాస్త సమయం కావాలని అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఏజెంట్ మరికొందరితో కలిసి ఆ వ్యాపారిపై విరుచుకుపడ్డాడు. అతడిని గదిలో వేసి కర్రలతో చితకబాదారు. అంతటితో వారు ఊరుకోలేదు. బాధితుడి దుస్తులు తీసేసి మార్కెట్‌లో నగ్నంగా ఊరేగించారు. దీనికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరస్గఆ మారింది. దీంతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తూ, కామెంట్లు పోస్టు చేశారు. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు ఏజెంట్ సుందర్‌తో పాటు మరొకరిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలియచేశారు.

# రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్, సెక్యులర్' మాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** పార్లమెంటు కొత్త భవనంలోకి ఎంపీలు అడుగుపెట్టిన సమయంలో వారికి భారత రాజ్యాంగ ప్రతులను అందించారు. అయితే అందులోని పీఠికలో



సోషలిస్ట్, సెక్యులర్ పదాలు లేకపోవడం వివాదాస్పదమయ్యింది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీతో పాటు ఇతర పార్టీల నేతలు తీవ్రంగా మండిపడ్డారు. వాటిని తొలగించడం రాజ్యాంగంపై దాడేనన్నారు. ఎంపీలకు ఇచ్చిన రాజ్యాంగ కొత్త కాపీల్లోని పీఠికలో 'సోషలిస్ట్, సెక్యులర్' పదాలు లేవు అని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే ముందు పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో ఆమె మాట్లాడారు. ఇదే విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, '1976లో చేసిన సవరణతో వాటిని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన విషయం మనకు తెలుసు. తాజాగా ఇచ్చిన ప్రతుల్లో ఇవి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చాలా తెలివిగా ఈ పనిచేసినట్లు అనిపిస్తోంది. ఇది ఆందోళన కలిగించే విషయం' అని అన్నారు. ఇక సిపిఎం నేత బినోయ్ విశ్వమ్ మాట్లాడుతూ ఆ పదాలను తొలగించడం నేరమన్నారు. ఒకసారి సవరణలు నోటిపై చేసిన తర్వాత పాత రాజ్యాంగాన్ని ప్రచురించకూడదని విపక్ష నేతలు స్పష్టం చేస్తున్నారు. రాజ్యాంగ ప్రతుల్లోని పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు లేకపోవడంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్‌వాల్ స్పందించారు. అవి రాజ్యాంగ పీఠిక 'ఒరిజినల్ పత్రాలు' అని పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయంలో అవి లేవని, 1976లో చేసిన 42వ సవరణ ద్వారా వాటిని రాజ్యాంగ పీఠికలో చేర్చినట్లు గుర్తుచేశారు. అయితే తాజా కాపీలు అనుకోకుండా ఇచ్చారా? లేక ఉద్దేశపూర్వకంగానే అందించారా? అనే విషయంపై ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు.




# కుర్మి సంఘాల నిరవధిక రైల్‌రోకో పిలుపు విరమణ

**ఝర్‌గ్రామ్(బెంగాల్):** మూడురాష్ట్రాలపరిదిలో కుర్మి సంఘాలు చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాయి. పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఈ కులానికి సంబంధించి రైల్‌రోకోకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనితో యధావిధిగా అనినన రైళ్లను కొనసాగిస్తామని తూర్పుకోస్తా రైల్వే వెల్లడించింది. కుర్మిసమాజ్ ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించడంతో రైల్వే రాకపోకలు యధావిధిగాపునరుద్ధరిస్తామని ప్రకటించింది. ఆగ్నేయ రైల్వే, తూర్పుకోస్తా రైల్వే ప్రాంతాల్లోని అన్ని రూటుల్లలోను తాము రైళ్లను నడుపుతామని బెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో నిరవధిక రైల్‌రోకోకు కుర్మిసంఘాలు పిలుపు ఇవ్వడంతోముందుపాక్షికంగా మాత్రమే నిర్వహించాలని వెల్లడించాయి. ఈనెల 20వ తేదీనుంచి నిరవధి రైల్‌రోకో తప్పదని హెచ్చరించాయి. అంతకుముందు రద్దుచేసిన, రూట్లను బదలాయించిన అన్ని రైళ్లను తిరిగి యధావిదిగా పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. మా సంఘాల సీనియర్ నాయకులను పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని, సమిష్టి నిర్ణయంతో భవిష్యత్తు కార్యాచరణ ఈనెల 30న మళ్లీప్రకటిస్తామని అన్నారు. ఆదివాసి కుర్మిసమాజ్ నాయకుడు అజిత్ మహతో మాట్లాడుతూ పూరూలియాలో జరిగే సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. తోతెమిక్ కుర్మివికాస్‌మోర్చా నాయకుడుశీతల్ ఓహ్‌దార్ మాట్లాడుతూ బుధవారం నుంచి తమ ఆందోళనను జార్ఖండ్‌లో మళ్లీ కొనసాగిస్తామని చెప్పారు. అయితే రైల్‌రోకోను మాత్రం కుర్మిసంఘాలు ఉపసంహరించుకున్నాయి. దీనివల్ల మూడు రాష్ట్రాల్లోని తొమ్మిది రైల్వే స్టేషన్లలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలులో కుర్మాలీ భాషను చేర్చాలని కుర్మికులస్తులను ఎస్టీజాబితాలోచేర్చాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. కుర్మితెగ ఎంపిలుతమ డిమాండ్‌ను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రస్తావించాలనికోరారు. నిరవధిక రైల్‌రోకోను మూరి, గోమోహ్, నిమిధ్, ఘాగ్రా స్టేషన్లలో నిర్వహించాలని, బెంగాల్‌లోని ఖేమాసులీ, కుస్తార్ స్టేషన్లే, హరిచందన్‌పూర్; జారైకేలా, ధన్‌పూర్ ఒడిశా రాష్ట్రంలోని స్టేషన్లలోను నిరవధిక రైల్‌రోకో నిర్వహించాలని ముందు నిర్ణయించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఆ ఇద్దరూ... సహృదయులు

## - స్నేహమే జీవితం గా భావించిన వారు - దీర్ఘకాలం సీసీగా పనిచేయడం గొప్ప





ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్మన్ శ్రీ వెంకట రమణ జయరాజు అధ్యక్షత వహించారు. కొత్తపల్లి భుజంగరాయులు(నాని).వైస్ చైర్ పర్సన్. కామన నాగిని వైస్ చైర్ పర్సన్ మరియు కౌన్సిల్ సభ్యులు మరియు.మున్సిపల్ కమీషనర వెంకటేశ్వరరావు మున్సిపల్ సిబంది హాజరయ్యారు. ఉదయం నరసాపురం పురపాలక సంఘం 16వ వార్డు మెంబర్ అయిన శ జయరాజ్ గుండెపోటుతో స్వర్గస్తులైనారు. వారి మృతి పట్ల సంతాపం తెలియచేప్పుటకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ పరచినారు మరియు నరసాపురం పురపాలక సంఘం కౌన్సిల్ గుమస్తా (సి3), రికార్డు అసిస్టెంట్ అయిన వై వెంకట రత్న భాస్కర్ గుండె పోటుతో స్వర్గస్తులైనారు. వారి మృతి పట్ల సంతాపం తెలియచెప్పుటకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ పరచినారు అకస్మాత్తుగా కన్నుమూసిన జయరాజ్ సింగ్ ఉద్యోగి భాస్కర్ ఇద్దరూ కూడా ఎంతో సహృదయాలని వక్తలు తెలిపారు భాస్కర్ చాలా కాలం చైర్ పర్సన్ ఎవరు ఉన్నా సరే పార్టీ రహితంగా అందరూ మనలను అందుకుంటూ దాదాపు 25 సంవత్సరాల నుండి కౌన్సిలకు గొప్ప సేవలు అందించారు అన్నారు కోటిపల్లి సురేష్ వై కేస్ అవేదా సుల్తానా కొప్పాడ కృష్ణవేణి వన్ ఎం రెడ్డి శ్రీనివాస్ తదితరులు తమ సంతాపాన్ని తెలిపారు

# నేడు పురందరేశ్వరి రాక

ప్రభాతవార్త నర్సాపురం : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురంధరేశ్వరి గురువారం నరసాపురం రానున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారిన తాతాజీ తెలిపారు. బుధవారం నర్సాపురంలో బిజెపి నాయకుడు మేకల సతీష్ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా పురందరేశ్వరి పర్యటన వివరాలు వెల్లడించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ పుట్టినరోజులు పురస్కరించుకుని అక్టోబర్ రెండవ తేదీ వరకు పార్టీ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా స్థానిక అల్లూరి సాంస్కృతిక కళా కేంద్రంలో మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం గురువారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ పురోభివృద్ధికి పురంధరేశ్వరి నాయకత్వంలో అంతా ఐక్యంగా ముందుకు సాగుతున్నట్లు వర్మ వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉనమట్ల కప్పర్తి,నియోజకవర్గ బిజెపి



ఇంచార్జ్ పులపర్తి వెంకటేశ్వరరావు, పట్టణ మండల,అధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వరరావు పెద్దిరాజు, లక్ష్మీనారాయణ, మోచర్ల శిరీష, కొప్పర్తి బాబు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం : ఆళ్ల నాని




**ప్రభాతవార్త-ఏలూరు :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. స్థానిక 28వ డివిజన్ తంగెళ్ళముడి 2 సచివాలయం, 9వ డివిజన్ 58వ సచివాలయం పరిధిలో ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు-పరిష్కారాలపై సమీక్షా సమావేశాన్ని ఆయన అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సునిశితంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందని వారికి, సదరు సమస్యలను సరిచేసి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పక్షంలో సదరు కారణాన్ని ఫిర్యాదుదారునికి తెలియ చేయాలని అన్నారు. కాగా గడపగడపకు కార్యక్రమం సందర్భంగా పలువురు ఆళ్ల నానిని కలిసి తమకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు ఆరుగురు లబ్ధిదారులకు ఆళ్ల నాని చేతుల మీదుగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

**-రూ.75 లక్షల అభివృద్ధి పనులకు ఆమోదం :**
ఏలూరు నగరంలోని 28 వ డివిజన్ తంగెళ్ళమూడి-2 సచివాలయం పరిధిలో రూ.40 లక్షలు, 9 వ డివిజన్ 58వ సచివాలయం పరిధిలో 35 లక్షల పనులకు ఆమోదం తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ తదితర పనులను ప్రాధాన్యతా క్రమంలో ప్రారంభించాలని ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్, స్థానిక నేతలు కొల్లిపాక సురేశ్ బాబు, తోటకూర కిషోర్, నగర కమిషనర్ వెంకట కృష్ణ, కో- ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, డిప్యూటీ మేయర్ లు గుడిదేసి శ్రీనివాసరావు, ఎన్.సుధీర్ బాబు, తహసిల్దార్ సోమశేఖర రావు, ఆయా శాఖల అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కార్డు ...

## ఏపీలో అమలు చేయకపోవడం దురదృష్టకరం

- బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శ
- ఏపీ మద్యం పాలసీ అక్రమాలపై సిబిఐకి లేఖ రాస్తా
- చంద్రబాబు అరెస్టుకు బిజెపికి ముడి పెట్టడం సరికాదు
- ఏలూరు పర్యటనలో పురందేశ్వరికి ఘన స్వాగతం





**ప్రభాతవార్త-ఏలూరు :** బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి విమర్శించారు. పేద ప్రజల కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన ఆరోగ్య కార్డు ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడికి వెళ్లినా వైద్య సహాయం పొందవచ్చన్నారు. అలాగే ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకూ వైద్య ఖర్చులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. పేదలకు ఉపయోగకరంగా ఉండే ఈ ఆయుష్మాన్ భారత్ ను రాష్ట్రంలో అమలు చేయకపోవడం సరికాదని ఆమె విమర్శించారు. ప్రధాని మోదీ 73వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా పురందేశ్వరి బుధవారం ఏలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా కండ్రిక గూడెం ప్రాంతంలో గల సుఖీభవ కళ్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ ఏపీలో మద్యం పాలసీ అమలులో జరుగుతున్న అక్రమాలపై సిబిఐకి లేఖ రాస్తా అని అన్నారు. మద్యంలో జరుగుతున్న కుంభకోణాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని కేంద్ర పెద్దల దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్ట్ విధానాన్ని బీజేపీ ఆది నుండీ ఖండిస్తూనే ఉందని, చంద్రబాబుపై బిజెపి కేసు పెట్టలేదని, చంద్రబాబు అరెస్టుకు తమ పార్టీకి ముడి పెట్టడం సమంజసం కాదన్నారు. పొత్తుల విషయం కేంద్ర అధిష్టానం చూసుకుంటుందని, సహజంగా ఎన్నికలకు రెండు మూడు నెలల ముందు పొత్తులు అనే వాటిపై నిర్ణయాలు ఉంటాయని అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడతామని ఆమె అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఏలూరు జిల్లాకు విచ్చేసిన పురందేశ్వరికి వట్లూరు టోల్గేట్ వద్ద బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ లతో పాటు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి భారీ కార్లో, బైక్ లతో భారీ ర్యాలీగా బయలుదేరి సత్రంపాడు, కొత్త బస్టాండ్, అశోక్ నగర్ మీదుగా చింతలపూడి రోడ్ లో ఉన్న సుఖీభవ కళ్యాణ మండపానికి చేరుకున్నారు. మోడీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా సుఖీభవ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి పథకాలతో కూడిన ఫోటో ఎగ్జిబిషన్ ను పురందేశ్వరి ప్రారంభించారు. అనంతరం ఆర్ ఎం ఎస్ కాలనీకి చేరుకొని బిజెపి నాయకులు ఏర్పాటుచేసిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పురందేశ్వరి స్థానిక మహిళలకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ప్రధాని మోడీ జన్మదినం రోజు ప్రారంభించిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతి వృత్తుల వారికి లబ్ధి పొందే



గొప్ప అవకాశం కలిగిందని అందుకోసం మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం 13 వేలు కోట్లు రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సకాలంలో ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ కార్డ్ ద్వారా వెళ్తే అనేక ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయడంలేదని విమర్శించారు. పార్లమెంట్ భవన్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కాబోతోందని 33 శాతం రిజర్వేషన్ 2027 నుండి అమలులోకి వస్తుందని వివరించారు. దేశంలో మహిళా సాధికారతకు నిరంతరం కృషి చేస్తున్న మోడీకి మహిళల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉందని, పోలవరం ప్రాజెక్ట్ కేంద్రానికి అప్పగిస్తే నిర్వాసితులకు న్యాయం జరిగేది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నప్పటికీ నివేదికల ఆధారంగా కేంద్రం ఎప్పటికప్పుడు సకాలంలో నిధులు ఇస్తూనే ఉందన్నారు. అనంతరం బిజెపి జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ, జిల్లా ఇన్చార్జ్ ఏపీఆర్ చౌదరి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు శరణాల మారుతి రాణి, మాజీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ కృష్ణ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు సుఖీభవ కళ్యాణ మండపంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందించారు.

# దేశం దీక్షలకు జనసేన మద్దతు



ప్రభాతవార్త నరసాపురం : తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని వారికి సంఘీభావం తెలియజేసిన బొమ్మిడి నాయకర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహిస్తున్న బాబు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలో పాల్గొని వారికి జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలియజేసిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# మంచినీటి చెరువు వద్ద పారిశుధ్య పనులు



ప్రభాతవార్త నర్సాపురం నర్సాపురం పురపాలక పట్టణ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద మున్సిపల్ కమిషనర్ డాక్టర్ .వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో క్లీనింగ్ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పట్టణమంతా పరిశుభ్రమైన శానిటేషన్ చర్యలు చేపట్టాలని అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండగా ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణమంతా స్ప్రేయింగ్ ఫాగింగ్ కార్యక్రమాలను చేపట్టవలసినదిగా సంబంధిత సానిటరీ సిబ్బందికి ఈ కార్యక్రమంలో సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ సెక్రటరీలు , సానిటరీ మేస్త్రీలు మరియు పారిశుధ్య కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# దేశ, విదేశాల్లో చంద్రబాబుకు సంఘీభావం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జంగారెడ్డిగూడెం మండల టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం తాడువాయిలో 8వ రోజు రిలే నిరాహార దీక్షల్లో చింతలపూడి నియోజకవర్గం నుంచి భారీగా మహిళలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ పూలమాలలు వేసి నిరాహార దీక్షలో కూర్చుబెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్చంద్రశేషు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి,జనసేన నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య, మండల ప్రెసిడెంట్ సాయిల సత్యనారాయణలు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో దేశంలోనే కాకుండా విదేశాల్లో సంఘీభావం తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీజిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ శ్రీను, మాజీ ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, దండే పద్మ, ప్రమీల, కన్నా శ్రీదేవి, కొడవటి సత్తిరాజు, ఎస్ఎస్.ఇస్మాయిల్ తదితరలుఉ పాల్గొన్నారు. శిబిరాన్ని సందర్శించిన వారిలోటీడీపీ నాయకులు బొమ్మాజీ అనిల్,



సొంగా రోషన్కుమార్, ఆకుమర్తి రామారావు, పరిమి సత్తిపండు, రావూరి కృష్ణ, చెరుకూరి శ్రీధర్, పిన్నమనేని నాని, టి అంజి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత బస్టాండ్, ఎంబి.సోషల్ క్లబ్ వెనుకనున్న మండల పరిషత్ ఉర్దూ పాఠశాల విద్యార్థులు 40 మందికి ఫౌండేషన్ చైర్మన్ యర్రా అప్పారావు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు కూర్చోవడానికి బల్లలు లేని విషయాన్ని హెడ్ మినిస్ట్రెస్ షేక్ షకీలా తమ దృష్టికి తీసుకొచ్చారని, వీటిని సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ పీరు సాహెబ్, యర్రంశెట్టి శివరామకృష్ణ, చాటపర్తి పోసిబాబు, పెనుమర్తి సురేష్, బేతా రమేష్, మల్లేశ్వరరావు, ఆర్ఎంపీ డాక్టర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 58,456 సిపిఆర్సి పత్రాల పంపిణీ వ్యవసాయ శాఖ జెడి

ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లాలో 2023–24 సంవత్సరంలో 56,433 సిపిఆర్సి పత్రాల పంపిణీ లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 58,456 (103.58%) పత్రాలను కౌలు రైతులకు అందజేయడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలను అనుసరించి రైతు భరోసా విడుదల చేసేనాటికి అర్హులైన 11,676 మంది కౌలు రైతులకు రూ. 8.75 కోట్లను పెట్టుబడి సాయంగా వారి ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన 46,780 కార్డ్స్ కు సంబంధించి రైతులు భూ యజమానులు, లబ్ధి పొందిన కుటుంబాలకు సంబంధించిన సభ్యులు ఉన్నారన్నారు. 2023–24 సం.లో 12,844 మంది కౌలు రైతులకు రూ. 51.33 కోట్లు పంట ఋణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించుట జరిగిందన్నారు. సిపిఆర్సి పత్రాల జాబితాలను సర్వీసు ఏరియా బ్యాంకులకు అందజేసి అర్హత గల కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయించడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# చంద్రబాబు అరెస్టుపై ప్రతి గుండెను టచ్ చేస్తాం




పెనుమంట్ర, సెప్టెంబర్–20, ప్రభాతవార్త: చంద్రబాబు అక్రమ అరెస్టు పై ప్రతి గుండెను టచ్ చేసి వివరిస్తామని నర్సాపురం పార్లమెంట్ దేవాంగ బి సి సాధికారిక సమితి కన్వీనర్ రొబ్బి భాస్కరరావు అన్నారు. ఆచంట నియోజకవర్గంలో తెదేపా బీసీ విభాగం ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జరుగుతున్న సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో చంద్రబాబు నాయుడు అనే నేను మాట వినపడబోతుందని అన్నారు. చంద్రబాబు నాయుడుని జైల్ లో పెట్టి నువ్వు ఆనంద పడుతున్నవేమో జగన్ రెడ్డి..త్వరలో నువ్వు నిద్రలేని రాత్రులు గడపబోతున్నావు గుర్తుపెట్టుకొ అని హెచ్చరించారు. 144 సెక్షన్ పెట్టి మమ్మల్ని నిలువరించాలని ప్రయత్నిస్తే మహా ఉద్యమంగా తయారవుతాం అని అన్నారు. నిరసన తెలియజేయడనికి వస్తున్న కార్యకర్తలను పోలీస్ లు అక్రమ హౌస్ అరెస్టులు చేయడం అన్యాయం అని అన్నారు. మొన్న గుంటూరు జిల్లాలో పదివేల మంది మహిళల స్వచ్ఛందంగా చంద్రబాబు కోసం రోడ్డు ఎక్కారని అన్నారు. బి సి లను అనగదొక్కే కార్యక్రమం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డికి... త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం అని తెలిపారు.

# 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి



చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 20....చింతలపూడి ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.ఈ ఏడాది డిశంబరు చివరినాటికి పనులు పూర్తికావాలి డా. బి.ఆర్. అంభేద్కర్ గురుకుల బాలుర సంక్షేమ పాఠశాల మిగిలిన నిర్మాణపనులు పూర్తిచేసి ప్రారంభాని చింతలపూడిలో రూ. 22 కోట్ల రూపాయలతో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ఈ ఏడాది డిశంబరు చివరి నాటికి యుద్ధ ప్రాతిపధికన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం టి. నర్సాపురం మండలంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో పాల్గొని ఏలూరుకు తిరుగుప్రయాణంలో చింతలపూడిలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి, డా.బి.ఆర్. అంభేద్కర్, గురుకుల బాలుర సంక్షేమ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నిర్మాణ పనుల్లో పూర్తి నాణ్యత పాటించడంతోపాటు ఈ ఏడాది డిశంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. అనంతరం అంభేద్కర్ గురుకుల బాలుర సంక్షేమ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల్లో మిగిలిన నీటి సరఫరాకు సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తిచేసి వెంటనే ఈ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ ఆదేశించారు. అదే విదంగా చింతలపూడి మెయిన్ రోడ్డు నుంచి ఆసుపత్రి, గురుకుల సంక్షేమ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# తిమ్మిరెడ్డి పల్లి సర్పంచ్ బిజెపిలో చేరిక



చింతలపూడి ప్రభాతవార్త సెప్టెంబర్ 20... చింతలపూడి మండలం తిమ్మిరెడ్డిపల్లి రెబల్ వైసీపీ సర్పంచ్ గంగవల్లి శ్యాం కుమార్ బుధవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఏలూరు పార్లమెంటు ఇంచార్జ్ తపన చౌదరి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి



ఆచంట ,సెప్టెంబర్–20, ప్రభాతవార్త: పార్ల మెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని కోరుతూ ఆచంట నియోజకవర్గ ఎంస్పి అధ్యక్షులు దిగుమర్తి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు 5వ రోజుకి చేరుకున్నాయి . ఈ సందర్భంగా ఎమ్.ఎస్.పి జిల్లా కన్వీనర్ కనపాల పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్స్ ద్వారా దళితుల్లో అత్యదికంగా వెనుకబడిన కులాలకు న్యాయం చెయ్యాలని అయన డిమాండ్ చేసారు. అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం పంపిణి చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఉద్యమం సంస్థగా ఎదిగి, అణగారిన కులాల గొంతుకగా నిలిచిందని అన్నారు. ప్రవాహంగా ఈ నిరసన లో పాల్గొనలని పిలుపునిచ్చారు. దీర్ఘకా లిక పోరాటం చేస్తున్నా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టి చట్ట పద్ధతి కల్పించడానికి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగ , ఆచంట ఎంపీపీ డి. సూర్యకుమారి, టీడీపీ నాయకులు సిర్రా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన జనసేన ధర్మరాజు



నిడమర్రు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రుకు చెందిన పలు కుటుంబాలను బుధవారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. గ్రామానికి చెందిన మండ పోలయ్య తండ్రి, చెల్లూరి రమేష్ తల్లి, కూచిపూడి పెద్దిరాజు తల్లి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జనసేన నాయకులు వంగా రఘు, చింతలపాటి బాసిరాజు, తానేటి జోగేశ్వరరావు, కన్నాజీ చిన్ని, కొట్టే సాయికృష్ణ, చెల్లంశెట్టి సూరిబాబు, పిట్టా వెంకన్న జనసైనికులు ఉన్నారు.

## వైభవంగా గణనాథుని ఊరేగింపు



నిడమర్రు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : నిడమర్రులో పోతురాజు గుడి వద్ద నెలకొల్పిన గణనాథుడిని బుధవారం గ్రామంలో ఊరేగించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారిని ఆశీనులను చేసి, తీన్మార్ డప్పులు, బ్యాండ్ మేళాలు, బాణాసంచా కాల్పులు, బుట్టబొమ్మల మధ్య ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. అలాగే, నిడమర్రు పోలిశెట్టి వారి వీధిలో నెలకొల్పిన వినాయకుడిని, సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడిని గ్రామంలో ఊరేగించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో బుధవారం బొప్పన రాధమ్మ ట్రస్ట్ తరపున ఒక దివ్యాంగునికి ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు దల్లి నాగేశ్వరరావు (మెంబర్ నాగేశ్వరరావు), పలువురు టీడీపీ నాయకులు, రాధమ్మ ట్రస్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జిల్లాలో నూతనంగా నియమింపబడిన జేసీఎస్ జిల్లా కన్వీనర్లు ఏలూరు జిల్లాలో సచివాలయ కన్వీనర్లను, గృహసారథులను, మ ండల, పట్టణ జేసీఎస్ కన్వీనర్లను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తారనే నమ్మకం తనకు ఉందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని తెలిపారు. ఆయనను బుధవారం ఏలూరు కార్యాలయంలో జేసీఎస్ జిల్లా కన్వీనర్ చింతా అనిల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్‌కుమార్ పట్ల తనకు నమ్మకం ఉందని నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), కౌన్సిలర్లు మానవత రమణమూర్తి, సంకు సురేష్, వైసీపీ నాయకులు చిప్పాడ వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం



టి. నర్సాపురం, సెప్టెంబర్–20, ప్రభాతవార్త: ఎస్సి ఎబిసిడి వర్గీకరణ ద్వారానే మాదిగలకు పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని పోలవరం నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కన్వీనర్ లంక జయరామ్ అన్నారు. బుధవారం ఆయన ఎస్సీ వర్గీకరణ కోసం టి. నర్సాపురం లో జరిగిన నిరాహార దీక్షలో పాల్గొన్నారు . కృష్ణ మాదిగ నాయకత్వంలో కొన్నేళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని కానీ మాకు న్యాయం జరగట్లేదు అని వాపోయారు ఇకనైనా ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాలని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా టి. నర్సాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు నార్లపాటి దుర్గారావు మాట్లాడుతూ మాదిగల న్యాయమైన కోరిక వర్గీకరణ అని వర్గీకరణచేయకపోవడం వల్ల విద్య వైద్య రంగాలలో మాదిగలు వెనుకబడిపోతున్నారని అన్నారు ఇ క్కనైనా ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు బొక్క శ్రీను వీరయ్య ప్రసాదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ దీక్షలకు జనసేన మద్దతు

అత్తిలి –సెప్టెంబర్ 20( ప్రభాత వార్త ):మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ చేసి రిమాండ్ విధించడం పట్ల నిరసిస్తూ తణుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకులు పాల్గొన్న 8వ రోజు రిలే నిరాహార దీక్ష లు చేపట్టారు. వీరికి తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కి జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ల్యాప్ టాప్ బహూకరణ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల శాఖ కార్యాలయానికి బుధవారం మండల శాఖసభ్యురాలు కాకర్ల సుశీలావతి వారి భర్త కాకర్ల పెదవెంకటరామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారులు డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు సహకారంతో ఒక ల్యాప్‌టాప్‌ను, ఒక బయోమెట్రిక్ డివైస్‌ను బహూకరించారు. అసోసియేషన్ కార్యదర్శి కే.నాగేశ్వరరావు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు త్రినాథరావు, బాలకృష్ణ, సత్యనారాయణ, అయ్యన్న, వీరాస్వామి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# జంగారెడ్డిగూడెంలో 9వ రోజు కొనసాగిన నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ, మండల టీడీపీ ఆధ్వర్యంలో చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ బుధవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షల్లో కరణం రాంబాబు, చిలంకూరి బాబి, అనిమిరెడ్డి రమేష్, గద్దె జశ్వంత్, మానికల వెంకటేశ్వరరావు, తగరం వెంకటేశ్వరరావు, జంగా ప్రసాద్‌రెడ్డి పాల్గొనగా, వారికి చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, గరిమెళ్ళ చలపతిరావు, ఆకుమర్తి రామారావు, కొండ్రెడ్డి కిషోర్, ఘంటా సుధీర్‌బాబు, అడ్డరోడ్డు శ్రీను, చెరుకూరి శ్రీధర్, రాజాన సత్యనారాయణ, పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో ముత్తారెడ్డి కోనే సుబ్బారావు, పెనుమర్తి రామ్‌కుమార్, మోటూరి వెంకటరామయ్య, సొంగా రోషన్‌కుమార్, ముస్తఫా, రాజ్ పాల్‌కుమార్, ప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జున్ రాజు మృతి రైతు ఉద్యమానికి, ఉండి ప్రజలకు తీరని లోటు



ఉండి . సెప్టెంబర్20. ప్రభాతవార్త : ఉండి గ్రామ రూ పు రేఖలు మార్చిన గ్రామ మాజీ సర్పంచ్ ,రైతు ఉద్యమ నాయకుడు ,ఇంజనీరు ,గొట్టుముక్కల అర్జున్ రాజు మృతి రైతు ఉద్యమానికి,ఉండి గ్రామ ప్రజలకు తీరని లోటని వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. అర్జున్ రాజుకుటుంబ సభ్యులను పరామర్శించి అర్జున్ రాజు చిత్రపటానికి పూలమాలవేసిబుధవారం ఘనంగా నివాళు లర్పించారు . ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ,ఉండి గ్రామ అభివృద్ధికి అర్జున్ రాజు ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు . ఉండి గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ ,రైతు శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి అర్జున్ రాజ్ అని కొనియాడారు . అర్జున్ రాజు మృతి గ్రామస్తులకు, రైతులకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు . అర్జున్ రాజు లాంటి మానవతావాది సమాజంలో చాలా అరుదుగా ఉంటారని కొనియాడారు . అర్జున్ రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు . పరామర్శించిన వారిలో ఉండి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ,కమతం సౌజన్య బెనర్జీ, గొట్టుముక్కల కళ్యాణ వర్మ,ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు .

## అంగర ను పరామర్శించిన నరసింహ రాజు ....

ఉండి . సెప్టెంబర్20. ప్రభాతవార్త : వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ బోర్డ్ మెంబర్ అంగర రాంబాబును, అంగర సాయిని ఉండి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహారాజు బుధవారం పరామర్శించారు . అంగర రాంబాబు, సాయి, మాతృమూర్తి మంగమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు . మంగమ్మ చిత్రపటానికి నరసింహారాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అంగర కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ అంగర కుటుంబం పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహించేదని పేర్కొన్నారు. మంగమ్మ మృతి అంగర కుటుంబానికి తీరని లోటుని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఉండి గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గోట్టు ముక్కల కళ్యాణ వర్మ,ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## బహిరంగ వేలం

పెనుమంట్ర, సెప్టెంబర్–20, ప్రభాతవార్త: పెనుమంట్ర పోలీస్ స్టేషన్ వద్ద, ఎక్సైజ్ డిపార్టుమెంటు మరియు పెనుమంట్ర పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఉదయం 9 గంటలకు ఎక్సైజ్ కేసులో పట్టుబడ్డ స్కార్పియో వాహనాన్ని వేలం వేస్తున్నట్లు పెనుమంట్ర పోలీసులు బుధవారం తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని పాడు కోవలసిందిగా కోరారు

## గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలతో కూడిన కరపత్రం ఎమ్మెల్యే కి అందజేత



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు గత 17 సంవత్సరాల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఉద్యోగం నమ్ముకుని ఈ పథకం ముందంజలో ఉండుటకు కూలీలకు పని దినాలు కల్పిస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో సాధించుటకు కృషి గుర్తించాలని పెరవలి మండలం ఉండ్రాజవరం మండలం ఫీల్డ్ అసిస్టెంట్లు తమకున్న ముఖ్యమైన సమస్యలు ఫీల్డ్ అసిస్టెంట్ కు కనీసం 26,000 వేతనం చెల్లించాలని మ్యాన్ డేస్ టార్గెట్ విధానం రద్దు చేయాలని ఉద్యోగం విషయంలో తారతమ్యం లేకుండా అందరిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా కొనసాగించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఎఫ్ టి ఏ అమలు చేయాలని అర్హతను బట్టి ప్రమోషన్ కల్పించాలని మున్సిపాలిటీ పరిధిలోకి విలీన అయిన గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లను యధావిధిగా కొనసాగించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన వారికి బీమా 10 లక్షలు అమలు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు 17 సంవత్సరాలు గుర్తించి టైమ్స్ స్కేల్ అమలు చేయాలని ఈ యొక్క డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడుకి ఇవ్వటం జరిగింది

# ఇల్లు కాలిన కుటుంబానికి సిద్ధార్థ విద్యార్థులు అండ



చాట్రాయి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామంలో ఇల్లు కాలి నిరాశ్రయులైన కుటుంబానికి చిన్నంపేట సిద్ధార్థ స్కూల్ పిల్లలు అండగా నిలిచారు. వివరాల ప్రకారం చీపురుగూడెం గ్రామానికి చెందిన ఘంటసాల శీను పూరిల్లు ఆగస్టు 20వ తారీఖున దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిల్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు ఇంట్లో ఉన్న సామాగ్రి కూడా కాలిపోవడంతో కట్టుబట్టలతో ఆ కుటుంబం వీధిన పడింది. దీనితో స్పందించిన పలగాని శ్రీనివాసరావు విద్యార్థులకు చిన్నతనం నుండే దానగుణం అలవాటు చేయాలని ఆలోచనతో తమ తల్లిదండ్రులు తినుబండారాలకు ఇచ్చిన పైకాన్ని దాచి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విద్యార్థులకు తెలియచెప్పారు. విద్యార్థులు ద్వారా వచ్చిన పైకానికి రెట్టింపు పైకం పాఠశాల ఉపాధ్యాయులు ద్వారా తీసుకుని ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దీనితో స్పందించిన విద్యార్థులు మూడు వేల రూపాయలు జమ చేసి ప్రిన్సిపల్ కు అందజేయగా మరో మూడు వేలు తో వంట సామాగ్రిని మొత్తాన్ని కొనుగోలు చేసి విద్యార్థుల సమక్షంలో బుధవారంకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి దయా హృదయంతో ఉండే విధంగా పెంచాల్సిన అవసరం ఉందని దీనివల్ల భవిష్యత్తులో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయన వివరించారు. సాటి మనిషికి సహాయం చేయాలనే ఆలోచన చిన్నతనం నుండే అలవర్చుకుంటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. తమ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణ తో పాటు దయా హృదయంతో ఉండాలనేది తన సంకల్పం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెరవలి మండలంలో పలు అభవృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జల జీవన్ మిషన్లో భాగంగా మంచినీటి త్రాగునీటి అవసరాలకు పెరవలి గ్రామంలో 90 లక్షలు వ్యాయంతో జలజీవన్ మిషన్ పనులకు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది తదుపరి గ్రామంలో జగనన్న లే అవుట్ లో విద్యుత్ మీటర్లు పంపిణీ కరెంట్ సప్లై ప్రారంభోత్సవం మరియు కాలనీలో ఉండేవారికి త్రాగునీటి కుళాయిలు స్థానిక మహిళలు చేత ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ప్రారంభించడం జరిగింది జగనన్న లేఅవుట్లో ఎమ్మెల్యే పర్యటన చేస్తూ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు పలకరించుకుంటూ వాళ్ళ అవసరాలను తెలుసుకొని కాలనీలో రోడ్డు వ్యవస్థ డ్రైనేజీ వ్యవస్థ తొందరలోనే సమకూర్తామని కాలనీలో ఇంటి స్థల లబ్ధిదారులకు హామీ ఇవ్వడం జరిగింది. చివరిగా పిట్ల వేమవరం గ్రామంలో ఇటీవలే ప్రమాదానికి గురైన కుటుంబం ఇటీవలే నిడదవోలు వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో ముఖ్యమంత్రిని కలిసి తమ ఆవేదన తెలియపరచగా ఐదు లక్షల మంజూరు చేయగా ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రమాదానికి గురైన మల్లుల కిషోర్ కి వైద్య ఖర్చులు నిమిత్తం ఐదు లక్షలు చెక్కును తమ కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంగోలు సీతమ్మ జోసెఫ్ , ఎంపీపీ ,వైస్ ఎంపీపీ వెంద్ర శ్రీను, వీరమల్లు సత్యనారాయణ, గ్రామ వైసిపి నాయకులు ,ఇంటి స్థలాల అబ్ధిదారులు ,మండల విద్యుత్ అధికారి డేవిడ్ నిచ్చెల్, మండల హౌసింగ్ ఏ ఈ ,గ్రామ వైసిపి నాయకులు, ఆర్ ఐ పావని ,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి జగనన్నకు చెబుదాం కు 153 అర్జీలు



టి.నర్సాపురం, సెప్టెంబరు-20, ప్రభాతవార్త: జగనన్నకు చెబుదాం(గ్రీవెన్స్) స్పందన కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువచేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండలస్థాయిలో జెకెసి నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. టి.నర్సాపురం మండలం ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన టి.నర్సాపురం మండలానికి సంబంధించిన జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. మండలంలో నిర్వహించిన జెకెసి కార్యక్రమానికి ప్రజలనుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజలనుండి 153 అర్జీలు అందాయి. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐ టి డి ఎ పిఓ యం.సూర్య తేజ, ఇన్ ఛార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో ఝాన్సీరాణి, జడ్పీ సీఈవో కె.రవికుమార్, డిఆర్డిఎ పిడి ఆర్.విజయరాజు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జి వివి సత్యనారాయణ అడిషనల్ ఎస్పీ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి దారబోయిన లక్ష్మి, గ్రామ సర్పంచ్ మోదుగ సునంద, స్థానిక తహశీల్దార్ జెవి సుబ్బారావు,ఎంపిడివో బి ఎస్ ఎల్ మంగకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్ , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించాలన్నారు. మండలంలో అందిన అర్జీల పరిష్కారంలో స్థానిక విఆర్ఓ లు, పంచాయితీ సెక్రటరీలు, సర్వేయర్లు నిమగ్నమై యుండాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఆలస్యానికి తావులేదన్నారు. అందిన అర్జీలు పరిష్కారం క్రమ పద్దతిలో ఉండాలని పరిష్కార తీరు తెలిపే ఎండార్స్ మెంట్ లో స్పష్టత ఉండాలన్నారు. అక్టోబరు నెల నాటికి అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయి పెరిగి జిల్లాస్థాయిలో 5వ స్థానంలోపు రావడానికి టి. నర్సాపురం మండల అధికారులు ప్రయత్నించాలన్నారు. జిల్లాజాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ మండలంలో పనిచేసేవారంతా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారంపై కొద్దిపాటి శ్రద్ధ, శ్రమ పెట్టాలన్నారు. అదే విదంగా జిల్లాస్థాయి అధికారులు ప్రతి అర్జీ వారీగా వ్యక్తిగతంగా తరువుగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారంలో అర్జీ దారుడు అసంతృప్తి వ్యక్తం చేసిన వాటిని కేసు వారీగా పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికను సోమవారం అందజేయాలన్నారు. సర్వేకు సంబంధించిన అంశాలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అందిన అర్జీల్లో కొన్ని టి.నర్సాపురం మండలం గండిగూడెలు గ్రామానికి చెందిన సోలా యువశ్రీ దివ్యాంగునకు 94 శాతం ఉన్నప్పటికీ ప్రభుత్వం నుండి పెన్షన్ రావడంలేదని సోలా రామలక్ష్మి ఆమె తరపున అర్జీ అందజేశారు. టి.నర్సాపురంనకు చెందిన పెద్దిన చంద్రశేఖరరావు 22ఎ లో పెట్టిన సదరు భూమిని 22ఎ నుండి విడిపించి యధావిధిగా ఉంచాలని కోరుతూ అర్జీ అందజేశారు. చింతలపూడి టి. నర్సాపరం రోడ్డులో గుర్రాజుకుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపివేయాలని సామాజిక కార్యకర్త అయిన ఎస్.డి.నా.సర్ పాషా అర్జీ అందజేసారు. టి.నర్సాపురం కు చెందిన డి. ఉమామహేశ్వరరావు 22ఎ నుంచి భూమిని తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. టి. నర్సాపురం నకు చెందిన అనుమోలు సుశీల సొసైటీలో డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. టి. నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన నాగమణి జగనన్న ఇంటి నిర్మాణ నిధులు మంజూరు చేయించమని కోరుతూ అర్జీ అందజేశారు.

# హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి - సిపిఐ డిమాండ్




కుక్కునూరు, సెప్టెంబర్-20, ప్రభాతవార్త: కుక్కునూరు మండలం లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలి మరణాలు సంభవిస్తున్నప్పటికీ అధికారుల స్పందన అంతంత మాత్రంగానే ఉందని , అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించి వైద్య అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కివ్వాక గ్రామంలో నెలరోజుల వ్యవధిలో జ్వర మహమ్మారికి ముగ్గురు మృతి చెందారని ఆయన అన్నారు. గట్టు రామప్రసాద్ (29) సంవత్సరాల యువకుడు రెండు రోజులు జ్వరంతో ఇబ్బంది పడి మృత్యు ఒడిలోకి వెళ్ళాడు. అదేవిధంగా వర్కా కృష్ణ (46), ఆరేండ్ల చిన్నారి నాగ సుస్మిత ను కూడా ఆ ఆ జ్వరం మహమ్మారి మింగేసిందని ఆయన అన్నారు. ప్రధాన రహదారిపై ఉన్న కివ్వాక గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గిరిజన గ్రామాల్లో గిరిజన ప్రజల ఆరోగ్య పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో చెప్పనలివి కాదని ఆయన అన్నారు. మండలంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులు క్షీణ దశలో ఉన్నాయని హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వెంటనే, వైద్య బృందాలను రంగంలోకి దించి వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్యం. లోపించడం వల్ల అనారోగ్య పరిస్థితులు సంభవించాయని, దానికి తోడు స్థానిక వైద్యాధికారులు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదాన్ని అంచనా వేయకుండా నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు స్పందించి కుక్కునూరు మండలంలో వైద్య సౌకర్యాలు కల్పించి ప్రాణాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,వరకా శ్యామల కె. సోనా,మడకం కామేశ్ ,సోయం కామేశ్, సోయం వెంకీ,తదితరులు పాల్గొన్నారు

# ఈ సమావేశం ఏ విధంగా జరగనున్నదో...?

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం ఏ విధంగా జరగనున్నదోనని పలువురు ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. సమావేశానికి ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షత వహించనున్నారు. ఎంపీడీవో కే.విజయప్రసాద్ సమావేశానికి హాజరు కావలసిందిగా పలువురు ప్రజాప్రతినిధులతో పాటు ఆయా శాఖల అధికారులకు ఆహ్వానాలు పలికారు. ఇందులో ముసాయిదాగా అజెండా జతపర్చమైందని సంబంధిత డిపార్ట్మెంట్ హెచ్వోడీలు మాత్రమే హాజరు కావాలని సూచించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులకు సమావేశం సమాచారాన్ని తెలియజేశారు. మండల పరిషత్ ఏర్పడి రెండేళ్లకు పైగా అయినా ఇప్పటి వరకు ఆయా శాఖల అధికారులు లేక వారి సిబ్బంది వారి శాఖల గురించి సమావేశంలో వివరించడం జరుగుతుందని, మండల పరిషత్‌లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, తీర్మానాలు తమకు తెలియడం లేదని కొందరు ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కొన్ని శాఖల అధికారులు సమావేశాలకు రావడం లేదని, రెండు,మూడు నెలలకు జరిగే సమావేశాలకు అధికారులు రాకపోతే మేమెందుకు అని గత సమావేశాల్లో కొందరు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీవోల దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఎంపీడీవోగా కే.విజయప్రసాద్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. సుమారు రెండేళ్లు ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓలుగా కొందరు విధులు నిర్వర్తించారు. నేడు జరగనున్న సమావేశంలో పూర్తి స్థాయిలో రాని అధికారుల విషయంలోనూ, అజెండాను, తీర్మానాలను, మండల అభివృద్ధి గురించి ఎంపీడీవో ఏ చర్యలు తీసుకుంటారో ? సమావేశం ఏ విధంగా జరగనున్నదో తెలుస్తుందని కొందరు సభ్యులు ఎదురు చూస్తున్నారు. అయితే, ఈ సమావేశం నేడు ఏ విధంగా జరగనున్నదో...?

# చంద్రబాబు కు మద్దతుగా మహిళలు నిరసన దీక్ష

అత్తిలి –సెప్టెంబర్ 20( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా నంద్యాల బస వద్ద చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగు మహిళ నాయకులు కార్యకర్తలు 8వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ నల్ల కండువాలు కప్పి దీక్షలు ప్రారంభించారు. హొ సాయంత్రం ముఖ్యఅతిథిగా పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి విచ్చేసి నిమ్మరసం ఇచ్చే దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ కక్షపూరితంగానే జగన్మోహన్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేసి రాజమండ్రి జైల్లో రిమాండ్ కు పంపారని అన్నారు. చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నియోజకవర్గ ప్రజలందరూ వివిధ రూపాల్లో సంఘీభావం తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోహొరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమేటి వెంకట సుధాకర్ నరసాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ,తణుకు పట్టణ కలగరా వేంకట కృష్ణ, అత్తిలి మండలం మాజీ జడ్పిటిసి మేడపాటి కృష్ణకుమారి , కొప్పాలి ఇందిరా దేవి,తణుకు రేవతి, దూలం చిట్టి పాప, చిట్యాల పార్వతి, కట్టా అనంతలక్ష్మి,ఎన్నమనేని ఉమామహేశ్వరీ, నాయుడు లావణ్య, బసవా శ్రీదేవి, చిట్టూరి స్వర్ణలత, బట్టవల్లి లక్ష్మి, కాకిలేటి సత్య వేణి, కొమ్మి రెడ్డి రమాదేవి, నాయకులుహొపాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని మానివేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో మంగళవారం రాత్రి నుంచి ప్లాస్టిక్ కవర్ల వాడకంపై దాడులు నిర్వహించి, భారీ పెనాల్టీలు విధించడానికి సిద్ధమయ్యారని, ఈ విషయంలో తన దృష్టికి రాగా, వారితో మాట్లాడగా రెండ్రోజులు గడువు ఇచ్చారని జంగారెడ్డిగూడెం పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు బుధవారం వర్తకులకు ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల వర్తకులు మున్సిపాల్టీ ఆదేశాల ప్రకారం కవర్ల వాడకం మానివేయాలని కోరారు. ఈ నెల 22 నుంచి కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, లేనిచో అధికారుల దాడులు ఎక్కువగాను, పెనాల్టీలు భారీగా ఉంటాయని వందనపు వెంకటేశ్వరరావు తెలిపారు.

మైక్ ప్రచారం :

జంగారెడ్డిగూడెం మున్సిపల్ అధికారులు బుధవారం పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించామని, వీటిని ఏ వర్తకులు వాడరాదని, వాడితే తగు చర్యలు తీసుకుంటామని మైక్ ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# పోషకాహార లోపం తగ్గించడానికి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ : జెసి లావణ్యవేణి



ప్రభాతవార్త–ఏలూరు : ప్రజలలో పోషకాహార లోపం తొలగించి మెరుగైన ఆరోగ్యం కోసం ఫోర్టిఫైడ్ బియ్యంను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బుధవారం పాత్రికేయుల సమావేశంలో జేసీ మాట్లాడారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం ప్లాస్టిక్ రైస్ కాదని, అది ఎన్నో పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్రజలు ఇది గమనించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఎంతో మంది గర్భిణీలు, బాలింతలు, మహిళలు, పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గ్రహించిన ప్రభుత్వం వారిలో పోషకాహార లోపం రక్తహీనత అధిగమించేందుకు పోషకాహార విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని జిల్లాలోని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రైస్ కలిగిన ప్రతీ ఒక్కరికి అందిస్తున్నామన్నారు. అంతేకాక అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు, జగనన్న గోరుముద్ద కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో చదివే పిల్లలకు ఫోర్టిఫైడ్ బియ్యం ద్వారా ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంలో విటమిన్ బి 12, ఫోలిక్ ఆసిడ్, ఐరన్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయని, వీటిని కలిపి కెర్నెల్స్ గా రూపొందించి, ప్రజలకు పంపిణీ చేసే నాణ్యమైన బియ్యంలో 100 కేజీలకు 1 కేజీ ఫోర్టిఫైడ్ బియ్యం కెర్నెల్స్ ను కలిపి అందిస్తున్నామన్నారు. వీటిని నీటిలో వేసిన తరువాత కెర్నల్స్ నీటిలో పైకి తేలుతాయన్నారు. ఇందుకుగాను ప్రభుత్వానికి కేజీకి 75 రూపాయల వరకు ఖర్చు అవుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు పూర్తి స్థాయిలో పోషకాలు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఫోర్టిఫైడ్ రైస్ ను పంపిణీ చేస్తున్నదని, ఇది ప్లాస్టిక్ బియ్యం అనే అపోహను ప్రజలు విడనాడాలని జేసీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 6 లక్షల 42 వేల 526 రైస్ కార్డుదారులకు 9 వేల 300 మంది మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జులై 1వ తేదీ నుండి ప్రతినెలా అందిస్తున్నామని, అంతేకాక 2280 అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలకు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, జగనన్న గోరుముద్ద పథకం కింద పాఠశాలల పిల్లలకు ఫోర్టిఫైడ్ బియ్యంతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఎఫ్ లోగోతో ప్రతీ ఎంఎల్ ఎస్ పాయింట్ల వద్ద బియ్యంతో కలిపి ప్యాక్ చేయబడతాయన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం కారణంగా పోషకార లోపం, రక్తహీనత సమస్యలు తొలగిపోవడంతో పాటు పిల్లల్లో నాడీ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం వలన కలిగే లాభాలపై ఇప్పటికే ప్రజలలో అవగాహన కలిగించడం జరిగిందని, అయినప్పటికీ ఇంకా అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించే వారిపై 6ఏ కింద కేసులు నమోదు చేస్తున్నామని జేసీ వెల్లడించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో గ్రీవెన్స్ సెల్

బుట్టాయగూడెం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం కేఆర్.పురంలోని ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ సెల్‌ను ఏపీవో పీవీఎస్.నాయుడు నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని పలు మండలాల నుంచి 24వరకు తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు ఆయనకు అందజేశారు. ఇదిలా ఉండగా, భాషా వలంటీర్లు తమకు మూడు నెలల నుంచి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని పీవో ఎం.సూర్యతేజకు వినతి పత్రం అందజేశారు.

# పాలకొల్లులో కొనసాగుతున్న ఆందోళన






ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలో ఎ ఎసె ఎం ప్రభుత్వ కాలేజీ నందు, గౌతమి కాలేజీ నందు, డిఎన్ఆర్ కాలేజీ , కోకో నట్ కాలేజీ నందు చదువుతున్నటువంటి విద్యార్థి విద్యార్థినులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రబాబు నాయుడు పై జరిగిన అక్రమ అరెస్టులపై పత్రికా రూపంలో ముద్రించి కరపత్రికలను విద్యార్థిని విద్యార్థులకు కాలేజీల వద్ద పంపిణీ చేయడం జరిగింది. పాలకొల్లు విగ్రహాల సెంటర్లో నిరాహార దీక్షలు ఎనిమిదో రోజుకు చేరాయి.







# ఘనంగగణపతి నవరాత్రులు



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 20.... శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు మండల కేంద్రమైన లింగపాలెం లో ఆంజనేయస్వామి గుడి ఘనంగా జరుగుతున్నాయి ఈ నవరాత్రులు మూడో రోజు కోలాటంతో భక్తులను అలంకరించాయి ఈ నవరాత్రులు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కమిటీ వారు తెలిపారు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు

# ప్రజలకు అండగా వైసిపి ప్రభుత్వం: పి.వీ .ఎల్ నరసింహారాజు



కాళ్ల సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త) : ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పి.వి.ఎల్ . నరసింహారాజు అన్నారు. మండలంలోని దొడ్డనపూడిలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా అర్హత గల 33 మందికి నూతనంగా మంజూరైన పెన్షన్లు అందజేశారు. గ్రామంలో 45 మందికి ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి నియోజవర్గంలో జరిగిందన్నారు. లబ్ధిదారులకు ఫలాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ శిరీష విశ్వనాథరాజు, ఎంపీటీసి ఇర్రింకి కాశీ జగన్నాథం, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండా సాయి, కొల్లి వెంకట రామకృష్ణ, కొల్లి వెంకట సూరి సుబ్బారాయుడు సచివాలయం కన్వీనర్లు చెన్నం శెట్టి దేవి వరప్రసాద్, కొల్లి తారక రంగారావు, తెనాలి విజయ, రుద్ర వెంకట్రావు, వైసిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రసవాల సంఖ్య పెంచాలి : కలెక్టర్ వెంకటేష్



**ప్రభాతవార్త–ఏలూరు :** జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెలివరీ కేసులు నమోదు కాకపోవడానికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని సబ్ కలెక్టర్, ఆర్డిఓలు, ఎన్నికల ఈఆర్ఓలు, యంపిడివోలు, తహశీల్దార్లు, మెడికల్ అధికారులు, మండల అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణితో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆరోగ్యశ్రీ ప్రక్రియపై ఆయన సమీక్షిస్తూ కొన్ని మండలాల్లో పిహెచ్ సిల్లో డెలివరీ కేసులు నమోదు కాకపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. దీనిపై వారి నుండి సరైన సమాధానం రాకపోవడంతో వారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పిహెచ్ సి పరిధిలోని ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశ్రీ ద్వారా డెలివరీ కేసులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేయించడానికి మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో తరచూ సమీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు చేసేలాగా కృషి చేయాలని అన్నారు. ఆరోగ్యశ్రీలో డెలివరీ నమోదుకు సంబంధించిన సాంకేతికమైన సమస్యలుంటే ఆరోగ్యశ్రీ ట్రస్టుకు తెలియజేయాలన్నారు. అలాగే సిహెచ్ సిల ప్రగతి గురించి సమీక్షించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం గురించి, జిల్లాలో వైద్య సిబ్బంది రిక్రూట్ మెంట్, జగనన్న ఆరోగ్య సురక్ష, మిషన్ జిఇఆర్, నాడు–నేడు పనులు, న్యూట్రిన్ హెల్త్, పియంకిసాన్, ఈకెవైసి, సిసిఆర్ సి కార్డులు, హౌసింగ్ లేఅవుట్ కు ఆర్చ్, విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, జిజిఎంపి గురించి, జగనన్నకు చెబుదాం అర్జీల గురించి, జిల్లాలో ఓటరుజాబితా సంక్షిప్త సవరణ–2024 ప్రక్రియకు సంబంధించిన అంశాలు, ఓటరు జాబితా ఫారం – 6,7,8 గురించి, పోలింగ్ స్టేషన్ల మార్పు ప్రతిపాదనలు గురించి, రాజకీయ పార్టీల సమావేశం గురించి తదితర అంశాలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఇన్ ఛార్జి డిఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, జెడ్పి సిఇఓ కె.రవికుమార్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డిఎంహెచ్ఓ డా. శర్మిష్ట, డిఇఓ శ్యామ్ సుందర్, వ్యవసాయశాఖ జెడి వై.రామకృష్ణ, డిపివో తూతిక విశ్వనాథ్ శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జనాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టండి : ఎస్పీ ప్రశాంతి సూచన



ప్రభాతవార్త–ఏలూరు : వినాయక చవితి ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాలు పూర్తి చేసుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సూచించారు. ఏలూరు పరిసర ప్రాంతాలలో వినాయక నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలనలో భాగముగా తూర్పు లాకుల ప్రాంతాలలో వినాయక నిమజ్జనం చేసే ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా, అపాయలు కలగకుండా రెవిన్యూ మున్సిపల్ అధికారులు సమన్వయంతో జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటు చేసే క్రేన్లను ద్వారా వినాయక విగ్రహాలను తమ్మిలేరులో నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలించి పలుమార్పులు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే వినాయక నిమజ్జనం సందర్భంగా తూర్పు లాకుల వద్ద విగ్రహాలను నిమజ్జనం చేయడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఎవరైనా నిమజ్జనం చేసేవారు ఉంటే ముందుగానే పోలీసులకు సమాచారం తెలియ పరచాలని, భక్తులు అనుమతికి మించి వాహనాలలో ఎక్కువమంది ప్రయాణించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా నిమజ్జనం చేసేవారు ఉంటే వారికి తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిమజ్జనం ఊరేగింపులో అశ్లీలత నృత్యాలకు అనుమతులు లేవని ఎవరైనా పోలీసు ఆంక్షలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ప్రజలకు సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీతో పాటు ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న ఆశీస్సులతో రూ.2600 కోట్లతో దెందులూరు అభివృద్ధి చేశాం : అబ్బాయి చౌదరి

## -గంగన్నగుడెం లో ఘనంగా కాపు నేస్తం కార్యక్రమం



ప్రభాతవార్త–ఏలూరు : ప్రజలందరి ఆశీస్సులతో, జగనన్న సహకారంతో దెందులూరు నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రూ. 2600 కోట్ల సంక్షేమాభివృద్ధిని అందించామని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. బుధవారం దెందులూరు నియోజకవర్గంలోని గంగన్నగూడెం గ్రామంలో గల శ్రీకృష్ణ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా జరిగిన వైయస్ఆర్ కాపు నేస్తం ప్రారంభోత్సవం మరియు కాపు సోదర, సోదరీమణుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దెందులూరు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. కాపు వర్గం ప్రజలు అందరూ ఆదరించడం తన అదృష్టం అని అన్నారు. కాపులలోనూ ఆర్థికంగా వెనకబడిన వారున్నారని వారి అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ పదకాలు అమలు చేస్తోందన్నారు. కాపు సామాజిక వర్గంలోని అక్క, చెల్లెమ్మలకు ప్రత్యేకంగా అండగా నిలబడాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్ కాపు నేస్తం పథకం తీసుకువచ్చారని వివరించారు. కాపు నేస్తం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన మహిళలకు సంవత్సరానికి 15,000/– రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారని చెప్పారు. దెందులూరు నియోజకవర్గంలో 1900 మందికి కాపు నేస్తం అందిస్తున్నామని, ఈ విధంగా ఇప్పటి వరకూ సుమారు రూ. 11 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. దెందులూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ చూడని సంక్షేమం కాపు సోదర, సోదరీమణులకు అందించామన్నారు. రాష్ట్రంలోని 5 ఆదర్శ నియోజకవర్గాలలో దెందులూరు నియోజకవర్గం కూడా ఉందన్నారు. కొఠారు అంటే ఒక కులం, మతం లేదా ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని అందరి మనిషి అని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అబ్బయ్య చౌదరి నాయకత్వంలో దెందులూరుకి అభివృద్ధి జరిగిందని, గుండెల మీద చేయి వేసుకొని మీరు నమ్మితేనే తనను నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, ఏఎంసి చైర్మన్ అప్పన ప్రసాద్, దెందులూరు నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాపు నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు.



# బొట్టుపెట్టుకునే చోట దురద !

బొట్టుబిళ్ల పెట్టుకునే ప్రదేశంలో కొన్నిసార్లు దురద, దద్దుర్లు, వాపు, మచ్చలు ఏర్పడుతుంటాయి. బొట్టుపెట్టుకునే ప్రదేశంలో చర్మం పొడిబారడం వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని అధిగమించేందుకు ఇలా చేయండి చాలు..

**మాయిశ్చరైజర్ :** బొట్టుబిళ్ల తీయకుండా అదేపనిగా ఉంచడం వల్ల చర్మం పొడిబారి దురద వస్తుంటుంది. ఇలాంటప్పుడు రాత్రి పడుకునే ముందు బొట్టుబిళ్లను తీసి మాయిశ్చరూజర్‌రాసి మర్దన చేయాలి. ఇది పొడిబారిన చర్మానికి తేమనందించి దురదను తగ్గిస్తుంది.

**నూనె :** రోజూ రెండు నిమిషాల పాటు కొబ్బరి లేదా నువ్వుల నూనె రాసి మర్దన చేయాలి. దీనివల్ల చర్మానికి తేమ అంది మచ్చపడకుండా ఉంటుంది.

**జెల్:** అలోవెరా జెల్‌ను రాసి మర్దన చేయడం వల్ల అక్కడ ఏర్పడే దద్దుర్లు, మొటిమలు పోతాయి. అలోవెరా జెల్‌లోని యాటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు చర్మాన్ని దురద, దద్దుర్ల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**గ్లూ తక్కువగా :** బొట్టు బిళ్లలను ఎంపిక చేసేటప్పుడు గ్లూ, గమ్ తక్కువగా ఉండే వాటినే ఎంచుకోవాలి. రాత్రి పడుకునే ముందు బొట్టుబిళ్లను తీసేసి మాయిశ్చర్ రాసుకుని పడుకోవాలి. ఉదయం బొట్టు బిళ్ల పెట్టుకుంటే ఏ సమస్యా ఉండదు. ❑

# రవ్వ పూర్ణాలు



**కావలసిన పదార్థాలు :**
బొంబాయి రవ్వ-2 కప్పులు,
ఏలకులపొడి-1 టీస్పూన్,
కార్న్‌ఫ్లోర్-1/4 కప్పు,
పంచదార-రెండున్నర కప్పులు,
నెయ్యి-1/2 కప్పు,
మైదాపిండి-ఒకటిన్నర కప్పు,
బియ్యప్పిండి-1/4 కప్పు.

**తయారు చేసే విధానం :**
బొంబాయి రవ్వ నేతిలో వేయించి మరుగుతున్న నీటిలో వేసి ఉడికించాలి 3 వంతులు ఉడికిన తరువాత పంచదార ఏలకులపొడి కలిపి సన్నని సెగపై మగ్గనివ్వాలి. మైదా, కార్న్‌ఫ్లోర్, బియ్యప్పిండి కొద్దిగా నీరుపోసి చిక్కగా కలుపుకొని చల్లారిన రవ్వ మిశ్రమాన్ని చిన్నలడ్డూలుగా చేసి పిండిలో ముంచి దోరగా నూనెలో వేయించుకోవాలి. ❑

# మహిళా బిల్లుకు మూడు దశాబ్దాలు..

ఇంటికి దీపం ఇల్లాలు అంటుంటారు. అలాంటి మహిళలకు రాజకీయ రంగ ప్రవేశం కల్పించి, చట్టసభల్లో కాస్త చోటిస్తే.. దేశాన్నీ అభివృద్ధి పథంలో నడిపించగలదు. ఆ చోటు కోసం రూపొందించిందే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'. ఎన్నో రద్దులు, మరెన్నో వాయిదాల అనంతరం.. ఎట్టకేలకు ఈ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు మూడు దశాబ్దాల నుంచి ఊరిస్తూ వస్తోన్న ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయి. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ బిల్లు పూర్వాపరాలేంటి? దీనివల్ల మహిళలకు ఒనగూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

ప్రస్తుతం చాలా రంగాల్లో మహిళలు తమ శక్తియుక్తులతో, తెలివితేటలతో అందనంత ఎత్తుకు ఎదుగుతున్నారు. పురుషులకు దీటుగా తమకుంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. అయితే మిగతా రంగాల పరిస్థితి ఎలా ఉన్నా.. దేశ రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర తక్కువే అని చెప్పాలి. ఈ అసమానతల్ని దూరం చేయడానికి రూపొందించినదే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'.

**27 ఏళ్లుగా ఊరిస్తూ...** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్యోద్దేశం. అయితే ప్రస్తుతం చట్టసభల్లో మహిళల శాతం చాలా తక్కువగా ఉందని చెప్పచ్చు. ఇందులో భాగంగా లోక్‌సభలో 542 సీట్లకుగాను 78 మంది మమిళా ఎంపిలుంటే. అదే రాజ్యసభలో 224 సీట్లలో మహిళలకు కల్పించినవి 24 సీట్లే. ఇలా ఉభయసభల్లో కలుపుకొని 102 మంది మహిళా ఎంపిలున్నారన్నమాట! ఈ లెక్కన పార్లమెంట్‌లో 13.3 శాతం మాత్రమే మహిళలున్నారు. ఈ సంఖ్యను 33 శాతానికి పెంచాలన్న ముఖ్యోద్దేశంతోనే ఈ రిజర్వేషన్ బిల్లును రూపొందించారు. నిజానికి ఈ ఆలోచన ఈనాటిది కాదు. దాదాపు 27 ఏళ్ల క్రితమే దీనికి అంకుర్పాణ జరిగింది. 1996లో హెచ్‌డి దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఆపై 2014లో లోక్‌సభ రద్దు కావడంతో మరోసారి బిల్లు అడుగున పడిపోయింది. ఇక తొమ్మిదేళ్ల అనంతరం తాజాగా మరోసారి ఈ బిల్లు తెరమీదకొచ్చింది. అయితే ఈసారి కేబినెట్ ఆమోదం తెలపడంతో తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఉభయసభల ఆమోదం పొందాక. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. ఈ బిల్లును 'నారీ శక్తి వందన చట్టం'గా పేర్కొన్న ప్రధాని మోదీ 2027లో జనగణన పూర్తయ్యాకే ఇది చట్టరూపం దాల్చుతుందని స్పష్టం చేశారు.



**చిన్నదేశాలే ఆదర్శం ....**
ప్రపంచవ్యాప్తంగా చట్టసభల్లో మహిళల శాతం క్రమంగా పెరుగుతండడం మనం చూస్తున్నాం. ఆయా దేశాల్లో ప్రధానులుగా, అధ్యక్షులుగా మహిళలు పగ్గాలు చేపట్టడమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రపంచ రాజకీయ వేదికపై మహిళల శాతం 24.3గా ఉంది. ఇందులోనూ ఒక దేశంలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటే.. మరో దేశంలో మరీ తక్కువగా ఉంది. ఈ క్రమంలో రువాండా వంటి చిన్న దేశాలే పెద్ద దేశాకలు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పచ్చు. అక్కడి చట్టసభల్లో మహిళల శాతం 61.25గా ఉండడం విశేషం. ఇక క్యూబా, బొలీవియా.. లాంటి దేశాల్లోనూ 53 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఆయా దేశ రాజకీయాల్లో కీలక పదవులు నిర్వహిస్తున్నారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ ఇలాంటి హెచ్చుతగ్గులే కనిపిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ శాసన సభలో అత్యధికంగా 14.44 శాతం మంది మహిళలూన్నారు. పశ్చిమబంగ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్,జార్ఖండ్. వంట రాష్ట్రాల శాసన సభల్లోనూ మహిళల శాతం ఎక్కువగానే ఉంది. అయితే మిజోరం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో అయితే ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. అయితే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుతో అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సమీకరణాలు మారనున్నాయిన రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.




**ప్రాతినిథ్యం పెరిగితే... ?** అయితే మన దేశంలో మహిళలు రాజకీయాల్లోకి రాకపోవడానికి అసమానతలు, సరైన అవకాశాలు దక్కకపోవడమే కాదు.. పలు వ్యక్తిగత కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇంటి బాధ్యతలతోనే అలసిపోవడం, నాయకత్వ లక్షణాలు లేకపోవడం, పురుషాధిపత్యం. వంటి పలు అంశాలు వారిని వెనక్కి నెట్టేస్తున్నాయంటున్నారు. వీటన్నింటికీ ఈ బిల్లు పరిష్కార మార్గం చూపుతుందని చెబుతున్నారు. ఇలా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు దక్కితే.. ప్రస్తుతం ఉన్న మహిళా ఎంపిల సంఖ్య 82 నుంచి 181కి పెరుగుతుంది. ఇలా ఎక్కువమంది మహిళలు రాజకీయాల్లోకి రావడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడతాయిన నిపుణులు చెబుతున్నారు. అలాగే నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మహిళలకు స్వతహాగానే ఎక్కువ. దీనివల్ల ఆయా సమస్యలు పరిష్కారమవడంతో పాటు అవినీతిని అంతమొందించడం, సామాజికంగా మహిళలు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం.. వంటివన్నీ మహిళల సారథ్యంలో మరింత ప్రభావవంతంగా పూర్తవుతాయనడంలో సందేహం లేదు. ఇలా ఎలా చూసినా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం వల్ల అన్ని రకాలుగా ప్రయోజనాలు చేకూరే అవకాశాలే ఎక్కువన్నది స్పష్టమవుతోంది. ❑

**చెలి చిట్కా**



మందార పూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది. ❑

**వ్యథ**

# వాస్తవిక దృక్పథం అలవర్చుకోండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** నా మనసు నా మాట వినడం లేదు. కుక్క తోక ఒంకరపోదు అన్నట్టు ఎంత ప్రయత్నించినా ఆలోచనలను నియంత్రించ లేకపోతున్నాను. స్నేహితుడి నిర్లక్ష్యాన్ని, స్నేహితురాళ్ళ విమర్శలను తట్టుకోలేక పోతున్నాను. ఇతరుల మీద ఆధారపడ కూడదు, పట్టించుకోకూడదు అనుకున్నా వీలుకావడం లేదు. పదే పదే వద్దనుకున్న ఆలోచనలు వస్తున్నాయి. నిలకడ కుదరక, నిద్రపట్టక బాధపడుతున్నాను. నా వయస్సు 21 సంవత్సరాలు. ఎంబిఎ చదువుతున్నాను. మంచి కాలేజీలో చదవాలనుకుని పొరుగు రాష్ట్రంలోని పేరున్న కళాశాలలో చేరాను. హాస్టల్లో ఉంటున్నాను. నేను కొంత నెమ్మదస్తురాలిని. స్వీయ కేంద్రీకృత వ్యక్తిత్వం కలిగి ప్రవర్తి స్తుంటాను. అంటే నా పని నేను చేసుకుంటుంటాను. ఎవరితోను ఎక్కువగా రాసుకుని పూసుకుని తిరగను. కాలేజీలో చేరిన కొత్తలో ఒక అబ్బాయితో పరిచయం అయ్యింది. ఎక్కువగా అతనితోనే మాట్లాడుతుంటాను. చదువుపరంగా వచ్చే అనుమానాలు, ఇతర విషయాలు మాట్లాడుతుంటాను. అతన్ని మంచి స్నేహితునిగా చూస్తున్నాను తప్ప ప్రేమ, దోమ అంటూ ఏదీలేదు. అయితే నా స్నేహితురాళ్లు నా వ్యక్తిత్వాన్ని తప్పుగా అర్థం చేసుకుంటుంన్నారు. నాకు స్వార్థం, అహంకారం ఎక్కువ అని విమర్శిస్తున్నారు. అబ్బాయి ప్రేమలో పడి తమను పట్టించు కోవడం లేదని సూటి పోటి మాటలు అంటున్నారు. దీనితో నాలో కొంత అసహనం, బాధ తలెత్తింది. ఆ విషయం అబ్బాయికి చెప్పాను. అతను మా స్నేహితురాళ్ల మాటలు పట్టించుకున్నాడు. అనవసర విమర్శలకు దూరంగా ఉండటం మంచిదని భావించాడు. దీనితో నాతో కలిసి మాట్లాడటం తగ్గించాడు. దీనితో నాలో యేదో తెలియని దిగులు, బాధ కలిగింది. రోజు తలనొప్పి వస్తోంది. రాత్రుల్లో సరిగా నిద్రపట్ట డంలేదు. ఆకలి కూడ మందగించింది. ఒక్కోసారి విపరీతమైన తలనొప్పితో పాటు, తల తిరుగుతున్నది. దీనితోపాటు వాంతి వచ్చేలా ఉంటుంది. దీనివల్ల సరిగా చదవలేకపోతున్నాను. గత మూడు నెలల్లో రెండుకిలోల బరువు తగ్గాను. నా పరిస్థితి చూసి ఆ అబ్బాయి మరింత దూరం కావడానికి ప్రయత్నిస్తున్నాడు. కనీసం ఓదార్చడానికి కూడా ప్రయత్నించడంలేదు. హాస్టల్లో నాతోకలసి ఉన్న అమ్మాయిలు నన్ను ఆదరించడం మాని హేళన చేస్తున్నారు. ఈ పరిస్థితులకు తట్టుకోలేక పోతున్నాను. అన్ని మరచి పోయి నా పనినేను చేసుకుందామంటే కుదరడం లేదు. బాధ, దిగులు, నిరాశ వెంటాడుతున్నాయి. ఇటీవల డాక్టరు వద్దకు వెళితే పరీక్షలు చేసి ఒత్తిడి తగ్గించుకోమని సలహా ఇచ్చారు. తలనొప్పి వచ్చినపుడు వాడమని మాత్రలు ఇచ్చారు. అలాగే రోజు మల్టీవిటమిన్‌లు కొన్నాళ్ళు వాడమన్నారు. సమతుల ఆహారం తీసుకోమని మనసును నియంత్రించుకోమని సలహాఇచ్చారు. అయినా డాక్టరు చెప్పినట్టు ఒత్తిడిని తగ్గించుకోలేక పోతున్నాను. కడుపు నిండా తినలేకపోతున్నాను. ఈ నేపథ్యంలో నామనసును నియంత్రించుకుని చదువుమీద దృష్టి నిలిచే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, చెన్నై**



**జవాబు :** అమ్మా మీరు, మీకు తెలియకనే ప్రేమలో పడ్డారు అనిపిస్తోంది. స్నేహితుడు అనుకుంటున్న అబ్బాయిపై అంతర్లీనంగా ప్రేమ ఉన్నట్టు భావించకతప్పదు. అయితే అతను మాత్రం మీపై ప్రేమ చూపడం లేదని నా భావన. మీరు స్వీయ కేంద్రీకృత వ్యక్తిత్వం కలిగి ఉన్నానని గుర్తించారు. అయితే మీలోని అంతర్లీనమైన ప్రేమను గుర్తించలేకపోతున్నారు. మీలో కలుపుగోలు తనం కూడ తక్కువ ఉండటం వల్ల స్నేహితురాళ్లతో సరదాగా గడపలేక పోతున్నారు. అందరు మిమ్మల్ని అర్థం చేసుకోవాలని, గుర్తించాలని కోరుకుంటున్నారు. అంతే తప్ప మీరు మీ స్నేహితుడు, స్నేహితురాళ్ళను అర్థం చేసుకోవడం లేదు. అలాగే వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. దీనివల్ల మీ స్నేహితురాళ్ళు మీకు అహంకారం అన్న భావం పెంచుకున్నారు. మీ సమస్యను తెలుసుకుని, అర్థం చేసుకుని, ఆవగించడానికి ప్రయత్నించ డంలేదు. అలాగే ఆ అబ్బాయి మీపట్ల పూర్తి స్థాయి విశ్వాసాన్ని పెంచుకోలేకపోతున్నాడు. దీనితో అందరూ మీకు మానసికంగా దూరమవుతున్నారు. మనసును నియంత్రించుకోవడం ఒత్తిడిని తగ్గించుకోవడం అంత సులభంకాదు. దృక్పథం మారకుండా ఆలోచనలు మారవు. ప్రతికూల ఆలోచనలు తగ్గకుండా ఒత్తిడిని నియంత్రించడం అంతసులభం కాదు. సహజంగా దృక్పథం లేదా వైఖరిని బట్టి ఆలోచనలు వస్తుంటాయి. ఆలోచనలను బట్టి శరీరంలో రసాయనాలు ఉత్పత్తి అవుతుంటాయి. ప్రతి విషయాన్ని ప్రతి కూలంగా ఆలోచించే వారిలో ఒత్తిడిని కలిగించే రసాయనాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంటాయి. దీనివల్ల నిరాస, నిస్పృహ, బాధకలుగుతుంది. నిద్రపట్టదు, ఆకలి వేయదు, తలనొప్పి ఇతర నొప్పులు వస్తుంటాయి. అయితే మందులు వాడితే తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది. అంటే పొంగుతున్న పాలపై కొద్ది నీళ్ళు చల్లితే పొంగుతగ్గినట్టు బాధలు ఉపశమిస్తాయి. తిరిగి మళ్ళీ ఉద్రేకిస్తాయి. పాల పాత్ర క్రింద మంట తగ్గించినా, పూర్తిగా ఆపేసినా పొంగు తగ్గిపోతుంది. అలాగే దృక్పథం మార్చుకుంటే ఆలోచనలు మారిపోతాయి. కాబట్టి మీరు వాస్తవిక ఆలోచనలు అలవర్చు కునే ప్రయత్నం చేయండి. ఎవరి వ్యక్తిత్వం వారిది, ఎవరి అవసరాలు వారివి, ఎవరి ఉద్దేశ్యాలు వారివి అన్నది గుర్తించడండి. మీకోసం ఎవరో ఏదో చేయాలన్న భావన విస్మరించండి. మీ లక్ష్యంపై దృష్టి పెట్టండి. అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకొండి. ❑

# అరచేతిలో వినాయకుడు




అరచేత గోరింటాకు పండకపోతే పడతులకు పండగ రానట్లే. అందుకే.. వినాయక నవరాత్రుల సందర్భంగా గోరింటాకుతో అరచేత ఏకదంతుడిని దిద్దుకొని, ఆయనమీద తమకున్న భక్తి.. ప్రేమలను చాటుకుంటున్నారు. ఆ స్వామి దీవెనలను అదుకుంటున్నారు.









**ఆధ్యాత్మికం**

# కళ్యాణస్థలి



సాయిబాబా షిరిడీకి రావటమే కళ్యాణంలో తాను పాల్గొనటానికి. లోక కళ్యాణం కోసం ఆయన షిరిడీని కళ్యాస్థలి చేశాడు. షిరిడీలో సాయి భక్తుల వివాహాలెన్నో జరిగాయి. కోటీశ్వరుడు బుట్టి వివాహం ఇక్కడే జరిగింది. భక్తుల ఇండ్లలో కళ్యాణాలు జరుగుతున్నప్పుడు, సాయిని ఆహ్వానించటం, బాబా తాను వెళ్లకపోయినాగాని చివరకు ఊదినైన ప్రసాదంగా పంపటం చేసేవారు. ఇక సాయి మహాసమాధి తర్వాత పరిస్థితి ఏమీ మారలేదు. అది నేటికి కళ్యాణస్థలియే. అదీ గాక అన్నవరము, తిరుపతి, సింహాచలము మొదలగు క్షేత్రముల వలె నిచ్చట గూడ కళ్యాణములు భక్తులు జరుపుటకు వసతులున్నవి. సిక్కిం రాష్ట్రానికి చెందిన భాయ్ రత్నాభాయ్ కాంట్రక్టరు కుమారుడు జంషెడ్జీ కూడా కాంట్రాక్టరే. మీరు పార్శీ మతమునకు చెందినవారు. జంషడ్జీకి వచ్చిన ఆలోచన ప్రకారం కళ్యాణప్రద కార్యములకు అన్ని వసతులతో ఒక పెద్ద భవంతిని ఆయన నిర్మింపచేసినాడు షిరిడీలో. అది తన మాతృదేవి జ్ఞాపకార్థమే నిర్మాణము చేసిన ఉత్తముడు. దాని పేరే 'శ్రీ సాయి మంగళ కార్యాలయము'. ఈ సాయి మంగళ కార్యాలయమునకు 21 మార్చి 1971న ప్రారంభోత్సవము జరిపారు. అప్పుడే అది రెండు లక్షల రూపాయల వ్యవయముతో నిర్మితమైన కట్టడము. ఈ భవనమును కొంతకాలము ఎక్కువ సంఖ్యలో వచ్చు భక్త బృందములకు కేటాయించుట జరిగినది. ఇచ్చట వసతి తీసుకున్న భక్తులు, వంటలు చేసుకొనుటకు అన్ని వసతులు కల్పించెడివారు సాయి సంస్థానమువారు. ప్రస్తుతము ఇందులో పోస్టు ఆఫీసును ఏర్పాటు చేసినారు. ఇంతకు జంషెడ్జీ అవివాహితుడిగా ఉన్నప్పుడే అందరికి ఉపయోగపడే ఈ కళ్యాణప్రద కార్యాన్ని చేపట్టినాడు. సాయి ఎవ్వరితో ఏ పని చేయించదలచున్నారో, సాయికి మాత్రమే తెలియును. మనము అందరము భక్తుల కళ్యాణప్రద కార్యక్రమములకు సహకరించుచూ కాలము గడిపెదము గాక.

- యం.పి.సాయినాథ్

ఆట




# వన్డే బౌలర్ నంబర్‌వన్ మహ్మద్ సిరాజ్

**న్యూఢిల్లీ:** హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంకతో జరిగిన ఆసియాకప్ ఫైనల్‌లో 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసిన సిరాజ్ ఏకంగా ఎనిమిదిస్థానాలు ఎగబాకాడు. ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు కూల్చిన సిరాజ్ శ్రీలంకను 50 పరుగులకే ఆలౌట్‌చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఆసియాకప్‌లో 12.2 సగటుతో 10 వికెట్లు తీసిన సిరాజ్ ఈ ఏడాదిమార్చి తర్వాత మళ్లీ నంబర్‌వన్ పొజిషన్‌కు చేరాడు. ఈక్రమంలో జోష్ హేజిల్‌వుడ్, ట్రెంట్‌బౌల్ట్, రషీద్‌ఖాన్,మిచెల్‌స్టార్క్ తదితర బౌలర్లను సిరాజ్ వెనక్కినెట్టేసాడు. ఆఫ్గన్ స్పిన్ ద్వయం ముజీబుర్‌రహ్మాన్, రషీద్‌ఖాన్ నాలుగు ఐదు స్థానాలకు చేరారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్‌మహరాజ్ ఏకంగా పది స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరాడు. ఆసీస్‌తోజరిగిన ఐదో వన్డేలో 33 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసిన కేశవ్ 16.87 సగటున 4.07 ఎకానమితో ఐదు వన్డేల సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసాడు. భారత స్పిన్నర్ కల్దీప్ యాదవ్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ పరంగాచూస్తే ఆసీస్‌తోజరిగిన నాలుగో వన్డేలో విధ్వంసం సృష్టించిన హెన్రిచ్‌క్లాసెన్ 20స్థానాలు ఎగబాకి తొమ్మిదోర్యాంకుసాధించాడు. 209.674 స్ట్రైకరేట్‌తో 174 పరుగులుచేసిన క్లాసెన్ తొమ్మిదోర్యాంకుకు చేరడంతో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ తొమ్మిదినుంచి పదోస్థానానికి పడిపోయాడు. మరోవైపు విరాట్‌కోహ్లీ 8వ స్థానంలోనిలిచాడు. న్యూజిలాండ్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో 2776 పరుగులుచేసిన ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్‌మలాన్ వన్డే కెరీర్‌లో అత్యుత్తమంగా ఆడి 13వ స్థానానికి చేరాడు. గతంలోమలాన్ 3576 రోజులపాటు టి20 ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానంలో ఉన్నాడు.

# ఆసీస్‌తో తొలివన్డేకు సిద్ధం అవుతున్న టీమిండియా




**మొహాలి:** ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాతో 3 వన్డేల సిరీస్‌కోసం భారత్ జట్టు సిద్ధం అవుతోంది. శుక్రవారం జరిగే తొలి వన్డేలో ఇరుజట్లు పోటీపడుతున్నాయి. 3వన్డేల సిరీస్ ప్రపంచకప్‌కు ముందు తమకు సన్నాహక సిరీస్‌గా ఉపకరిస్తుందని ఇరుదేశాల జట్లు భావిస్తున్నాయి. మెగా టోర్నీల నేపథ్యంలో తమ బలాబలాలు, బలహీనతలు తెలుసుకునేందుకు ఈసిరీస్ వేదిక అవుతుందని చెపుతున్నారు. తొలిరెండు మ్యాచ్‌లకు సీనియర్లకు విశ్రాంతినిచ్చిన బిసిసిఐ మూడో మ్యాచ్‌లో కొందరికి ప్లేస్ ఇచ్చారు. ఈ రెండు మ్యాచ్‌లకు కెఎల్ రాహుల్ సారథిగా ఉన్నాడు. మూడో వన్డేతో మళ్లీ సీనియర్లు వస్తారు. తొలి వన్డేలో ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు బరిలోకి దిగే అవకాశం ఉంది. తుదిజట్టులో శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్ రుతురాజ్‌గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు ఉన్నారు. తొలిరెండు వన్డేలకు కెప్టెన్‌గా రాహుల్, జడేజా వైస్‌కెప్టెన్‌గాను, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, ఎస్‌కె యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, వాషింగ్టన్‌సుందర్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణలుంటారు. బెంచ్ ఆటగాళ్లందరికీ తొలి రెండు వన్డేల్లో సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. నాలుగోస్థానంలో తిలక్‌వర్మ, ఐదోస్థానంలో కెఎల్‌రాహుల్, ఆరోస్థానంలో సూర్యకుమార్‌యాదవ్‌లు వస్తారని అంచనా. ఏడోస్థానంలో జడేజా, స్పెషలిస్టు స్పిన్నర్‌గా అశ్విన్ వస్తారు పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్‌ఠాకూర్ రావచ్చు. షమీకి ఛాన్స్ ఇస్తే ఠాకూర్ బెంచ్‌కే పరిమితం. పేసర్లుగా సిరాజ్,బుమ్రాలు బరిలోకి దిగుతారు.

# వన్డే వరల్డ్‌కప్‌కు అడిడాస్ జెర్సీ




**న్యూఢిల్లీ:** సోషల్‌మీడియాలో ప్రముఖ సింగర్ రాప్తార్‌పాడిన తీన్‌కాడ్రీమ్ అనేపాటతో విడియోను విడుదలచేసిన ప్రముఖ క్రీడా షూ కంపెనీ అడిడాస్ భారత్ జట్టుకు రూపొందించిన కొత్త జెర్సీని విడుదలచేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో కూడా అడిడాస్ కంపెనీ జెర్సీతోనే టీమిండియా బరిలోకి దిగింది. ఈక్రమంలో వచ్చేనెలలో ప్రారంభం అయ్యే వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ధరించే కొత్తజెర్సీని అడిడాస్ విడుదలచేసింది. భారత జట్టుకు అందుతున్న అద్భుతమైన మద్దతుకు ఈ పాట అద్దంపడుతోంది. మూడోసారి భారత్‌ప్రపంచకప్ గెలవాలని కోరుకుంటున్నారు. దీన్ని ప్రతిబింబించేలా పాటను తీర్చిదిద్దారు. కొత్తజెర్సీపై ఎడమవైపు అశోకచక్రంపైన రెండు నక్షత్రాలుమాత్రమే ఉండనున్నాయి. మామూలుజెర్సీపైమూడు నక్షత్రాలు ఉంటాయి. ఎందుకంటే భారత్ రెండు వన్డే వరల్డ్‌కప్‌లు, టి20 వరల్డ్‌కప్ నెగ్గిందనడానికి ఇవే నిదర్శనం. వన్డే వరల్డ్‌కప్ జరుగుతున్న నేపథ్యంలో టీమిండియా నెగ్గిన రెండు వరల్డ్‌కప్‌లకు గుర్తుగా కేవలం రెండునక్షత్రాలే ఉన్నాయి. భుజాలపై త్రివర్ణాలతోకూడిన ఈ జెర్సీకి పాటకూడా అదిరేలా సెట్ అయిందని ఫ్యాన్స్ చెపుతున్నారు.

# పట్టుబట్టి మరీ జట్టులోకి వచ్చిన జోరూట్

**లండన్:** వన్డే వరల్డ్‌కప్ మరో రెండువారాల్లోప్రారంభం అవుతున్న వేళ ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ మాజీ కెప్టెన్ జోరూట్ ఆసక్తికరమైన నిర్ణయాన్ని ప్రకటించాడుఏ. తనను జట్టులోకి ఎంపికచేయకపోయినా పట్టుబట్టిమరీ చోటుసాధించాడు. తనకు మ్యాచ్‌ప్రాక్టీస్ కావాలంటూ పంతం నెగ్గించుకున్నాడు. వన్డేవరల్డ్‌కప్‌కు ముందు ఇంగ్లండ్ ఐర్లాండ్ జట్లు మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్ ఆడుతున్నాయి. ఐర్లాండ్ జట్టు ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరింది. బుధ, గురువారాలతోపాటు ఈనెల 26వ తేదీల్లో ఈ మ్యాచ్‌లుంటాయి. ఇందుకోసం ఎంపికచేసిన జట్టులోజోరూట్‌లేడు. కానీ వన్డే వరల్డ్‌కప్‌జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కొన్నిరోజులుగా ఫామ్‌లేక ఇబ్బందులు పడుతున్న రూట్ తాను ఐర్లాండ్‌సిరీస్‌లో తొలి వన్డేలో ఆడతానని బోర్డుకు చెప్పాడు. ఈమ్యాచ్ తాను ఫామ్‌లోకి వచ్చేందుకు ఉపయోగించుకుంటానని చెప్పాడు. పట్టుబట్టి తనను ఐర్లాండ్‌తో ఆడేజట్టులో భాగంచేయాలని డిమాండ్‌చేసాడు. దీనితో ఆతడి డిమాండ్‌ను అర్థంచేసుకున్న ఈసీబీ ఆతడిని ఐర్లాండ్‌తో తొలివన్డే జట్టులోసభ్యుడిగా చేర్చింది. రూట్ తిరిగి ఫామ్‌లోకి వచ్చేందుకు ఈమ్యాచ్ ఉపయోగపడుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకుంది. కీలకమైన మెగా టోర్నీకి ముందు ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి ఇవ్వాలనే వన్డే వరల్డ్‌కప్‌జట్టుసభ్యులు పలువురుసీనియర్లను ఐర్లాండ్ సిరీస్‌కు పక్కనపెట్టింది. కానీ రూట్‌మాత్రం పట్టుబట్టి మరీ జట్టులోకి వచ్చాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్‌లో జోరూట్ దారుణంగా విఫలం అయ్యాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 39 పరుగులేచేసాడు. దీనితో ఐర్లాండ్ సిరీస్‌తో మళ్లీ ఫామ్ అందుకోవాలన్న లక్ష్యంతోనే పట్టుబట్టి మరీ ఎంపికచేయించుకున్నట్లు తెలుస్తోంది.




# షాదాబ్ వ్యాఖ్యలు తెచ్చిన తంటా

## వన్డే వరల్డ్‌కప్‌లో స్థానం కోల్పోయిన క్రికెటర్

**కరాచి:** ఆసియాకప్‌ఫూఐనల్‌కు చేరకుండానే ఇంటిదారిపట్టినప్పటినుంచి పాకిస్థాన్ క్రికెట్ జట్టు తరచూ వార్తల్లోకి వస్తోంది. ఆటగాళ్లమధ్య ఘర్షణలు, మాజీల విమర్శలు, నెటిజన్ల వ్యాఖ్యలతో జట్టు అట్టుడికిపోతోంది. కీలకప్లేయర్లకు గాయాలు కావడంకూడా జట్టును కలవరపెడుతోంది. అన్నింటికంటే ఆజట్టు వైస్‌కెప్టెన్ షాదాబ్‌ఖాన్‌చేసిన వ్యాఖ్యలు పాకిస్థాన్‌క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలే వన్డే జట్టులో స్థానం కోల్పోయేలా చేసాయి. వాగుడు కట్టిపెట్టాలని ఆతని ఫ్యాన్స్‌కూడా ఆతనికి వార్నింగ్ ఇస్తున్నారు. జట్టు వైస్ షాదాబద్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌నుద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదంగా ఉన్నాయి. ఇటీవలే ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాకిస్థాన్‌డ్రెస్సింగ్‌రూమ్‌లో కెప్టెన్ బాబర్ స్టార్‌ప్లేయర్ షహీన్‌షా ఆఫ్రిది మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. సీనియర్ ఆటగాళ్లప్రదర్శనపై బాబర్ నిరాశ వ్యక్తంచేసాడని ఆజాబితాలో షాదాబ్‌కూడా ఉన్నట్లు తేలింది. దీనిపై షాదాబ్ స్పందిస్తూ మైదానంలో మేం బాబర్ కెప్టెన్సీని పెద్దగా ఎంజాయ్‌చేయలేం. మైదానంలోకి దిగితేచాలు ఆతడు పూర్తిగా మారిపోతాడు. మ్యాచ్ అయ్యేంతవరకూ అదేమూడ్‌లో ఉంటాడు. కానీ మైదానం బయట మాత్రం చాలా సరదామణిసి అన్నాడు. ఆతడితో భలే సరదాగా ఉంటుందని అన్నాడు. ఈ వ్యాఖ్యలు క్రికెట్‌బోర్డువరకూ వెళ్లాయి. చీఫ్‌సెలక్టర్ ఇంజమామ్ ఉల్‌హక్‌ను కలిసాడు. ఇద్దరు వన్డేవరల్డ్‌కప్‌పై చర్చించారని సమాచారం. దీనితో షాదాబ్‌ఖాన్‌ను జట్టునుంచి తప్పించారు. ఆతని స్థానంలో యువ స్పిన్నర్ అగ్రర్ అహ్మద్‌ను తీసుకోవాలనినిర్ణయించారు. యువలెగడ్‌స్పిన్నర్ గత ఏడాదే అబ్రర్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. ఆరు టెస్టుమ్యాచ్‌లు ఆడి 38 వికెట్లు తీసాడుఏ. దీనితో షాదాబ్‌కంటే అబ్రార్‌ను తీసుకోడం మేలన్న ఆలోచనలో బాబర్ ఆజమ్, సెలక్షన్‌కమిటీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# డబ్బుల్లేక ఇబ్బందిపడుతున్న నంబర్‌వన్ టెన్నిస్ స్టార్!

**న్యూఢిల్లీ:** భారత్‌లోక్రీడాకారులకు ఆదరణ పెరుగుతున్నది. ఆర్థికంగా అండ లభిస్తుండటంతో రాణిస్తున్నారు. కానీ ప్రతిభ ఉన్నా పైకిరాలేని వారుకూడా ఉన్నారు. వీరిలో భారత్ నంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్ సమిత్ నగాల్ కూడా ఒకడు. జర్మనీలోనినాన్సెల్ టెన్నిస్ అకాడమీలో కొంతకాలంగడా శిక్షణ పొందుతున్నాడు. అక్కడ ఉండేందుకు కూడా డబ్బులు లేక ఇబ్బందిపడ్డాడు. మిత్రుల సాయంతో తన ఆటగాడి తప్పకుండా జాగ్రత్తపడి ఆ తర్వాత డబ్బులు సర్దుకుని జర్మనీలో తన శిక్షణ కొనసాగించాడు. ఏటీపీ టూర్ వెళ్లేందుకు ఒక్కకోచ్‌తోనే వెళ్లినా ఏడాదికి రూ.80 లక్షలనుంచి రూ.కోటివరకూ ఖర్చు అవుతోందని సుమిత్ చెప్పాడు. దీనితో తనకు టోర్నమెంట్లలో వస్తున్న డబ్బులు మొత్తం




ఖర్చయ్యాయని అన్నాడు. ప్రస్తుతం తన బ్యాంక్‌ఖాతాలో కేవలం 80వేలుమాత్రమే ఉన్నాయని వాపోయాడు. ఏడాది ఆరంభంలో ఉన్నట్లే 900యూరోలు ఉన్నాయి. కొందరుసాయంచేస్తున్నారు. మహా టెన్నిస్ ఫౌండేషన్‌తోప్రశాంత్ సుతర్ నాకు కొండంత అండగా ఉన్నారు. ఐఒసిఎల్‌నుంచి జీతం వస్తోంది. కానీ బడా స్పాన్సర్ ఎవ్వరూ లేరన్నాడు. సుమిత్ వాడే టెన్నిస్ రాకెట్, షూలు ఇతర వస్తువులు యానెక్స్,యాసిక్స్ కంపెనీలు ఇస్తాయి. సుమిత్ ఈ ఏడాది 24 టోర్నమెంట్లలో ఆడాడు. భారత్‌నుంచి గ్రాండ్‌స్లామ్స్ ఆడుతున్న ఏకైక సింగిల్స్ ప్లేయర్. తాజాగాయుఎస్ ఓపెన్ తొలిరౌండ్‌లోఓ డిన ఆతనికి 22వేల డాలర్లు ప్రైజ్‌మనీ వచ్చింది. భారత్‌లోనంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్‌గా ఉన్నా నాకు ఎలాంటి మద్దతు రావడంలేదనిపిస్తోందని, గ్రాండ్‌స్లామ్స్‌కు క్వాలిఫై అవుతున్న ఒకే ఒక్కప్లేయర్‌ను కాబట్టి తనకు కొంత మద్దతు సహకారం అవసరమని అన్నాడు.

# వాణిజ్యం

# రూ.2.6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..

**ముంబై, సెప్టెంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ పతనాన్ని నమోదు చేశాయి. బ్యాంక్స్, ఫైనాన్షియల్స్, టెక్నాలజీ, మెటల్స్ అండ్ ఎనర్జీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ప్రారంభమైన తర్వాత ఇంట్రాడేలో మార్కెట్ సూచీల పతనం కొనసాగడంతో ఇన్వెస్టర్ల సంపద 2.60 లక్షల కోట్లు ఆవిరైంది. సెన్సెక్స్ 796 పాయింట్లు క్షీణించి 66,800 పాయింట్ల వద్ద నిలువగా, నిఫ్టీ కూడా 223 పాయింట్లు క్షీణించి 19,901 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ బ్యాంకు సూచి 539 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 87 పాయింట్ల మేర నష్టపోయాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు దిగజారాయి. దీనికి తోడు బ్యాంకింగ్, మెటల్, రియాల్టీ రంగాల షేర్లు సూచీలను కిందకు లాగిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. యుఎస్ ఫెడ్ మీటింగ్ నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈక్విటీల విక్రయానికి దిగటంతో ఒత్తిడి ఏర్పడింది. మార్కెట్లు ముగిసే సమయంలో ఎన్ఎస్ఇలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, కోల్ ఇండియా, ఓఎన్‌జిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, ఐషర్ మోటార్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బిపిసిఎల్, డాక్టర్ రెడ్డీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరోమోటో కార్ప్, హెచ్‌సిఎఫ్‌సి లైఫ్, మారుతి సుజుకి, అపోలో హాస్పిటల్స్, టాటా స్టీల్, బ్రిటానియా, టాటా కన్జూమర్, విప్రో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, యుపిఎల్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు షేర్లు నష్టాలతో నిలిచాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.08 వద్ద నిలిచింది.




# 'ఆకాశ'కు పెరుగుతున్న సంక్షోభం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** గాల్లోకి ఎగిరి విజయవంతంగా ముందుకు సాగుతున్న బడ్జెట్ ఎయిర్‌లైన్ సంస్థ ఆకాశ ఎయిర్ సంక్షోభంలో చిక్కుకుంది. దీంతో కొన్ని రూట్లలో విమాన సర్వీసుల రద్దుకు కూడా ప్లాన్‌చేస్తోంది. ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీ నేతృత్వంలో కొత్తగా ప్రారంభించిన ఆకాశ ఎయిర్ సంక్షోభంలో ఉంది. 43 మంది పైలట్ల రాజీనామాల తర్వాత మూసివేయవలసి ఉంటుందని ఎయిర్‌లైన్ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. పైలట్ల ఆకస్మిక రాజీనామా కారణంగా క్యారియర్ సెప్టెంబర్‌లో రోజుకు 24 విమాన సర్వీసులను రద్దు చేయవలసి వచ్చిందని వెల్లడైంది. పైలట్లు ఫస్ట్ ఆఫీసర్ నోటీసు వ్యవధి 6




నెలలు, కెప్టెన్ యేడాది పాటించకుండా కంపెనీని వీడడం ఆకాశను సంక్షోభంలోకి నెట్టిందని కోర్టుకు వెల్లడించింది. దీనివల్ల అనేక విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని ఎయిర్‌లైన్ న్యాయవాది తెలిపారు. వీరందరూ ప్రత్యర్థి సంస్థల్లో పనిచేసేందుకు చేరినట్లు సమాచారం. ఈ చర్య అనైతికమైనదని కంపెనీ ఇతర ఆపరేటర్లకు లేఖలు కూడా పంపింది. రోజూ 120 విమాన సేవలను నడుపుతున్న ఆకాశ, రాజీనామాలు కొనసాగితే ఈ నెలలో మొత్తంగా 600-700 సర్వీసులను రద్దు చేయాలని భావిస్తోంది. గత నెలలో ఇదే సమస్యతో 700 విమానాలను రద్దు చేసింది. తప్పనిసరి నోటీసు వ్యవధి నిబంధనలను అమలు చేయడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)కి అధికారం ఇవ్వాలని ఎయిర్‌లైన్ కోర్టును అభ్యర్థించింది. అలాగే పైలట్‌లపై జరిమానా చర్యలు తీసుకోవాలని ఎయిర్‌లైన్ కోరుతున్నట్లు తెలిసింది. విమానాల రద్దు, గ్రౌండింగ్ కారణంగా ఆదాయ నష్టానికి పరిహారంగా సుమారు 22 కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తోంది.

# పసిడి ధరలు పైపైకి

**ముంబై, సెప్టెంబరు 20:** అమెరికా ఫెడ్ మీటింగ్ నేపథ్యంలో పసిడి ధరలు రెండు నెలల గరిష్టానికి చేరాయి. ఈ సమయంలో బంగారం కొనాలా లేక మరికొంత కాలం ఆగాలా అనే ఆలోచనలో చాలా మంది భారతీయులు ఉన్నారు. ఈ భయాల మధ్య బుధవారం కూడా స్వల్పంగా పెరుగుదలను నమోదుచేశాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు ర్యాలీని కొనసాగించాయి. దీనికి ముందు వరుస పతనాన్ని కొనసాగించిన గోల్డ్ తాజాగా అంతర్జాతీయ ఒడుదుడుకులకు లోనవుతోంది. 22 క్యారెట్ల పసిడి ధర చెన్నైలో రూ.55,500, ముంబైలో రూ.55,200, ఢిల్లీలో రూ.55,350, కోల్‌కతాలో రూ.55,200, కేరళలో 55,200 రూపాయలు, వడోదరలో 55,250 రూపాయలు, మంగళూరులో 55,200 రూపాయలు, నాసిక్‌లో 55,230 రూపాయలు, గురుగావ్‌లో 55,350 రూపాయల వద్ద ఉన్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర స్వల్పంగా పెరిగింది. బంగారం ధరలు ఫెడ్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న వేళ దేశంలో వివిధ నగరాల్లో పరిశీలిస్తే, చెన్నైలో 60,550 రూపాయలు, ముంబైలో 60,230 రూపాయలు, ఢిల్లీలో 60,370 రూపాయలు, కోల్‌కతాలో 60,230 రూపాయలు, బెంగళూరులో 60,220 రూపాయలు, కేరళలో 60,230 రూపాయలు. వడోదరలో 60,270 రూపాయలు, జైపూర్‌లో 60,370 రూపాయలు, కోయంబత్తూరులో 60,550 రూపాయలు, నాగ్‌పూర్‌లో 60,230రూపాయలు, నాసిక్‌లో 60,260 రూపాయలుగా రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,200గా ఉండగా, 24 క్యారెట్ల ధర 60,230 రూపాయలుగా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో కూడా 22 క్యారెట్ల ధర రూ.55,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,230గా ఉంది. ఇదే క్రమంలో వెండి ధరలు కేజీకి రూ.300 తగ్గి 78వేల రూపాయల వద్ద రిటైల్ విక్రయాలు జరుగుతున్నాయి.



# సిఎన్‌జి బైకులు రావాల్సిందే: బజాజ్ ఆటో ఎండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** దేశీయ వాహన రంగంలో సిఎన్‌జి కార్లు, ఆటోల వాటా క్రమంగా పెరుగుతున్నాయి. సాంప్రదాయ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు సిఎన్‌జి వాహనాలపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో సిఎన్‌బి విభాగంలో బైకులు తీసుకురావాల్సిన అవసరం ఉందని బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సిఎన్‌జితో నడిచే స్కూటర్లు, బైకులు ఎందుకు ఉండకూడదు. గత కొన్నాళ్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలను ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. అయితే భద్రత, ఛార్జింగ్, బ్యాటరీ సహా వివిధ రకాల సవాళ్లు ఈవీ విభాగంలో ఉన్నాయి. దానికి ప్రత్యామ్నాయంగా సిఎన్‌జి బైకులు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నుంచి సహకారం



లభిస్తే బజాజ్ ఆటో సిఎన్‌బి బైకులను తీసుకొచ్చే అవకాశం ఉందని రాజీవ్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో సిఎన్‌జి వాహనాలపై ఉన్న జిఎస్‌టిని 18శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని ఆయన కోరారు. ప్రస్తుతం బజాజ్‌కు సిఎన్‌జి త్రీ-వీలర్ విభాగంలో 70శాతం వాటా ఉంది. రాజీవ్ బజాజ్ ఆలోచనల ప్రకారం సిఎన్‌జి బైకులు మార్కెట్లోకి వస్తే ద్విచక్ర వాహన రంగంలో పెను మార్పులు ఉండే అవకాశం ఉందని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ఆర్‌ఆర్ కాబెల్ ప్రీమియం ట్రేడింగ్

**ముంబై, సెప్టెంబరు 20:** ఆర్‌ఆర్ కాబెల్ కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లోకి అడుగుపెట్టడంతో ఇన్వెస్టర్లు తొలిరోజే ధనవంతులుగా మారారు. ఆర్‌ఆర్ కాబెల్ షేర్లపై పందెం వేసిన ఇన్వెస్టర్ల నిరీక్షణ ఫలించింది. కంపెనీ షేరు బిఎస్‌ఇలో రూ.1,179 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.1,180 వద్ద విజయవంతమైన లిస్టింగ్ పూర్తియింది. కంపెనీ షేర్లను రూ.983-1035 ధరకు ఇన్వెస్టర్లకు విక్రయించింది. అయితే లిస్టింగ్ తర్వాత పెట్టుబడిదారులు ప్రాఫిట్ బుకింగ్ కోసం ప్రయత్నించారు. కంపెనీ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, మూడవ రోజున 18.69 రెట్లు నమోదైంది. ఐపిఒకు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.585.62 కోట్ల స్పందన లభించింది. ఈ నెల 12న తెరవబడిన ఐపిఒ ఇష్యూ ముగిసిన రెండు రోజుల్లోనే ఎక్స్ఛేంజీల్లో అడుగుపెట్టిన తొలి కంపెనీగా నిలిచింది. యాంకర్ ఇన్వెస్టర్ల లాక్-ఇన్ పీరియడ్ ఫిబ్రవరి 1, 2023 వరకు ఉంది. కంపెనీ ఐపిఒలో లాట్ 14 షేర్లతో రూ.14,490 ధరగా నిర్ణయించింది. ఒక్కలాట్ అలాట్ అయిన ఇన్వెస్టర్లకు ఒక్కరోజులోపే రూ.2వేల వరకు లాభం వచ్చింది. కంపెనీకి ప్రస్తుతం హావెల్స్ ఇండియా లిమిటెడ్, పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్, కెఇఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్, ఇ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ప్రత్యర్థి కంపెనీలుగా మార్కెట్లో ఉన్నాయి.




# భారత్ స్టాక్స్‌లో కెనడా భారీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 20:** ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని దేశాలు గ్లోబలైజేషన్ కారణంగా ఒకదానితో మరొకటి ఏదో ఒక రూపంలో ఆధారపడి ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడులు కూడా పెడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాద నేత హత్యతో ఇండియాకు సంబంధం ఉందంటూ ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇది కాస్త దౌత్య అధికారులను వెనక్కి పంపటం వరకూ వెళ్లింది. అయితే ఈ ఉద్రిక్తతలు పెట్టుబడులపై కూడా ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. కెనడియన్ పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ (సిపిపిఐబి) ఇండియాలో దాదాపు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను కలిగి ఉంది. అనేక లిస్టెడ్, అన్ లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే.



కెనడా పెన్షన్ ఫండ్ లాజిస్టిక్స్ స్టార్టప్ కంపెనీ ఢిల్లీవెరీలో 6 శాతం వాటాను కలిగి ఉంది. దీని పెట్టుబడి విలువ దాదాపు రూ.1,878 కోట్లుగా ఉంది. అలాగే ప్రైవేటు బ్యాంకింగ్ కంపెనీ కోటక్ మహీంద్రాలో 1.15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 2.68 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. దీని ప్రస్తుత విలువ రూ.9,582 కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటోలో రూ.2,078 కోట్ల విలువైన 2.37 శాతం వాటాను పెన్షన్ ఫండ్ కలిగి ఉంది. అలాగే దేశంలో విప్లవాత్మక పేమెంట్స్ ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లలో కెనడా పెన్షన్ ఫండ్ కూడా ఒకటి. కంపెనీలో ప్రస్తుతం 1.76 శాతం వాటాతో రూ.973 కోట్ల పెట్టుబడి కలిగి ఉంది. ఇక ఇండస్ టవర్స్ కంపెనీలో 1,085 కోట్ల రూపాయల విలువైన 2.18 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. చివరగా ఆన్‌లైన్ బ్యూటీ రిటైలర్ నైనాలో యాంకర్ ఇన్వెస్టర్‌గా 625 కోట్ల రూపాయల విలువైన వాటాలను హోల్డ్ చేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.